జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శనివారం 22 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

## 3 నెలలకోసారి సామూహిక

# గృహ ప్రవేశాలు

### వచ్చే ఉగాదికి 5 లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు



- గత ప్రభుత్వ కక్షసాధింపుతో నిలిచిన బిల్లులు మంజూరయ్యేలా కేంద్రంతో మాట్లాడండి
- గృహ నిర్మాణ శాఖ సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి

మూడు నెలలకోసారి సామూహిక గృహ ప్రవేశాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో టిడ్కో, గహ నిర్మాణ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..బఇప్పటికే 3 లక్షలకుపైగా ఇళ్లను పూర్తి చేసి... - మిగతా3లో





### ఐదేళ్లు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారు

- కర్ణాటక సీఎం మార్పు అంశం...
- కీలక వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్
- గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలో లేదని ఉద్ఘాటన
- కాంగ్రెస్ పార్టీ 140 మంది ఎమ్మెల్యేలు నా వారే అంటూ వ్యాఖ్యలు

## 'రైతన్నా- మీకోసం'లో

# నేనూ పాల్గొంటా!



- సీఎం చంద్రబాబు వెల్లడి
- అరటికి మార్కెటింగ్ కల్పించాలని అధికారులకు ఆదేశాలు
- వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు ద్వారా రైతులకు అత్యధిక ప్రయోజనం కల్పించే అవకాశం
- ఆర్ ఎస్ కే పరిధిలోని ప్రతీ రైతు ఇంటికీ ముఖ్యమంత్రి లేఖను అందించటంతో పాటు నిర్దేశించిన పంచ సూత్రాలను కూడా వివరించి చెప్పాలి

అమరావతి

రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్న ఎంస్ఎంఈ పార్కుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు ద్వారా రైతులకు అత్యధిక ప్రయోజనం కల్పించే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో వ్యవసాయ శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఆ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు ఆన్ లైన్ లో పాల్గొన్నారు, వ్యవసాయం, ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ నెల 24 నుంచి 29 తేదీ వరకూ అలాగే - మిగతా3లో



### ఏపీ సీఎస్ విజయానంద్

## సర్వీసు 3నెలలు పొడిగింపు?

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సర్వీసు పొడిగించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఆయన పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగియనుండగా.. మరో 3 నెలలు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఆయన 2026 ఫిబ్రవరి వరకు సీఎస్‌గా కొనసాగనున్నారు. అనంతరం స్పెషల్ సీఎస్ సాయిప్రసాద్‌కు సీఎస్‌గా అవకాశం కల్పించనున్నట్టు సమాచారం. 2026 మే నెలతో సాయిప్రసాద్ పదవీకాలం ముగియనుంది. ఆ తర్వాత కూడా సీఎస్‌గా అయన్నే ప్రభుత్వం కొనసాగించనుంది. ఈమేరకు ఇద్దరు అధికారులకు ప్రభుత్వ పెద్దల నుంచి సమాచారం అందినట్టు తెలుస్తోంది.

### ప్రచారం పునరుద్ధరణకు టీవీకే సిద్ధం



- సేలం ర్యాలీకి అనుమతి ఇవ్వని పోలీసులు
- ఆ తేదీన భద్రతా కారణాలవల్ల అనుమతి ఇవ్వలేం
- భవిష్యత్తులో విజయ్ ప్రజా సమావేశాలకు అనుమతి కోరినట్లయితే కార్యక్రమం తేదీకి నాలుగు వారాల ముందుగానే దరఖాస్తు చేసుకోవాలి

### ఫిష్ ఆంధ్రా పేరిట

## పైసలు దోచేశారు

- జగన్ అండ్ కోపై మంత్రి అచ్చెన్న ఫైర్
- ఫిష్ ఆంధ్రా అని పేరు పెట్టి గత జగన్ ప్రభుత్వం మొత్తం డబ్బులను దోచుకుంది
- గత ప్రభుత్వం మత్స్యకారులకు కనీసం డీజిల్ సబ్సిడీ కూడా ఇవ్వలేదు
- ఏపీలో సుదీర్ఘమైన 1,100 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది



శ్రీకాకుళం

గత వైసీపీ ప్రభుత్వం మత్స్యకారులను మోసం చేసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపణలు చేశారు. ఫిష్ ఆంధ్రా అని పేరు పెట్టి గత జగన్ ప్రభుత్వం మొత్తం డబ్బులను దోచుకుందని విమర్శలు - మిగతా3లో

### చొరబాటుదారులకు కొన్ని పార్టీల అండ..



- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా
- కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు చొరబాటుదారులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయి
- చొరబాటుదారులను అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకం
- ప్రజాస్వామ్య పరిరక్షణకు చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉంది

## తేజస్ యుద్ధ విమానం క్రాష్

- పైలట్ మృతి చెందినట్టు ప్రకటించిన ఐఏఎఫ్
- దుబాయ్ ఎయిర్ షోలో కుప్పకూలిన తేజస్ యుద్ధ విమానం
- ప్రదర్శన ఇస్తుండగా జరిగిన ప్రమాదంలో పైలట్ మృతి
- ఘటనను అధికారికంగా ధ్రువీకరించిన భారత వాయుసేన
- ప్రమాద కారణాలపై విచారణకు ఆదేశం
- తేజస్ విమానానికి ఇది రెండో ప్రమాదం



# ఐదేళ్లు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారు



కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెరదించారు. ఐదేళ్ల పాటు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, ఆయనకు తాము పూర్తిగా సహకరిస్తామని స్పష్టం చేశారు. గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలోనే లేదని ఆయన అన్నారు. ఎవరో కొంతమంది మాత్రమే కాదని, కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు కూడా తనవారే అని ఆయన వ్యాఖ్యానించారు. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సిద్ధరామయ్య చెప్పారని, ఈ నేపథ్యంలో పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలను కలిశారని ఆయన అన్నారు. వారు మంత్రి పదవుల కోసమే కలిసి ఉంటారని, అది సహజమేనని, ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. మంత్రి పదవి కోసం వారు ముఖ్యమంత్రిని కూడా కలిశారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు తమంతట తామే వెళ్లారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు మంత్రి పదవులకు అర్హులేనని, వారికి ఏ బాధ్యత అయినా అప్పగించవచ్చని శివకుమార్ అన్నారు. ఐదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని సిద్ధరామయ్య స్పష్టం చేశారని, ఆయనకు తాను శుభాకాంక్షలు చెబుతున్నానని అన్నారు. మేమంతా కలిసి పనిచేస్తామని అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశం తరచూ చర్చనీయాంశంగా మారుతోంది. డీకే శివకుమార్ వర్గానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీ బాట పట్టడంతో తాజాగా మరోసారి కర్ణాటక రాజకీయాలు వేడెక్కాయి. సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో డీకే శివకుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఆయన వర్గం కోరుకుంటోంది. ఈ మేరకు అధిష్ఠానంపై ఒత్తిడి తేవడానికి ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారు. ఈరోజు డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేల బృందం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

### సీఎం మార్పు ప్రచారాన్ని కొట్టిపారేసిన సుర్జేవాలా

నాయకత్వ మార్పుపై జరుగుతున్న ప్రచారాన్ని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రణ్?దీప్ సుర్జేవాలా తోసిపుచ్చారు. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి బీజేపీ చేస్తున్న దుష్ప్రచారమని ఆయన ఆరోపించారు. సిద్ధరామయ్య, శివకుమార్‌లతో తాను చర్చలు జరిపానని కూడా ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మార్పు అంటూ పార్టీకి చెందిన వారెవరూ బహిరంగ ప్రకటనలు చేయవద్దని ఆయన హెచ్చరించారు.

### స్పందించిన సిద్ధరామయ్య

నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్ఠానం మాత్రమే నిర్ణయం తీసుకుంటుందని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఖర్గే, గాంధీల నిర్ణయమే శిరోధార్యమని అన్నారు. అధిష్ఠానం మాటకు తాను, డీకే శివకుమార్ కట్టుబడి ఉంటామని తెలిపారు. మరోవైపు, ఈరోజు ఉదయం సిద్ధరామయ్య పార్టీ అధినేత ఖర్గేకు ఫోన్ చేశారు. నిత్యం ముఖ్యమంత్రి మార్పు అంశంపై మాట్లాడుతుండటం రాష్ట్రంలో పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని ఆయన వివరించారు. ఈ అంశానికి తెరదించుతామని ఖర్గే ఆయనకు హామీ ఇచ్చారు.

### డీకే శివకుమార్‌కు ఏమైంది?

డీకే శివకుమార్.. కర్ణాటక డిప్యూటీ సీఎంగా ఉన్నారు. అయితే గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం మిగతా రెండున్నరేళ్లు డీకే శివకుమార్ సీఎం పదవి చేపట్టాలి. అయితే ఇప్పుడు డీకే స్వరం మారింది. మొత్తం ఐదేళ్లు సిద్ధరామయ్యనే సీఎంగా ఉంటారని అన్నారు. తనకు 140 ఎమ్మెల్యేల మద్దతు ఉందని అంటూనే సిద్ధరామయ్యనే మిగతా కాలం కూడా సీఎంగా కొనసాగుతారని స్పష్టం చేశారు. తామంతా సిద్ధరామయ్యకు సహకరిస్తామని తెలిపారు డీకే. మిగతా కాలం కూడా తాను సీఎంగా ఉంటానని సిద్ధరామయ్య అడిగారని, అందుకు తాను కూడా సానుకూలంగానే ఉన్నట్లు తెలిపారు. ఇక క్యాబినెట్‌ను కూడా సిద్ధరామయ్యే విస్తరించే అవకాశం ఉందన్నారు. చాలామందికి మంత్రులుగా చేయడానికి మొగ్గు చూపుతున్నారని, ఆ క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణ అనేది ఆయనే చూసుకుంటారన్నారు. క్యాబినెట్‌ను మొత్తం మార్చాలని హైకమాండ్ నిర్ణయం తీసుకుంటే అదే జరుగుతుందన్నారు. ఇక్కడ హైకమాండ్ ఆదేశాల ప్రకారమే ఉంటుంది. హైకమాండ్ ఫైనల్‌గా ఏం ఖరారు చేస్తుందో అదే జరుగుతుంది.

### గ్రూప్‌లు కట్టడం నా రక్తంలో లేదు

'నాకు మొత్తం 140 ఎమ్మెల్యేల మద్దతు ఉంది. కానీ నాకు గ్రూప్‌లు కట్టడం చేతకాదు. అది నా రక్తంలోనే లేదు' అని అన్నారు. ఇక ఖర్గేను ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను ఎమ్మెల్యేలు కలవడంపై కూడా డీకే స్పందించారు. ' ఖర్గే సాబ్‌ను కలవడం అనేది ప్రతీ ఎమ్మెల్యేకు ఉన్న హక్కే. సీఎంను ఎలా కలుస్తామో.. ఖర్గే జీని కూడా అలాగే కలుస్తాం. ఢిల్లీకి వెళుతూ ఉంటాం. కలుస్తూ ఉంటాం. అది వారి హక్కు. నేనేమీ ఎవర్నీ తీసుకెళ్లి కలవను. కొంతమంది ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లి ఖర్గేను కలిశారు. అది వారి హక్కు. ఇందులో నేను చెప్పేదేముంది' అని మీడియాను ఎదురు ప్రశ్నించారు.

### డీకేకు ఏమైంది?

గత కొంతకాలంగా కాంగ్రెస్ హైకమాండ్ దగ్గర నడుస్తున్న చర్చ. కర్ణాటక తదుపరి సీఎం ఎవరు అనేది. ముందస్తు ఒప్పందం ప్రకారం.. సిద్ధరామయ్య రెండన్నరేళ్లు పూర్తి చేసుకున్నారు. అయితే తదుపరి సీఎంగా డీకే శివకుమార్‌కు ఇవ్వాలి. కానీ ఇప్పుడు మొత్తం మారిపోయింది,. మిగతా రెండున్నరేళ్లు సిద్ధరామయ్యే సీఎంగా ఉంటారని, తాము అంతా కలిసి ఆయనకు సహకారం అందిస్తామని డీకేనే చెప్పారు. అంటే ఇది హైకమాండ్ చెప్పిందా అనే ప్రశ్న ఇప్పుడు తలెత్తింది. ఇటీవల తదుపరి కర్ణాటక సీఎంగా రాష్ట్ర ప్రజా పనుల వ్యవహారాల శాఖ మంత్రి (పీడబ్ల్యూడీ) సతీష్ జార్కిహోళికే ఉన్నాయని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కుమారుడు ఎమ్మెల్సీ యతీంద్ర సిద్ధరామయ్య ఓ బాంబు పేల్చారు. దాంతో కర్ణాటక కాంగ్రెస్‌లో గ్రూప్‌లు ఉన్న సంగతి బయటపడింది. దీన్ని పసిగట్టిన హైకమాండ్.. సీఎంను మార్చకపోవడమనే ఉత్తమం అని భావించి ఉండాలి. డీకే వ్యాఖ్యలు కూడా అలానే ఉన్నాయి. తనకు ఎమ్మెల్యేల మద్దతు ఉన్నప్పటికీ, గ్రూప్‌లు కట్టడం తన రక్తంలో లేదంటూ స్పష్టం చేశారు. అదే సమయంలో సిద్ధరామయ్యే సీఎంగా ఐదేళ్లు కొనసాగుతారన్నారు. దాంతో కర్ణాటక సీఎం మార్పు ప్రచారానికి తెర పడింది. హైకమాండ్ బుజ్జగించడంతోనే డీకే శివకుమార్ వెనక్కు తగ్గారనే ప్రచారం మొదలైంది.

### సీఎంగా నేనే ఉంటా: సిద్ధరామయ్య

ఇక కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సైతం సీఎం మార్పు అంశంపై స్పందించారు. సీఎం మా ర్పు అనేది ఉండదని, మిగతా ఐదేళ్లు తానే సీఎంగా ఉంటానని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఫలితంగా సతీష్ జార్కిహోళి కథ పక్కకు వెళ్లిపోయింది. తన వర్గంలోని సతీష్ జార్కిహోళికి సీఎం పదవిని మిగతా కాలం అప్పచెబితే బాగుంటుందని సిద్ధరామయ్య వర్గం భావించినా అది కర్ణాటక కాంగ్రెస్‌లో మరింత కాక పుట్టించే అవకాశం ఉండటంతో సిద్ధరామయ్యనే సీఎంగా కొనసాగిస్తే బాగుంటుందనే కచ్చితమైన అభిప్రాయానికి వచ్చిన తర్వాతే హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఢిల్లీ బాంబుపేలుళ్లకు హమాస్‌తో లింకులు?



ఢిల్లీ ఎర్రకోట బాంబుదాడి ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తులో ఉగ్రవాదుల కుట్రకోణాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. తాజాగా జమ్మూకశ్మీర్‌లోని కొన్ని ప్రభుత్వ ఆసుపత్రులలోని లాకర్లను ఆయుధాలు, ఇతర మందుగుండు సామాగ్రిని భద్రపరిచేందుకు టెర్రరిస్టులు ప్లాన్ చేసినట్లుగా ఎన్ఐఏ విచారణలో తేలింది. సరిగ్గా గాజాలో హమాస్ ఈ విధంగానే జరిగిందని ఒక వేళ ఈ ఉగ్రవాదులకు హామాస్‌తో లింకులున్నాయా అన్న కోణంలో దర్యాప్తు చేస్తుంది. ఆసుపత్రులంటే ఎంతో మందికి ప్రాణాలు పోసే దేవాలయాలు. అటువంటి వైద్యశాలలను ఉగ్రవాదులు సంఘ విద్రోహ చర్యలకు కేంద్రస్థానంగా ఉపయోగించుకునే ప్రయత్నం చేసినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. ఎర్రకోట బాంబు దాడిలో అరెస్టైన మహమ్మద్ షకీల్ జమ్మూకశ్మీర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తారు. అతను అరెస్టైన అనంతరం షకీల్ విధులు నిర్వహించిన ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్ఐఏ బలగాలు సోదాలు చేశాయి. ఆ ఆసుపత్రి లాకర్‌లో ఒక ఏకే-47 మిషన్ గన్‌తో పాటు మందుగుండు సామాగ్రి లభ్యమయ్యాయి. ఈ విషయంపై మరింత లోతుగా ఎన్ఐఏ విచారణ చేపట్టింది. దీంతో అనంత్ నాగ్, బారముల్లా, బుద్గాం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆయుధాలు నిల్వ చేయాలని టెర్రరిస్టులు ప్లాన్ చేసినట్లు ఎన్ఐఏ విచారణలో తేలింది. ఆసుపత్రులలో మారణాయుధాలు దాచిపెడతే ఎవరికీ అనుమానం రాదనే ఉద్దేశ్యంతో ఈ ప్లాన్ చేసినట్లు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. సరిగ్గా ఇలాంటి ప్రణాళిక గాజాలో హామాస్ చేసిందని దానిని వీరు కాఫీకొట్టారా లేదా ఆ ఉగ్రవాద సంస్థతో ఇక్కడి ఉగ్రవాదులకు సంబంధాలున్నాయా అనే కోణంలో ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది గాజాలో హమాస్ ఆల్ షిపా అనే ఆసుపత్రి కింద తన స్థావరాన్ని నిర్మించింది. దీనిని ఇజ్రాయిల్ సైన్యాలు గుర్తించగా అందులో పెద్దఎత్తున ఆయుధాలు బయటపడ్డాయి. ఇప్పుడు జమ్ముకశ్మీర్‌లోనూ ఉగ్రవాదులు ఆసుపత్రులను ఆయుధాలు దాచడానికి వాడాలని ప్రయత్నించడంతో ఎన్ఐఏ వారి సంబంధాలపై అనుమానం వ్యక్తం చేస్తుంది.

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కాదు.. అయినా మంత్రి!

**పట్నా:** ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా నితీశ్ కుమార్ ఎవరూ ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా ఎన్నిక కాని యువకుడితో మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించారు. ఫార్మల్ షర్ట్, జీన్స్ పాంట్ ధరించిన యువకుడు మంత్రిగా ప్రమాణం చేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో ఆ యువకుడు ఎవరనే ఆసక్తి అందరిలో నెలకొంది. అతడి పేరు దీపక్ ప్రకాశ్ రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహా కుమారుడు. విదేశాల్లో చదువుకుని వచ్చిన అతడికి అనూహ్యంగా మంత్రి పదవి దక్కడం చర్చనీయాంశంగా మారింది. ఆరు నెలల్లో అతడు చట్టసభకు ఎన్నిక కావాల్సి ఉంటుంది. ఆయనను ఆర్ఎల్ఎం తరపున ఎమ్మెల్సీని చేస్తారని సమాచారం.

### చక్రం తిప్పిన ఉపేంద్ర

ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్న తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 4 స్థానాల్లో విజయం సాధించింది. ఉపేంద్ర కుష్వాహా సతీమణి స్నేహలత.. ససారాం అసెంబ్లీ నియోజవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. నితీశ్ కుమార్ కేబినెట్‌లో ఆర్ఎల్ఎంకు దక్కే ఒక్క పదవి ఆమెకే కట్టబెడతారని ప్రచారం కూడా జరిగింది. అయితే తన వారసుడి రాజకీయ అరంగ్రేటం చేయిండానికి ఇదే సరైన సమయమని భావించిన ఉపేంద్ర సేఫ్ గేమ్ ఆడారు. తన కొడుకు దీపక్‌కు నేరుగా కేబినెట్ పదవి దక్కేలా చక్రం తిప్పారు. తన రాజకీయ వారసత్వం కొనసాగేలా దీర్ఘకాల వ్యూహంతో కుమారుడిని అనూహ్యంగా తెరపైకి తెచ్చారు. సామాజిక సమీకరణాలు కూడా దీపక్‌కు కలిసివచ్చాయి.

### చివరి నిమిషంలో తెలిసింది

మంత్రి పదవి గురించి తనకు కూడా చివరి నిమిషంలో తెలిసిందని దీపక్ తెలిపారు. "నాకు తెలిసినంతవరకు.. మా నాన్న, పార్టీ ముఖ్య నాయకుల మధ్య జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రమాణ స్వీకారం చేయడానికి కొద్దిసేపటి ముందే నాకు తెలిసి.. ఆశ్చర్యానికి లోనయ్యానని మీడియాతో చెప్పారు. యువత, మహిళల కోసం పనిచేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని ప్రమాణ స్వీకారం తర్వాత అన్నారు. పార్టీ కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా, అయితే నితీశ్ కుమార్, అమిత్ షా సానుకూలంగా లేకపోవడంతో వైల్డ్ కార్డ్ ఎంట్రీతో అతడికి మంత్రి దక్కిందన్న ఊహాగానాలు వచ్చాయి. బీటెక్ గ్రాడ్యుయేట్ అయిన 36 ఏళ్ల దీపక్ ఇప్పటివరకు క్రియాశీలక రాజకీయాల్లో లేరు. ససారాం నియోజకవర్గంలో తన తల్లి తరపున ప్రచారం చేసి వెలుగులోకి వచ్చారు.

## తేజస్ యుద్ధ విమానం క్రాష్...




దుబాయ్ ఎయిర్ షోలో ప్రదర్శన ఇస్తుండగా భారత వాయుసేన (%ఞూఖీ%)కు చెందిన తేజస్ యుద్ధ విమానం ప్రమాదానికి గురైందని, ఈ ఘటనలో పైలట్ ప్రాణాలు కోల్పోయారని ఐఏఎఫ్ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. పైలట్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, పైలట్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపింది. ప్రమాదానికి గల కారణాలను నిగ్గు తేల్చేందుకు కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీకి ఆదేశించినట్లు వెల్లడించింది. ప్రపంచంలోని అతిపెద్ద ఏవియేషన్ ప్రదర్శనలలో ఒకటైన దుబాయ్ ఎయిర్ షోలో ఏరియల్ డిస్‌ప్లే ఇస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. తేజస్ యుద్ధ విమానానికి సంబంధించి ఇది రెండో ప్రమాదం కావడం గమనార్హం. 2001లో తొలిసారి గాల్లోకి ఎగిరినప్పటి నుంచి సుమారు 23 ఏళ్ల చరిత్రలో మొదటి ప్రమాదం 2024 మార్చిలో రాజస్థాన్‌లోని జైసల్మేర్ సమీపంలో జరిగింది. అయితే ఆ ఘటనలో పైలట్ సురక్షితంగా బయటపడ్డారు. తేజస్ 4.5వ తరం, అన్ని రకాల వాతావరణ పరిస్థితుల్లో పనిచేయగల మల్టీ-రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్. ఇది వైమానిక దాడులు, క్లోజ్ కంబాట్, భూమిపై దాడి వంటి పలు రకాల పాత్రలను సులభంగా నిర్వహించగలదు. ఈ దుర్ఘటనతో దుబాయ్ ఎయిర్ షోలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రచారం పునరుద్ధరణకు టీవీకే సిద్ధం



కరూర్ తొక్కిసలాట దుర్ఘటనతో నిలిచిపోయిన తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రచారం మళ్లీ మొదలుకానుంది. డిసెంబర్ మొదటి వారంలో ప్రచారాన్ని పునరుద్ధరించాలని టీవీకే చీఫ్ విజయ్ నిర్ణయించారు. ఈ మేరకు డిసెంబర్ 4న సేలంలో భారీ ర్యాలీ నిర్వహించతలపెట్టారు. అయితే ఈ ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించారు. కార్యక్రమం కోసం సమర్పించిన దరఖాస్తును తిరస్కరించారు. ఆ తేదీన భద్రతా కారణాలవల్ల అనుమతి ఇవ్వలేమని పోలీసులు తెలిపారు. పార్టీకి ఇచ్చిన లేఖలో మాత్రం భద్రతాసిబ్బంది లేకపోవడం, ఎంత మంది ప్రజలు హాజరవుతారనే కచ్చితమైన వివరాలు లేకపోవడం వంటి అంశాలను కారణాలుగా చూపారు. భవిష్యత్తులో విజయ్ ప్రజా సమావేశాలకు అనుమతి కోరినట్లయితే కార్యక్రమం తేదీకి నాలుగు వారాల ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో టీవీకే ప్రచారాన్ని ప్రత్యామ్నాయ తేదీల్లో నిర్వహించుకునేందుకు అనుమతి కోసం త్వరలోనే దరఖాస్తు చేసుకుంటామని పార్టీ వర్గాలు తెలిపాయి. సేలం తర్వాత ఈరోడ్, కృష్ణగిరి, ధర్మపురి జిల్లాల్లో కూడా విజయ్ ప్రచారం చేయాలని యోచిస్తున్నారు.

## చొరబాటుదారులకు కొన్ని పార్టీల అండ



అక్రమంగా దేశంలోకి వస్తున్న చొరబాటుదారులను కొన్ని రాజకీయ పార్టీలు రక్షించే ప్రయత్నం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ని ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై మమతాబెనర్జి సీఈసీ జ్ఞానేశ్వర్‌కు లేఖ రాసిన నేపథ్యంలో అమిత్ షా 'ఎక్స్' వేదికగా ఈ విధంగా స్పందించారు. కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు చొరబాటుదారులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. చొరబాటుదారులను అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకమని చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉందని, కానీ కొన్ని రాజకీయ పార్టీలు చొరబాటుదారులను సమర్థించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. అయితే ఆయన నేరుగా మమతా బెనర్జి పేరును ప్రస్తావించలేదు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిలిపివేయాలని విపక్షాల నుంచి డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో షా పై వ్యాఖ్యలు చేశారు. కాగా, ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ మమతాబెనర్జీ సీఈసీకి లేఖ రాశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ బెంగాల్‌లో అరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతోందని ఆరోపించారు. ప్రణాళిక లేకుండా, స్పష్టమైన సమాచారం లేకుండానే ఎస్ఐఆర్ చేపట్టారని మండిపడ్డారు. ఎస్ఐఆర్‌లో పాల్గొంటున్న అధికారులు అసాధారణ పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తెలిపారు.

## హాస్పిటల్ ఎమర్జెన్సీ రూమ్‌లోనే వధువుకు తాళి కట్టిన వరుడు



కొచ్చి: కేరళలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ గది ఓ జంటకు పెళ్లి వేదికగా మారింది. బెడ్‌పై పడుకున్న వధువు మెడలో తాళి కట్టాడు వరుడు. వివరాల్లోకి వెళ్తే.. అలపుజకు చెందిన అవని అనే అమ్మాయి.. తుంబోలికి చెందిన వీఎం షారన్ అనే అబ్బాయి వీపీఎస్ లేక్‌షోర్ ఆస్పత్రి ఎమర్జెన్సీ రూమ్‌లో పెళ్లి చేసుకున్నారు. వాస్తవానికి తుంబోలిలో శుక్రవారం మధ్యాహ్నం ఆ జంట పెళ్లి చేసుకోవాల్సి ఉంది. అయితే బ్రైడల్ మేకప్ కోసం వధువు అవని మరో గ్రామానికి వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురైంది. ఆమె కారు కంట్రోల్ తప్పి చెట్టును ఢీకొట్టింది. దీంతో ఆ అమ్మాయిని కొట్టాయం మెడికల్ కాలేజీలో చేర్పించారు. వెన్నుపూసకు గాయం కావడంతో వధువు అవనిని ఎర్నాకుళం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అయితే పెళ్లి ముహూర్తం మధ్యాహ్నం 12.15 నుంచి 12.30 గా ఫిక్స్ చేశారు. కానీ అవని గాయపడడంతో ఆ ముహూర్తం మిస్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే రెండు కుటుంబాలు ఆ మంగళకరమైన ముహూర్తంలోనే పెళ్లి చేసుకోవాలని నిశ్చయించుకున్నాయి. దీంతో డాక్టర్ల అనుమతి తీసుకుని పెళ్లికి ఏర్పాట్లు చేశారు. ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్‌లోనే అవని బెడ్‌పై పడుకొన్నది. ఆమె మెడలో షారన్ తాళి కట్టాడు. అనుకున్న ముహూర్తం ప్రకారమే తాళి కట్టినట్లు డాక్టర్ సుదీష్ కరుణాకరన్ తెలిపారు

## గమ్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు.. 15 మంది దుర్మరణం

పాకిస్థాన్‌లోని ఓ గమ్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించింది. పంజాబ్ ప్రావిన్స్‌లోని ఫైసలాబాద్‌లోగల ఓ గమ్ ఫ్యాక్టరీలో ఒక్కసారిగా బాయిలర్ పేలిపోయింది. ఈ పేలుడులో సుమారు 15 మంది మృత్యువాతపడ్డారు. మరికొందరు గాయపడ్డారు. అయితే పేలుడుకుగల కారణాలు ఏమిటనేది ఇంకా తెలియరాలేదు. కాగా మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా పేర్కొంది. పేలుడు అనంతరం ఫ్యాక్టరీ యజమాని పారిపోయాడు. స్థానిక పోలీసులు మేనేజర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పేలుడు దాటికి ఫ్యాక్టరీ భవనంతోపాటు చుట్టుపక్కల ఇల్లు కూడా పాక్షికంగా ధ్వంసమయ్యాయి. ఈ ఘటనపై పంజాబ్ సీఎం మరయం నవాజ్ షరీఫ్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఘటనా ప్రాంతంలో సహాయక చర్యలకు ఆదేశించారు. కాగా పాకిస్థాన్‌లోని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను గాలికి వదిలేయడంతోనే తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయిని స్థానిక మీడియా పేర్కొంటోంది. గత ఏడాది కూడా ఇదే ఫైసలాబాద్‌లో బాయిలర్ పేలుడు జరిగి 12 మంది మరణించారు. వారం క్రితం కరాచీలోని ఓ బాణసంచా తయారీ కేంద్రంలోనూ పేలుడు సంభవించి నలుగురు మృతిచెందారు.

# బోర్డర్స్‌లో అడగడుగునా నిఘా

**విజయనగరం :** .ఆంధ్రా-ఒడిశా బోర్డర్.. షార్ట్‌కట్‌లో ఏవోబీ. ఈ ప్రాంతంలో మావోయిస్ట్‌ల కదలికలు..గత చరిత్ర అని ఇంతవరకూ భావించారు ఏపీ పోలీసులు. అయితే వరుసగా రెండు రోజులు జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లు.. పోలీసుల ఆలోచనను మార్చేశాయి. దీంతో ఏవోబీలో ఇకపై నో మోర్ గేమ్స్ అంటూ వేట మొదలుపెట్టారు.వరుస ఎన్‌కౌంటర్లు.. మావోయిస్ట్ అగ్రనేతల కదలికలతో యాఃలో మళ్లీ హైటెన్షన్ మొదలయింది. రెండు రోజుల పాటు జరిగిన ఎదురు కాల్పుల్లో మోస్ట్ వాంటెడ్ హిడ్మా సహా ఆరుగురు మవోయిస్ట్‌లు హతం కాగా.. మరునాడు బుధవారం ఉదయం జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో టెక్ శంకర్‌తో పాటు మరో ఆరుగురు మావోయిస్ట్‌లు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఏపీలోని వివిధ జిల్లాల్లో తలదాచుకున్న మరో 50 మంది మావోయిస్టులు పోలీసులకు పట్టుబడ్డారు. దీంతో ఏపీలో మళ్లీ హైటెన్షన్ మొదలయింది. ఏవోబీని షెల్టర్‌జోన్‌గా మార్చుకోవడానికి మావోయిస్టుల ప్రయత్నిస్తున్నారని.. అందుకోసం ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిని రిక్రూట్‌మెంట్ చేస్తున్నారని పోలీసులు చెబుతున్నారు.ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టులు ఏపీలోకి తరలిరావడంతో పోలీసుల నిఘా ఒక్కసారిగా పెరిగింది. ఏవోబీతోపాటు తూర్పు గోదావరి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, శ్రీకాకుళం ఏజెన్సీ ప్రాంతాల్లో భారీగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లోనూ మావోయిస్టులు ఉన్నారేమోనన్న అనుమానంతో హైఅలర్ట్ ప్రకటించారు. ఇతర రాష్ట్రాల నుంచి ఏపీవైపు




మావోయిస్ట్‌లు చొరబడకుండా పటిష్ట నిఘా వేసినట్టు పోలీస్ అధికారులు చెబుతున్నారు.2026 మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయాలన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆదేశాలతో 2024 జనవరి నుంచి దండకారణ్యంలో 'ఆపరేషన్ కగార్' మొదలైంది. ఈ క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. 2014లో 126 జిల్లాల్లో మావోయిస్టుల ప్రభావం ఉండగా.. 2024 నాటికి 38 జిల్లాలకు తగ్గిపోయింది. ఆ తర్వాత ఏడాదిన్నర వ్యవధిలోనే చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకేర్, నారాయణపూర్, సుక్మా, జార్ఖండ్‌లోని వెస్ట్‌సింగ్ భూమ్, మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలకు మాత్రమే మావోయిస్టు పార్టీ పరిమితమైంది. దీంతో ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించుకున్న మావోయిస్టులు.. సేఫ్‌జోన్ కోసం పట్టణాలు, నగరాల బాట పట్టారు. ఈ క్రమంలో అలెర్ట్ అయిన ఏపీ పోలీసులు.. మావోయిస్ట్‌లకు బోర్డర్‌లోనే నోఎంట్రీ బోర్డు పెడుతున్నారు

# కేడర్ లో కుమ్ములాటలు

**తిరుపతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం అమలు చేయడంపై దృష్టి సారిస్తుంటే.. నియోజకవర్గాల్లో తెలుగు తమ్ముళ్లు కొట్టుకుంటున్నారు. అనేక నియోజకవర్గాల్లో టీడీపీలో గ్రూపులు బయలుదేరాయి. కొత్తగా చేరిన వారికి, పాతగా వచ్చిన వారికి మధ్య గ్యాప్ ఏర్పడింది. ఎన్నికయిన ఎమ్మెల్యేల తప్పిదం కూడా ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఎమ్మెల్యేలు తమకు అనుకూలురైన కొందరికే కాంట్రాక్టు పనులతో పాటు నామినేటెడ్ పదవులను ఇస్తుండటంతో ఇక దక్కని వారు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని భావించినా అది సాధ్యం కావడం లేదు. మంత్రి నారా లోకేశ్ కు ఈ విషయం చెప్పాలనుకున్నా అందుకు సమయం చిక్కడం లేదు..దీంతో అనేక నియోజకవర్గాల్లో వర్గ విభేదాలు భగ్గుమంటున్నాయి. పార్టీ అగ్ర నాయకత్వం తప్పిదం లేకపోయినా స్థానిక నాయకత్వం కారణంగానే ఇటువంటి తప్పిదాలు, విభేదాలు ఎక్కువవుతున్నాయని తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలే సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. నియోజకవర్గంలో తాము పడుతున్న ఇబ్బందులు పార్టీ హైకమాండ్ దృష్టికి వెళతాయని వారు సోషల్ మీడియాను ఆశ్రయిస్తున్నారు. దీంతో పార్టీ పరువు రోడ్డున పడుతుంది. అంతే కాదు.. సోషల్ మీడియాలో పడుతున్న వాటిని మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం కూడా చంద్రబాబు, లోకేశ్ దృష్టికి తీసుకెళ్లడం లేదన్న ఆరోపణలు కూడా చేస్తున్నారు. అసంతృప్తిని కప్పి ఉంచితే అది ఎన్నికల సమయానికి బయటపడుతుందన్న భావన టీడీపీ అభిమానుల్లో వ్యక్తమవుతుంది. తాజాగా సత్యవేడు నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలను ఆ పార్టీ కార్యకర్త నూతలపాటి హరిప్రసాద్ చౌదరి చేసిన పోస్టు వైరల్ గా మారింది. అతని పోస్టును చూసి చాలా మంది



కార్యకర్తలు తమ నియోజకవర్గంలోనూ ఇంతేనని కామెంట్స్ పెడుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది. సత్యవేడు ఎమ్మెల్యేగా ఆదిమూలం ఉన్నప్పటికీ అక్కడ హేమలత, గంగాప్రసాద్, నరసింహయాదవ్, మునస్వామియాదవ్, పద్మరాజు నాటి తిరుగుబాటు అభ్యర్థి చెరుకురసం రమేష్ బాబులు పార్టీలో పనిచేసిన వారికి అన్యాయం చేస్తున్నారని హరిప్రసాద్ చౌదరి ఆరోపించారు. పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా అధిష్టానం నిర్ణయించిన శంకర్ రెడ్డి టీడీపీ ఓటమి కోసం పనిచేసిన వారిని పక్కన కూర్చొని పెట్టుకొని వారికి ప్రాధాన్యం ఇస్తూన్నారన్నారు. దీంతో పార్టీ కోసం నిజంగా కష్టపడ్డ నాయకుల్లో కష్టాలు అంతర్మధనం ప్రారంభమై తిరిగి గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయనిచెప్పారు. ఇదే పరిస్థితి అనేక నియోజకవర్గాల్లో నెలకొందని అనేక మంది సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

# కొడాలి, వల్లభనేనిలకు స్వీ్మత్ వార్నింగ్

**విజయవాడ :** వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి సీరియస్ గా ఉన్నారు. పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో కఠినంగానే వ్యవహరిస్తున్నారు. ఎదురుగా చూస్తుంటే బలమైన కూటమి. ఆపై కేంద్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉంది. మొన్ననే బీహార్ ఎన్నికల ఫలితాలతో ఎన్డీఏ దూకుడుగా ఉంది. భవిష్యత్తులో ఏపీలో అటువంటి ఫలితాలు వస్తాయన్న విశ్లేషణలు ఉన్నాయి. ఇటువంటి తరుణంలో తాను జాగ్రత్త పడకపోతే వచ్చే ఇబ్బందులు జగన్మోహన్ రెడ్డికి తెలుసు. అందుకే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి 175 నియోజకవర్గాలపై దృష్టి పెట్టారు. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన నియోజకవర్గాల్లో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అయితే అక్కడ ఏమంత పరిస్థితి బాగాలేదని తెలుసుకొని జగన్మోహన్ రెడ్డి ఆశ్చర్యానికి గురయ్యారట. ఓ 20 మంది నియోజకవర్గ ఇన్చార్జిలు పార్టీకి అందుబాటులో లేరని గుర్తించారట. వారందరినీ తాడేపల్లికి పిలిపించి పార్టీలో ఉంటారా? నియోజకవర్గ బాధ్యతలు చూస్తారా? లేకుంటే ప్రత్యామ్నాయం చూసుకోమంటారా? అని అల్టిమేటం జారీ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఇందులో జగన్మోహన్ రెడ్డికి అత్యంత ఇష్టమైన ఇద్దరు నేతలు ఉండడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది.కొద్దిరోజులుగా మాజీ మంత్రి కొడాలి నానిగుడివాడ నియోజకవర్గానికి దూరంగా ఉన్నారు. గత ఎన్నికల్లో ఆయన దారుణ పరాజయం చవిచూశారు. ఊహించని ఓటమి పొందారు. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటి నుంచి కొడాలి నాని కనిపించడం మానేశారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ కు పరిమితం అయ్యారు. గుండెపోటు రావడంతో ఆయన బొంబాయి లోని పేరు మోసిన ఆసుపత్రిలో చికిత్స పొందారు. అటు నుంచి హైదరాబాద్ వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు. కానీ గుడివాడలో మాత్రం యాక్టివ్ కావడం లేదు. కేసుల భయంతోనే కొడాలి నాని నియోజకవర్గానికి దూరంగా



ఉన్నారన్న టాక్ ఉంది. మూడు నెలల తర్వాత యాక్టివ్ అవుతానని చాలా రోజుల కిందట చెప్పారు నాని. ఇప్పుడు పార్టీ కార్యక్రమాలు సైతం గుడివాడలో నిర్వహించడం లేదు. దీనిపైనే జగన్మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే జగన్ ప్రశ్నించేసరికి కొడాలి నాని షాక్ కు గురైనట్లు సమాచారం.ఇక వల్లభనేని వంశీసైతం జగన్మోహన్ రెడ్డి పిలిచిన 20 మంది నేతల్లో ఒకరు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వల్లభనేని వంశీ పై కేసులు నమోదైన సంగతి తెలిసిందే. చాలా రోజులపాటు వంశీ రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. జైల్లో ఉన్నప్పుడే తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత గన్నవరంలో యాక్టివ్ అవుతానని చెప్పారు. అయితే కాలం గడుస్తున్నా.. వల్లభనేని వంశీ మాత్రం గన్నవరంలో క్రియాశీలకం కావడం లేదు. అక్కడ పార్టీ కార్యక్రమాలు కూడా జరగడం లేదు. దీంతో జగన్మోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యాక్టివ్ కాకుంటే ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని చూసుకుంటానని కూడా హెచ్చరించారట. ఈ పరిణామాన్ని ఊహించని వల్లభనేని వంశీ ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారట.అయితే జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని సమర్థించే క్రమంలో కొడాలి నానితో పాటు వల్లభనేని వంశీ ప్రత్యర్థులపై విరుచుకుపడేవారు. ముఖ్యంగా చంద్రబాబుతో పాటు ఆయన కుమారుడు లోకేష్ విషయంలో ఈ ఇద్దరు నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలు మామూలుగా ఉండేవి కాదు. అయితే ఈ వ్యాఖ్యలే ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని పలుచన చేశాయి. వీరి విషయంలో జగన్మోహన్ రెడ్డికి కూడా అనేక రకాల అభ్యంతరాలు ఉన్నాయి. ఇప్పుడు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండడంతో వీరిద్దరికీ షాక్ ఇచ్చేందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## 3 నెలలకోసారి సామూహిక గృహ ప్రవేశాలు

-మొదటిపేజీ తరువాయి

సామూహిక గహప్రవేశాలు చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు...రానున్న మూడేళ్లలోనూ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. రానున్న మూడేళ్ల కాలంలో 17 లక్షలకుపైగా ఇళ్లను నిర్మించేలా కార్యాచరణ చేపట్టాలని టిడ్కో, గహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇకపై ప్రతి మూడు నెలలకోసారి లక్ష్యానికి అనుగుణంగా సామూహిక గహప్రవేశాలు చేపట్టాలని స్పష్టం చేశారు. 'హసింగ్ ఫర్ ఆల్ అంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఈ హామీని నెరవేర్చే ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 3 లక్షలకుపైగా ఇళ్లల్లో సామూహిక గహ ప్రవేశాలు నిర్వహించాం. ఇది ఇక్కడితో ఆగకూడదు... మరింత వేగంగా వెళ్లాలి. ఇప్పటి నుంచే లక్ష్యాలు పెట్టుకుని హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమాన్ని 2029 జనవరి నాటికి పూర్తి చేయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుమారుగా 20 లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందులో ఇప్పటికే 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తై గహప్రవేశాలు చేసుకున్నాం. ఇక మిగిలిన 17 లక్షల ఇళ్లు వచ్చే మూడేళ్లల్లో పూర్తి అవ్వాలి. ప్రతి మూడు నెలలకోసారి సామూహిక గహప్రవేశాల కార్యక్రమం చేపట్టాలి. వచ్చే ఉగాది నాటికి 5 లక్షల ఇళ్ల సామూహిక గహ ప్రవేశాలు జరగాలి. హౌసింగ్ ఫర్ ఆల్ అనే కార్యక్రమాన్ని ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి ఉద్యోగులు అందరూ బాధ్యతగా తీసుకోవాలి. త్వరలో టిడ్కో, హౌసింగ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, ఉద్యోగులందరితోనూ సమీక్ష చేస్తాను" అని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వం నెరవేర్చాల్సిన హామీ హౌసింగ్ ఫర్ ఆల్. ఈ కార్యక్రమం అమలులో ఎలాంటి పొరపాట్లు జరగకూడదు... జాప్యం చేయకూడదు. ప్రస్తుతం గుర్తించిన లబ్దిదారులే కాకుండా...ఇంకా అర్హులైన వారిని గుర్తించి లబ్దిదారుల జాబితాలో చేర్చేందుకు సర్వే చేస్తున్నాం. ఈ సర్వేను త్వరగా పూర్తి చేయాలి. అర్హులైన లబ్దిదారుల జాబితా సిద్ధం చేయాలి.. ఇలా రూపొందించిన జాబితాను గ్రామాల వారీగా ప్రదర్శించాలి. ప్రజలు తప్తి చెందితేనే నాకు సంతప్తి. గహ నిర్మాణాల్లో భాగంగా ఎవరైనా స్థలం కావాలని అడిగితే స్థలం ఇవ్వండి. అలాగే తమకు స్థలాలు ఉన్నాయని లబ్దిదారులు చెబితే... వాళ్లకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వండి. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతి అప్డేట్ ఆన్ లైన్లో ఉండేలా చూడాలి. ఇక ఉమ్మడి కుటుంబాలను ప్రొత్సహించే విధంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టేలా చూడాలి. పీఎంఏవై 1.0 హౌసింగ్ స్కీములోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీవీటీజీ వంటి సామాజిక వర్గాలకు అదనంగా చెల్లిపులు జరుపుతున్నాం. ఇప్పుడు ముస్లిం మైనార్టీలకూ అదనంగా రూ. 50 వేలు చెల్లిస్తాం. దీని కోసం 18 వేల ముస్లిం మైనార్టీల లబ్దిదారులకు రూ.90 కోట్లు అవసరమవుతాయి. మనం ఆయా వర్గాలకు చేకూరుస్తోన్న అదనపు సాయాన్ని వారికి వివరించాలి" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. గత ప్రభుత్వ కక్ష సాధింపులో భాగంగా 2014%-%2019 మధ్య చేపట్టిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీంకు సంబంధించిన కొందరు లబ్దిదారులకు బిల్లులు రాకుండా చేసింది. దీని వల్ల రూ.920 కోట్ల మేర బిల్లులు పెండింగులో పడ్డాయి. ఈ బిల్లులను మళ్లీ రప్పించేలా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపండి. ఆ బిల్లుల్ని గత ప్రభుత్వం ఏ విధంగా అడ్డుకుందో వివరించండి. 2014%-%19 మధ్య కాలంలో జరిగిన నరేగా పనులకు సంబంధించిన బిల్లులను గత ప్రభుత్వం ఇదే తరహాలో ఆపేసింది. అయితే ఆ బిల్లులను మళ్లీ స్ట్రీమ్ లైనులో పెట్టి బిల్లుల వచ్చేలా చేశాం. అదే తరహాలో ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీంకు సంబంధించి పెండింగు బిల్లులను రప్పించేలా కషి చేయండి" అని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో 2014%-%19 మధ్య 8 లక్షల గహాలు, 2019%-%24 మధ్య 5.80 లక్షల ఇళ్లను నాటి ప్రభుత్వం నిర్మించినట్టు అధికారులు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారధి, టిడ్కో, హౌసింగ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 'రైతన్నా- మీకోసం'లో నేనూ పాల్గొంటా!

-మొదటిపేజీ తరువాయి

డిసెంబరు 3 తేదీన నిర్వహించనున్న రైతన్నా -మీ కోసం కార్యక్రమంలో తానూ పాల్గొంటానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని సీఎం స్పష్టం చేశారు. ఆర్ ఎస్ కే పరిధిలోని ప్రతీ రైతు ఇంటికీ ముఖ్యమంత్రి లేఖను అందించటంతో పాటు నిర్దేశించిన పంచ సూత్రాలను కూడా వివరించి చెప్పాలని సీఎం పేర్కొన్నారు. వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా కల్చర్ లో అత్యుత్తమ సాగు విధానాలు పాటించేలా చైతన్యం కలిగించాలని నిర్దేశించారు. నీటి భద్రత లో భాగంగా భూగర్భజలాలు, రిజర్వాయర్లు, చెరువుల్లోని నీటి నిల్వల వివరాలతో పాటు సమర్ధ నీటి నిర్వహణ వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించాలన్నారు. డిమాండ్ డ్రివెన్ అగ్రికల్చర్ లో భాగంగా వాణిజ్య, అంతర ప్రత్యామ్నాయ పంటలు, ప్రకతి సేద్యం గురించి చెప్పాలన్నారు. అగ్రిటెక్ లో భాగంగా వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ వినియోగం, శాటిలైట్ టెక్నాలజీ లాంటి అంశాలు ఉండాలని సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో భాగంగా వాల్యూ అడిషన్, ఎఫ్ పీఓలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ప్రొడెక్టు పర్ఫెక్షన్, ప్యాకింగ్ లాంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. మద్దతు ధరలు, పీఎం కిసాన్, ఇన్ పుట్ సబ్సిడీ, రైతు బజార్లు మార్కెటింగ్ వివరాలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖ తయారు చేసిన ఫార్మర్ యాప్ ను ప్రతీ రైతుకూ చేరువ చేయాలని సీఎం సూచించారు. యాప్ ద్వారా వ్యవసాయ భూమి, పంట సాగు వివరాలు, వాతావరణ సలహాలు, తెగుళ్లకు సంబంధించిన హెచ్చరికలు, మార్కెట్ ధరలు, భూసార పరీక్షలు, మార్కెట్ ఇంటెలిజెన్స్ లాంటి వివరాలను అందించాలన్నారు. రియల్ టైమ్ లో సమాచారం అందితేనే రైతులకు ప్రయోజనం ఉంటుందని సీఎం అన్నారు. క్షేత్రస్థాయిలో అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్, అక్వా కల్చర్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో మంచి సేవలు అందిస్తున్నారని సీఎం కొనియాడారు. రైతన్నా%-% మీకోసం కార్యక్రమాన్ని రైతుల వద్దకు తీసుకెళ్లటంలో వారంతా ముఖ్యపాత్ర పోషించాలని అన్నారు. అరటి ధర పడిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. అనంతపురం, కడప, నంద్యాల జిల్లాల్లో 40 వేల హెక్టార్లలో అరటి సాగు అయ్యిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా లాంటి రాష్ట్రాల్లో ఉత్పత్తి గణనీయంగా పెరగటం, వర్షాల కారణంగా ఎగుమతి వెరైటీ దెబ్బతినటంతో ధరలు పడిపోయాయని తెలిపారు. దీనిపై స్పందించిన అరటి రైతులకు మద్దతు ధర లభించేలా చూడాలని ఆదేశించారు. అలాగే మార్కెటింగ్ కల్పించాలని సూచించారు. పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యాన ఉత్పత్తులను జల రవాణా, రైలు రవాణాతో పాటు అవసరమైతే ఎయిర్ కార్గో ద్వారా రవాణా చేసేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల పై కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీఐ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసినా రైతులు ఇబ్బందులు ఎదుర్కోవటంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పత్తి రైతులు నష్టపోవడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దీనిపై కేంద్రానికి లేఖ రాయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## ఫిష్ ఆంధ్రా పేరిట పైసలు దోచేశారు..

-మొదటిపేజీ తరువాయి

చేశారు. గత ప్రభుత్వం మత్స్యకారులకు కనీసం డీజిల్ సబ్సిడీ కూడా ఇవ్వలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లాలో మంత్రి అచ్చెన్న పర్యటించారు. ఈ నేపథ్యంలో మత్స్యకార దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులందకీ కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు తరఫున శు భాకాంక్షలు తెలిపారు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.

ఏపీలో సుదీర్ఘమైన 1,100 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉందని.. అందులో శ్రీకాకుళం జిల్లాకు 193 కిలోమీటర్ల తీరం ఉందని వివరించారు. టీడీపీ ఆవిర్భవించి 42 సంవత్సరాలు అయిందని గుర్తుచేశారు. నాటి నుంచి నేటి వరకు టీడీపీ మత్స్యకారులకు అండగా ఉందని తెలిపారు. ఏపీలో మత్స్యకారులకు పెద్దపీట వేసింది టీడీపీ ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. 50 సంవత్సరాలకే వారికి పింఛన్ ఇచ్చింది తెలుగుదేశం ప్రభుత్వమని గుర్తుచేశారు. ఏ తుఫాన్ వచ్చినా మత్స్యకారులకు 50 కేజీల ఉచిత బియ్యం ఇస్తున్నామని వివరించారు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.

గత ఐదు సంవత్సరాల్లో వైసీపీ ప్రభుత్వం మత్స్యకారులకు చేసిందేమీ లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి మత్స్యకారులకు వలలు, బోట్లకి సబ్సిడీ ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. సీ కోస్ట్ అంతా సోలార్ విద్యుత్ స్తంభాలు వేయించామని అన్నారు. మూలపేటలో పోర్టు తయారవుతుందని.. బుడగట్లపాలెంలో జట్టీ ఏర్పాటు చేస్తామని వివరించారు. మంచినీళ్లపేటలో ఫిష్ ల్యాండ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి రిక్వెస్ట్ పెట్టామని.. మత్స్యకారులంతా తమ కుటుంబసభ్యులుగా భావిస్తున్నామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# సంగీత సరస్వతి బాల మురళీ

ప్రపంచ ప్రజల భాష సంగీతం. మనసును కదిలించేది, మనిషిలో చైతన్యాన్ని రగిలించేది సంగీతం. శిశుర్వేత్తి... పశు ర్వేత్తి... వేత్తిగాన రసఃఫణిః అని సంగీత ప్రాధాన్యత గురించి చెప్పారు. అవధు లెరుగనిది, ఎల్లలు ఒల్లనిది, భాషాభేదాలు లేనిది. ప్రాంతీయతలు తెలియనిది సంగీతం ఒక్కటే. కర్నాటక సంగీతం అనగానే వెంటనే స్ఫురణకు వచ్చే పేరు మంగళంపల్లి బాల మురళీకృష్ణ. సంగీతాన్ని ఔపోసన పట్టిన మహాను భావుడు బాలమురళి. కీర్తనలు, ఎంకి పాటలు, తత్త్వాలు, లలిత గీతాలు, భక్తి గీతాలు%ని% ఆయన పాడింది పాట, ఆలపించింది రాగం అన్నట్లుగా ఉంటుంది. వేలాది కాసెట్లు, రికార్డు విడుదల చేశారు. బాలమురళీ కేవలం గాయకుడే కాదు, వాగ్గేయకారుడు కూడా. 72 మేళ కర్తల్లో కీర్తనలు రచించిన వాగ్గేయకారుడు ఆయన.లవంగి, త్రిశక్తి, మహతి లాంటి పెక్కు రాగాలు సృష్టించిన సంగీత సరస్వతి. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ 3 జాతీయ పురస్కారాలూ పొందిన ఏకైక వ్యక్తి బాల మురళీకృష్ణ. మంగళంపల్లి బాలమురళీకృష్ణ (జూలై 6, 1930 –నవంబర్ 22, 2016) కర్ణాటక సంగీత గాయకుడు, వయొలిన్ విద్వాంసుడు, వాగ్గేయ కారుడు, సినీ సంగీత దర్శకుడు, నటుడు గాయకుడు. 8 సంవత్సరాల అతి చిన్న వయసులోనే కచేరీ చేయడం ద్వారా బాలమేధావి అనిపించు కున్నారు. 1939నుంచీ అతను ప్రొఫెషనల్ కచేరీలు చేశారు. వయొలిన్, మృదంగం, కంజీరా లాంటి వాయిద్యాలన్నీ బాగా వాయించగలరు . భక్తప్రహ్లాద సినిమాలో నారదుడిగా, సందెని సింధూరం అనే మలయాళం సినిమాలో నటించారు. పలు చిత్రాలకు సంగీతాన్ని అందించారు. ప్రపంచ స్థాయిలో చేవలియర్ అఫ్ ఆర్డర్ అఫ్ ఆర్ట్స్ అండ్ లెటర్స్ గౌరవాన్ని ఫ్రాన్స్ ప్రభుత్వం నుండి అందుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 25 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు. 1930, జూలై 6న మద్రాసు రాష్ట్రం లోని, తూర్పు గోదావరి జిల్లా, రాజోలు తాలూకా శంకర గుప్తంలో పట్టాభి రామయ్య, సూర్యకాంతమ్మ దంపతులకు జన్మించారు. తండ్రి స్వగ్రామం సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపాలెం. పుట్టిన 15వ రోజునే తల్లి సూర్యకాంతం మరణిం చడంతోఅమ్మమ్మగారి ఊరు అయిన గుడిమెళ్ళంకలో తండ్రి ఆలనాపాలనలో పెరిగాడు. చిన్నతనంలోనే అతనిలోని సంగీత ప్రతిభను గుర్తించి ప్రోత్సహించారు.కొచ్చర్లకోట రామరాజు ఆయన మొదటి గురువు. తరువాత తమిళనాడులో పక్షితీర్థానికి చెందిన సుబ్రహ్మణం అయ్యర్ దగ్గర కొన్నాళ్ళు శిష్యరికం చేసి, మళ్ళీ పెద్దకల్లేపల్లికి వచ్చి సుసర్ల దక్షిణామూర్తి శాస్త్రి వద్ద చేరాడు. తదనంతరం ఆయన శిష్యుడైన పారుపల్లి రామకృష్ణయ్య పంతులు దగ్గర ఉన్నత స్థాయి సంగీతం నేర్చుకుని విజయవాడలో స్థిరపడ్డారు. ఆయన ప్రముఖ సంగీత కారుడు, వేణువు, వయొలిన్, వీణ విద్వాంసుడు. వయొలిన్ టీచర్ గా శంకర గుప్తంలో సంగీత తరగతులు నిర్వహించేవారు. 1938 జూలైలో ఎనిమిదేళ్ళ ప్రాయంలో విజయ వాడలో తన గురువు పారుపల్లి రామకృష్ణయ్య, ఆయన గురువు సుసర్ల దక్షిణామూర్తి పేరున ఏర్పాటు చేసిన సద్గురు ఆరాధ నోత్సవాల సందర్భంగా మొట్ట మొదటి సారిగా కచేరి చేశారు. ఇదే కార్యక్రమంలో అతని గానానికి ముగ్ధుడైన హరికథ విద్వాంసుడు ముసునూరి సత్యనారాయణ ఆయన పేరు మురళీకృష్ణకు ముందు బాల అని చేర్చి బాలమురళీకృష్ణ అని పిలిచారు.తన చిన్నప్పుడు గురువు పారుపల్లి రామక్రిష్ణయ్య వెంట తమిళనాడు అంతా తిరిగారు. అప్పట్లో ప్రతి ఊళ్ళోనూ రసికమణి అని పేరుమోసిన ఒక ధనవంతు డైన సంగీత ప్రియుడుండేవాడు. అతని మెప్పు పొంది, వాళ్ళింటో కచేరీ చేస్తేనే యువ కళాకారులకి గౌరవం దక్కేది. చిన్నవయసులో గురువు వెంట వెళ్ళిన బాలమురళి వారందరి ముందరా గాత్రం వినిపించి బహుమతులూ, ప్రశంసలూ పొందడంతో అనేక స్థానిక అవకాశాలు లభిస్తూ ఉండేవి. బాలమురళీకృష్ణ తన వృత్తి జీవితాన్ని చాలా చిన్న వయసులో ప్రారంభించారు. సంగీతంలోని అన్ని విభాగాలలోను విస్తారమైన పాండిత్యము, మంత్రముగ్దులను చేసే గాత్రం, బాణీ సమకూర్పులో ప్రత్యేక శైలి అతన్ని సంగీత సామ్రాజ్యంలో అత్యున్నత శిఖరాలకు చేర్చింది. హిందుస్తానీ సంగీతంలోని సంగీత కారులతో కలిసి పనిచేశాడు. జుగల్ బందీ తరహా కచేరీల రూపకల్పనకి ఆద్యుడు. ఈ తరహా కచేరీ మొట్టమొదట పండిట్ భీమ్ సేన్ జోషితో కలిసి, తర్వాత పండిట్ హరిప్రసాద్ చౌరాసియా, కిషోరీ అమోన్కర్, మొదలగు వారితో కూడా జుగల్ బందీ కచేరీలు చేశారు. ఈ కచేరీలు దేశంలో ప్రజాదరణ తీసుకు రావడమే కాక, సంగీతం ద్వారా దేశ సమైక్యతను పెంపొందించడానికి దోహద పడ్డాయి. 1957 జనవరి 12న విడుదలైన వరలక్ష్మీ పిక్చర్స్ వారి సతీ సావిత్రి సినిమా ద్వారా ఆయన గాయకు డుగా, సంగీత దర్శకుడిగా చిత్రరంగానికి పరిచయమైనారు. తర్వాత ఆయన గాత్రధర్మానికి అనువైన చిత్రాల్లో సంగీత దర్శకులు ఆయన చేత పాడించారు. 1967లో రోజా రమణి ప్రహ్లాదుడిగా, ఎస్. వి. రంగారావు హిరణ్య కశిపుడిగా నటించిన భక్త ప్రహ్లాద చిత్రంలో నారదుడిగా నటించారు. అదే సినిమాలో అతను ఆది అనాదియు నీవే దేవా, నారద సన్నుత నారాయణా, వరమొసగే వనమాలి పాటలు కూడా పాడారు. అలాగే నర్తనశాల చిత్రంలో అతను పాడిన సలలిత రాగ సుధారస సారం, శ్రీరామాంజ నేయ యుద్ధంలో మేలుకో శ్రీరామా, ముత్యాల ముగ్గు సినిమాలో శ్రీరామ జయరామ, గుప్పెడు మనసు చిత్రంలో మౌనమె నీ బాస ఓ మూగ మనసా, మేఘ సందేశం చిత్రంలో పాడనా వాణి కల్యాణిగా మొదలైన పాటలు బహుళ ప్రజాదరణ పొందాయి. హంసగీతెలో ఆలపించిన గీతానికి 1975లో ఉత్తమ సినీ గాయకునిగా జాతీయ సినిమా పురస్కారాలు పొందారు. 1976లో ఉత్తమ నేపథ్య గాయకుడిగా మంగళంపల్లి జాతీయ అవార్డు అందుకున్నారు. కన్నడ సినిమా మధ్వాచార్యకు అందించిన సంగీతానికి గాను 1986లో ఉత్తమ సంగీత దర్శకునిగా, 1987లో ఉత్తమ సంగీత దర్శకుడిగాను జాతీయ అవార్డును సొంతం చేసుకున్నారు. 2001లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సంగీతంలో విశిష్ట పురస్కారం అందుకున్నారు. కర్నాటక సంగీతకారులలో పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అన్ని 3 జాతీయ పురస్కారాలూ పొందిన ఏకైక వ్యక్తి బాలమురళీకృష్ణ. జాతీయ పురస్కారాలతో పాటు ఎన్నో విశ్వవిద్యాలయాల నంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. సినీ సంగీత దర్శకునిగా, సినీ గాయకునిగా జాతీయ అవార్డులు, సంగీత కళానిధి, గాన కౌస్తుభగాన, కళాభూషణ, గాన గంధర్వ, గాయక శిఖామణి, జ్ఞాన శిఖామణి, జ్ఞాన చక్రవర్తి, గాన పద్మం, నాథ జ్యోతి, సంగీత కళా సరస్వతి, నాథ మహర్షి, గంధర్వ గాన సామ్రాట్, జ్ఞాన సాగర తదితర లెక్కలేనన్ని బిరుదులు వరించాయి. ఆయన తన గాత్రంతోనే కాకుండా వయొలిన్, మృదంగం తోనూ ఖ్యాతి గడించారు. ఆయన అమెరికా, కెనడా, బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్స్, రష్యా, శ్రీలంక, మలేశియా, సింగపూర్, అనేక ఇతర దేశాలలో కచేరీలు చేశారు. తెలుగులోనే కాక సంస్కృతం, కన్నడం, తమిళం, హిందీ, బెంగాలీ, పంజాబీ భాషలలో కూడా పాటలు పాడారు. అనకాపల్లిలో చివరిసారిగా కచేరీ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా 25వేలకు పైగా కచేరీలు ఇచ్చిన గొప్ప గాయకుడు మంగళపల్లి బాలమురళీ కృష్ణ.

## ప్రారంభమైన అండర్ అండర్ -17 కబడ్డీ పోటీలు



**కర్నూలు ప్రతినిధి నవంబర్ 21 ( ప్రజాజ్యోతి న్యూస్ )**స్కూల్ గేమ్స్ పెద్ద దేశం ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ 69వ అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ అండర్-17 బాల, బాలికల కబడ్డీ ఛాంపియన్షిప్ 2025-26 పేరుతో కర్నూలు నగర శివారులోని జోహార పురంలో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని జిల్లా విద్యాశాఖ అధికారి సామ్యూల్ పాల్ పేర్కొన్నారు. స్థానిక జోహార పురం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ టి కృష్ణ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా డీఈవో సామ్యూల్ పాల్, కార్పొరేటర్ పద్మలత రెడ్డి, విద్యాసంస్థల అధినేత డాక్టర్ కె వి సుబ్బారెడ్డి, కబడ్డీ సొసైటీ సెక్రటరీ, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు కమ్మ రాజశేఖర్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా డిఇఓ సామ్యూల్ పాల్ మాట్లాడుతూ కబడ్డీ పోటీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయడాన్ని ప్రత్యేకంగా అభినందించారు. కార్పొరేటర్ పద్మలత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థుల తల్లిదండ్రులు విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇచ్చేలా చొరవ చూపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి 4 వివరించిన మాదిరిగానే.. క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యం, ఆలోచన విధానం మెరుగు, ఆదాయం, ఆత్మీయుల పెరుగుదల 4 ద్వారా సాధ్యమవుతుందన్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ ఇటీవల మహిళ ప్రపంచ క్రికెట్ జట్టు దేశానికి సాధించి పెట్టిన విజయానికి.. క్రీడాకారులకు కోట్ల వర్షం కురవడంతో పాటు.. ప్రత్యేక గుర్తింపు లభించిందని డాక్టర్ కెవి. సుబ్బారెడ్డి వివరించారు. కబడ్డీ పోటీల్లో ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు, ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ టి కృష్ణ తెలిపారు.

# ఎస్ఐఆర్ వివాదం.. విపక్ష ఆరోపణల్లో వాస్తవం ఎంత?

బిహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా భారత ఎన్నికల సంఘం నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమి పార్టీలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలైతే ముఖ్యంగా ఎన్డీయేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రాలలో ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ తీర్మానాలు కూడా చేయడం గమనార్హం. ఎన్నికల కమిషన్ కేంద్రంలోని బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని, విపక్షాలకు చెందిన వారి ఓట్లను తొలగి స్తుందని పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడమే కాకుండా కాంగ్రెస్ అగ్రనేత ఓట్ చోరీ పేరుతో బిహార్‌లో భారీ యాత్ర కూడా నిర్వహించింది. ఈ నేపథ్యంలో విపక్షాలు తమ ఓటమికి అసలు కారణాలు విశ్లేషించుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకుంటూ ప్రధాన ప్రతిపక్షంగా పోరాడుతూ ప్రజలకు చేరువైతే వచ్చే ఎన్నికల్లో అయినా విజయాన్ని సాధించే అవకాశం ఉంటుందనడంలో సందేహం లేదు. అయితే విపక్షాలు చేస్తున్న ఆరోపణలు నిజమేనా? అందుకే ఎన్డీయే పక్షాలు భారీ విజయాన్ని నమోదు చేశాయా అనే సందేహాలు రేకెత్తుతున్నాయి. ఎన్నికల ఫలితాలు, అధికార, విపక్షాలకు వచ్చిన, ఎన్నికల సంఘం ప్రకటించిన ఓట్ల సంఖ్యను పరిశీలిస్తే నిజానిజాలు తెలుస్తాయనడంలో సందేహం లేదు. వాస్తవానికి ప్రతి ఎన్నికలకు ముందు ఎన్నికల సంఘం ఓటర్ జాబితా సవరణ, కొత్త ఓటర్లను చేర్చడం, లేని వారిని తొలగించడం మామూలుగా నిర్వహించే ప్రక్రియే. అయితే బిహార్‌లో ప్రత్యేక పరిస్థితులు, విదేశీ అక్రమ చొరబాటుదారుల దృష్ట్యా ఎస్.ఐ.ఆర్. నిర్వహించినట్లు ఈసీ ప్రకటించింది. భారతీయులు కాని వారు, అనర్హులు ఓటేయడానికి ఎట్టి పరిస్థితుల్లో కూడా అనుమతించబోమని, అలాగే డూప్లికేట్ ఓట్లు, వలస వెళ్లిన వారి ఓట్లు తొలగించడం మామూలేనని ఈసీ ప్రకటించింది. ఇక విపక్షాల ఆరోపణల్లో నిజమెంత అనే విషయాన్ని పరిశీలిస్తే ఆర్జేడీకి 2020 ఎన్నికల్లో 97,38,855 ఓట్లు పోలవగా ఈసారి 1,15,46,055 ఓట్లు వచ్చాయి. అలాగే కాంగ్రెస్ పార్టీకి 2020 ఎన్నికల్లో 39,95,319 ఓట్లు రాగా, ఈసారి ఎన్నికల్లో ఈ సంఖ్య మరింత పెరిగి 43,74,579 ఓట్లు వచ్చాయి. అంటే ఆర్జేడీకి గతంలో కంటే 18,07,200 ఓట్లు అధికంగా రాగా, కాంగ్రెస్ పార్టీకి 3,79,260 ఓట్లు అధికంగా పోలవడం గమనార్హం. ఒకవేళ విపక్షాలు ఆరోపించినట్లుగా ఎస్.ఐ.ఆర్. ద్వారా ఎన్నికల సంఘం కేంద్రంలోని బీజేపీకి అనుకూలంగా వ్యవహరించినట్లయితే ప్రధాన విపక్ష కూటమి పార్టీలకు ఓట్లు భారీగా తగ్గిపోవాలి కదా అని బీజేపీ అనుకూల వర్గాలు వాదిస్తున్నాయి. అనర్హులైన వారి ఓట్లతో విపక్షాలు గెలువాలనుకోవడం శోచనీయమని వారు విమర్శిస్తున్నారు. అక్రమంగా దేశంలోకి చొర బడడమే నేరమైతే ఎన్నికల ప్రక్రియను అక్రమ ఓటింగుతో ప్రభావితం చేసే అవకాశం కల్పించాలని విపక్షాలు ఆశించడం దారుణమని వారు దుయ్యబడుతున్నారు. అలాగే 2020 ఎన్నికల్లో బీజేపీకి 82,02,067 ఓట్లు రాగా, ఈసారి ఎన్నికల్లో 1,00,81,143 ఓట్లు వచ్చాయి. అంటే బీజేపీకి కూడా 18,79,076 ఓట్లు గతంలో కంటే ఎక్కువగా వచ్చాయి. ఎన్డీయే భాగస్వామ్య పక్షమైన జేడీయూకి 2020 ఎన్నికల్లో 64,85,179 ఓట్లు రాగా, ఈసారి ఎన్నికల్లో 96,67,118 ఓట్లు పడ్డాయి. అంటే 31,81,939 ఓట్లు అధికంగా పోలయ్యాయి. వాస్తవాలు ఇలా ఉండగా ఇప్పటికీ కాంగ్రెస్, ఇండియా కూటమి పార్టీలు ఎస్.ఐ.ఆర్. నిర్వహించి ఈసీ తమకు రావాల్సిన ఓట్లను తొలగించడంతోనే బీజేపీ, ఎన్డీఏ పార్టీలు భారీ విజయాన్ని సాధించాయని విమర్శించడం ప్రజా తీర్పును పరిహసించడం కాక మరేమిటి? వాస్తవానికి ఎన్డీఏ పక్షాలలో ఉన్న ఐక్యత విపక్షాలలో లేకపోవడం ఒక కారణం కాగా తమ మిత్రపక్షాలకు ఓటు బదిలీ జరగకపోవడం మరో కారణంగా చెప్పవచ్చు. అంతేకాకుండా పొత్తు కుదరకపోవడంతో 11 స్థానాల్లో మిత్ర పక్షాలే స్నేహపూర్వక పోటీ అంటూ పోరాడటం, ఇచ్చిన హామీలు ప్రజలు నమ్మకపోవడంతో పాటు ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను

# చరిత్ర మరచిన వీరనారి



ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం అంటే వెంటనే గుర్తుకు వచ్చేది ఝాన్సీ రాణి. 1857వ సంవత్సరం సిపాయిల తిరుగుబాటు ఒక చరిత్ర. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించింది ఝాన్సీ లక్ష్మీబాయి. బ్రిటిష్ పాలనకు లొంగక, వారికి తన రాజ్యం స్వాధీన పరచడానికిససేమిరా ఇష్ట పడక, రాజ్య రక్షణ కోసం జరిగిన యుద్ధంలో ఝాన్సీ వీరోచిత పోరాటం, వీర మరణం గురించి అందరికీ తెలిసిందే. ఈ పోరాటంలో ఝాన్సీ లక్ష్మీబాయికి నమ్మిన బంటుగా, విశ్వాస పాత్రురాలిగా, ఆత్మార్పణం గావించిన ఒక వీరదళిత నారి గురించి చాలా మందికి తెలియదు. ఆమె ఝల్కారీబాయి... ఝల్కారీబాయి గురించి తెలుసుకోక పోవడం చరిత్రకు అన్యాయం జరిగినట్లే భావించాలి. ఉత్తర భారతదేశ రాజ్యమైన ఝాన్సీ అనే రాజ్యానికి రాణి లక్ష్మీ బాయి.1857లో అలజడి రేగడంతో ఝాన్సీ పట్టణం విప్లవ కారులకు నిలయంగా మారింది. లక్ష్మీబాయి స్వచ్ఛంద సైన్యాన్ని సమీకరించడం ద్వారా ఆత్మరక్షణ బలోపేతం చేసింది. మహిళలను కూడా సైన్యంలో చేర్చుకుని వారికి ఆయుధ శిక్షణను ఇవ్వనారం భించింది. ఆమె దగ్గర సైన్యాధ్యక్షు లుగా ఉన్న వారంతా ఆమె యుద్ధం చేస్తున్న కారణానికి మద్దతుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారే. సెప్టెంబరు, అక్టోబరు 1857 లో ఆమె ప్రక్క రాజ్యాలైన దతియా, ఓర్చా రాజ్యాల నుంచి దాడిని విజయవంతంగా ఎదుర్కొన గలిగింది. హిందువులకు ఆవు పవిత్రం, ముస్లింలకు, పంది అసహ్యం. కానీ ఆంగ్లేయులు వాడే తూటాలకు ఆవు కొవ్వును, పంది కొవ్వును వాడేవారు. అది సహించలేని సిపాయిలలో తిరుగుబాటు మొదలయ్యింది. ఇది గ్రహించిన ఆంగ్లేయులు హిందువులను, ముస్లింలను అనేక ఇబ్బందులకు గురిచేసారు. అది సహించలేని సిపాయిలు ఆంగ్లేయులపై తిరుగు బాటు చేయాలని సంకల్పించు కున్నారు. రాజ్యాన్ని ఆంగ్లేయులు ఆక్రమించుకోగా పారిపో యిన ఝాన్సీలక్ష్మీబాయి తాంత్యాతోపే మొదలైన తిరుగుబాటు దార్లతో చేయి కలిపి ఢిల్లీ, కాన్పూరు, ఔధ్ , ఝాన్సీతోపాటు అన్నీ ప్రాంతాలలో ఒకేసారి తిరుగుబాటు చేయాలని నిర్ణయించు కున్నారు. కానీ బ్రిటీష్ వారు పెట్టిన బాధలకు ఓర్వలేని మంగల్ పాండే అనే భారతసిపాయి తిరుగుబాటు చేయడంపై ఆంగ్లేయులు అప్రమత్తమై ఝాన్సీ రాణిని నిర్బంధించి ఝాన్సి రాజ్యాన్ని కైవసం చేసుకున్నారు. ఇది భారత చరిత్రలో మొదటి స్వాతంత్ర్య సంగ్రామం. భారత నారీ క్షేత్రంలో మచ్చుతునక ఝాన్సీ లక్ష్మీబాయి. అయితే ఈ సమరంలో ఝల్కారీబాయి అనే వీరనారి పాత్ర మరువలేనిది. ఝల్కారీబాయి (నవంబరు 22, 1830 %-% 1858) భారతీయ మహిళా సైనికురాలు. 1857 సిపాయి తిరుగుబాటు సందర్భంగా జరిగిన ఝాన్సీ యుద్ధంలో ప్రముఖ పాత్ర పోషించింది. ఆమె ఝాన్సీ లక్ష్మీబాయి సైన్యంలోని మహిళా విభాగంలో సైనికురాలు. భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో సిపాయి తిరుగుబాటుగా, 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం'గా ప్రసిద్ధి గాంచిన 1857-58 నాటి వీరోచిత పోరాట ఘట్టంలో ఝాన్సీరాణి లక్ష్మీబాయికి ప్రతిరూపంగా కీలక భూమికను పోషించిన ఘనత దళిత బహుజన భూమిపుత్రిక ఝల్కారిబాయికే దక్కుతుంది. బుందేల్‌ఖండ్ ప్రాం తంలో ప్రజలు పాడుకునే జానపద బాణీల్లో ఝాన్సీలక్ష్మీబాయి సరసన ఝల్కారిబాయి సాహసాలను పాటల రూపంలో నేటికీ గుర్తు చేసుకోవడం విశేషం. ఝాన్సీ సమీపంలోని భోజ్‌లా గ్రామంలో కోరీ కులానికి చెందిన సదోవర్ సింగ్, జమునాదేవి దంపతులకు నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబంలో 1830 నవంబర్ 22న జన్మించిన ఝల్కారిబాయి వీరనారిగా ఎదిగి, నేడు దళిత బహుజనుల ఆత్మగౌరవ పతాకగా మారింది. చిన్న వయసులోనే తల్లి మరణించడంతో తండ్రి పెంపకంలో గుర్రపుస్వారీ, కత్తిసాము వంటి యుద్ధ విద్యలు నేర్చుకుంది. అడవిలో పశువులను మేపుతున్న ఝల్కారిపై దాడి చేసిన చిరుత పులిని కేవలం చేతికర్రతో చాకచక్యంగా హతమార్చిన ఘటన సంచలనం రేపింది. ఝాన్సీ లక్ష్మీబాయి సైన్యంలో ఆయుధ విభాగంలో పనిచేస్తున్న పూరణ్ సింగ్‌ను వివాహం చేసుకున్న ఝల్కారిబాయి, తదనంతర కాలంలో లక్ష్మీబాయికి సన్నిహితమై సైన్యంలో చేరి 'దుర్గావాహిని' మహిళా సాయుధ దళానికి నాయకత్వం వహించింది. సిపాయి తిరుగుబాటు సందర్భంగా శత్రుసేనలతో జరిగిన యుద్ధంలో ప్రముఖ పాత్రను పోషించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. 1858 ఏప్రిల్ 3న బ్రిటిష్ జనరల్ హగ్ రోజ్ నాయకత్వంలో బ్రిటిష్ సేనలు ఝాన్నీ రాజ్యాన్ని చుట్టు ముట్టాయి. ఆ దాడి నుంచి లక్ష్మీబాయి సురక్షితంగా తప్పిం చుకుని కల్పి ప్రాంతంలో పోరాడు తున్న తిరుగుబాటు నాయకులను కలుసు కోవడానికి అనువుగా, ఝల్కారీబాయి తానే ఝాన్సీ లక్ష్మీబాయి నంటూ కోట ముందు ప్రత్యక్షమై బ్రిటిష్ సేనలను ముప్పుతిప్పలు పెట్టింది. ఆ దాడిలో ఝాన్సీలక్ష్మీబాయి రూపంలో బందీగా పట్టుబడ్డ ఝల్కారిబాయిని గుర్తుపట్టిన బ్రిటిష్ సేనలు, తదనంతర కాలంలో ఆమెను విడిచిపెట్టారా లేదా చంపేశారా అన్నది చెప్పడానికి స్పష్టమైన ఆధారాలు లేవు. 1858 జూన్ 17,లో రెండో రోజు యుద్ధములో రాణి మరణించింది. ఈ ఝల్కారిబాయి సాహసంతో స్ఫూర్తి పొందిన దళిత బహుజన రాజకీయ పార్టీల కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఝల్కారిబాయి జీవితాన్ని, పోరాట ఘట్టాలను నాటకాలు, కథలుగా మలచి ఊరూరా ప్రచారం చేయడం జరిగింది. భారత ప్రభుత్వం, ఆమె జ్ఞాపకార్థం పోస్టల్ స్టాంపును విడుదల చేయడం గమనార్హం.

## తొలితరం వైద్యురాలు రావత్

రుక్మాబాయి రావత్ (నవంబర్ 22, 1864 - సెప్టెంబర్ 25, 1955) బ్రిటీష్ ఇండియాలో తొలి మహిళా వైద్యులలో ఒకరు. కాదంబినీ గంగూలీ, ఆనందీబాయి జోషిలు 1886లో వైద్యశాస్త్రంలో డిగ్రీ పొందిన తొలి భారతీయ మహిళలు కాగా కాదంబినీ గంగూలీ మాత్రం ప్రాక్టీసు చేపట్టింది. తద్వారా రుక్మాబాయి వైద్యవృత్తిని అవలంబించిన రెండవ మహిళగా పేరు పొందింది. చారిత్రాత్మకమైన "ఏజ్ ఆఫ్ కన్సెంట్ చట్టం 1891" ఏర్పడటానికి రుక్మాబాయి ముఖ్యకారణం. రుక్మాబాయి మహారాష్ట్రకు చెందిన ఒక వడ్రంగి కుటుంబంలో జనార్ధన్ పాండురంగ్, జయంతిబాయి దంపతులకు జన్మించింది. రుక్మా బాయికి ఎనిమిదేళ్ల వయసులో తండ్రి మరణించాడు. జయంతి బాయి తన ఆస్తినంతటిని రుక్మాబాయి పేరుమీదకు మార్పించింది. ఆమెకు 11 యేళ్ల వయసులో తల్లి ఆమెను 19 యేళ్ల దాదాజి భికాజీకి ఇచ్చి వివాహం జరిపించింది. జయంతి బాయి డా.సఖారాం అర్జున్ ను వివాహం చేసుకుంది. కానీ రుక్మాబాయి వారితో పాటు జీవిస్తూ ఫ్రీ మిషన్ చర్చ్ లైబ్రరీ పుస్తకాలను చదువుతూ విద్యను గడించింది. రుక్మాబాయి, ఆమె తల్లి ప్రార్థనా సమాజం, ఆర్య మహిళా సమాజం సభలకు వారం వారం హాజరయ్యే వారు. దాదాజి తల్లి మరణించిన తర్వాత అతడు తన మేనమామ వద్ద పెరిగాడు. అక్కడ వాతావరణం కారణంగా దాదాజీ సోమరి పోతుగా, దుర్మార్గుడిగా తయారయ్యాడు. రుక్మాబాయి తన 12వ యేట తన భర్త దాదాజీ వద్దకు వెళ్లడానికి తిరస్కరించింది. ఆమె పెంపుడు తండ్రి డా.సఖారాం అర్జున్ ఆమె నిర్ణయానికి మద్దతుగా నిలిచాడు. దానితో దాదాజీ కోర్టును ఆశ్రయించాడు. పేనీ, గిల్బర్ట్, సయానీ మొదలైన వకీళ్ల ద్వారా రుక్మాబాయి దాదాజీతో కలిసి జీవించక పోవడానికి కల కారణాలను కోర్టుకు తెలిపింది.

# జీరో ఎఫ్ ఐ ఆర్ అంటే




**నవంబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** జీరో ఎఫ్ఐఆర్ అంటే ఏమిటి మరియు దానిని ఎలా దాఖలు చేయాలి ఎఫ్ ఐ ఆర్ లేదా ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ అనేది నేర దర్యాప్తు ప్రక్రియను ప్రారంభించే ముఖ్యమైన పత్రం. ఇది అధికారులకు సాక్ష్యాలను సేకరించడంలో మరియు చట్టపరమైన చర్యలను అనుసరించడంలో సహాయపడుతుంది. జీరో ఎఫ్ఐఆర్ అంటే ఏమిటి జీరో ఎఫ్ఐఆర్ అనేది స్వయంగా ఒక చట్టం కాదు. నేరం జరిగిన ప్రాంతం ఏ పరిధిలోకి వస్తుందో దానితో సంబంధం లేకుండా, బాధితుడు ఏ పోలీస్ స్టేషన్‌లోనైనా పోలీసులకు ఫిర్యాదు చేసే అధికారం ఇచ్చే భావన ఇది. గతంలో, నేరం జరిగిన ప్రాంతంలో అధికార పరిధి ఉన్న పోలీస్ స్టేషన్‌లో మాత్రమే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయగలిగేవారు. అయితే, బాధితులు వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌ను సందర్శించలేకపోయేవారు. ఇలా జరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత ( బి ఎం ఎస్ ఎస్ ) సెక్షన్ 173 ప్రకారం నేరం జరిగిన ప్రాంతం యొక్క అధికార పరిధితో సంబంధం లేకుండా ఏ స్థానిక పోలీస్ స్టేషన్‌లోనైనా నమోదు చేసుకోవచ్చు. మీరు జీరో ఎఫ్ఐఆర్ ఎలా దాఖలు చేయవచ్చు జీరో ఎఫ్ఐఆర్ దాఖలు చేసే ప్రక్రియ సులభం. మీరు అనుసరించాల్సిన దశలు ఇక్కడ ఉన్నాయి: ఏదైనా పోలీస్ స్టేషన్‌కు వెళ్లండి: మీరు మీ ప్రాంతంలో లేదా జిల్లాలో మీకు సౌకర్యంగా ఉన్న ఏ పోలీస్ స్టేషన్‌కైనా వెళ్లవచ్చు. వారి అధికార పరిధి వెలుపల జరిగిన నేరానికి జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలనుకుంటున్నట్లు అధికారులకు చెప్పండి. నిర్దిష్ట సమాచారం ఇవ్వండి: నేరం ఎప్పుడు, ఎక్కడ జరిగింది, ఏమి జరిగింది అనే దానితో సహా దానికి సంబంధించిన అన్ని సంబంధిత సమాచారాన్ని పంచుకోవడానికి సిద్ధంగా ఉండండి. ఇది జీరో ఎఫ్ఐఆర్, తద్వారా పోలీసులు ఫిర్యాదును నమోదు చేసి తగిన అధికార పరిధికి పంపాల్సిన అవసరం ఉందని అర్థం చేసుకుంటారు. ఎఫ్ ఐ ఆర్ నమోదు: మీ ఫిర్యాదును పోలీసులు పోలీస్ స్టేషన్ రికార్డులలో నమోదు చేస్తారు. ఆ స్టేషన్ పరిధిలోకి అధికార పరిధి లేకపోయినా, వారు జీరో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి, నిర్దిష్ట సమయ వ్యవధిలోపు సంబంధిత పోలీస్ స్టేషన్‌కు కేసును పంపాలి. ఎఫ్ ఐ ఆర్ కాపీని పొందండి: ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన తర్వాత, మీరు పోలీస్ స్టేషన్ నుండి ఎఫ్ ఐ ఆర్ కాపీని పొందాలి. చట్టపరమైన ప్రక్రియను అనుసరించడానికి మరియు మీ ఫిర్యాదుకు రుజువుగా ఈ పత్రం చాలా అవసరం. ఫాలో అప్: ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన తర్వాత, పోలీసులు కేసును నేరం జరిగిన ప్రాంతానికి బాధ్యత వహించే స్టేషన్‌కు పంపుతారు.

# గ్రామ స్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యం






క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో – మైదుకూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి శేషారెడ్డి

**దువ్వూరు, నవంబర్ 21( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల పరిధిలోని ఎంపీడీవో సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గుడిపాడు గ్రామంలో 'క్లీన్ గ్రీన్ విలేజ్' కార్యక్రమం నిర్వహించారు. ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు గుడిపాడు గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మైదుకూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి శేషారెడ్డి విచ్చేసారు. స్థానిక అధికారులతో, ప్రజాప్రతినిధులతో కలిసి నియోజకవర్గ ప్రత్యేక అధికారి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల సహకారంతో నెరవేరుతుందని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ,గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు భాగస్వాములు కావాలని, చెత్తను రోడ్లపై, ఆరుబయట పడేయకుండా తడి, పొడి చెత్తను వేర్వేరుగా గ్రీన్ అంబాసిడర్లకు అందించి సహకరించాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డులు పొందేందుకు కృషి చేయాలన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నూరు శాతం పరిశుభ్రతే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం గుడిపాడు గ్రామంలోని ప్రధాన రహదారిలో మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవ రెడ్డి, ఎంపీడీఓ సుబ్బారెడ్డి, ట్రైని ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి, ఈఓపిఆర్డీ హరికృష్ణ, టీడీపీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి, గుడిపాడు సర్పంచ్ మాబు షరీఫ్, ఎంపీటీసీ గోపిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి మరియు వివిధ శాఖల అధికారులు, శానిటేషన్ వర్కర్లు, పంచాయతీ అధికారులు ,స్వయం సహాయక గ్రూపులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

# పరారీ లో వున్న ఇద్దరు ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుల అరెస్ట్

**రూ. పది లక్షల 56వేల నగదు, 3సెల్ ఫోన్ లు, 1 బ్యాగ్ స్వాధీనం**

**బెంగుళూరు లో పీజీ హాస్టల్ నడుపుతూ బెట్టింగ్ లకు పాల్పడుతున్న వైనం**

**రాయల్ బుక్365. కామ్ . ఇన్ వెబ్సైట్ తో లావా దేవీలు నడుపుతూ బెట్టింగ్ భూతాన్ని విస్తరిస్తున్న ముఠా**

**లోతైన విచారణ చేస్తున్నాం, పై ముఠా తో సంబంధాలున్న అందరినీ గుర్తించి అరెస్ట్ చేస్తాం పి భావన , ఎస్ డి పి ఓ , ప్రొద్దుటూరు.**






**నవంబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు పట్టణం యందు క్రికెట్ బెట్టింగ్ ముఠా కార్యకలాపాల గురించి డి.ఎస్.పి పి. భావన ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడమైనది. ఈ క్రమములో భాగంగా బెంగుళూరు కేంద్రముగా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తు, ఆన్లైన్ ట్రేడింగ్ కొరకు తమకు కరెంట్ అకౌంట్లు కావాలని తెలిసిన వారిని నమ్మించి, వారి ద్వారా వివిధ బ్యాంక్ లలో కరెంట్ అకౌంట్లు ఓపెన్ చేయించి, వారి బ్యాంకు ఎకౌంటు బుక్స్ తీసుకొని తద్వారా బెట్టింగ్ నిర్వహిస్తూ వుండి 5-11-2025 వ తేదీన అరెస్ట్ కాబడిన ముఠాలోని 6 మంది సభ్యులు ఇచ్చిన నేర ఒప్పుదల మేరకు ముఠాలో కీలక సభ్యులైన ప్రొద్దుటూర్ మండలం లింగాపురం గ్రామానికి చెందిన ధనికల వీర శంకరయ్య అలియాస్ వీర శంకర్ అలాగే కాసినాయన మండలానికి చెందిన ప్రస్తుతం బెంగలూరు నందు ఉన్న అర్ల చంద్ర యాదవ్ అను వారిపై నిఘా ఉంచడమైనది. సదరు నిఘాలో భాగంగా ఈ రోజు అనగా 21.05.2025 వ తేదీ ముఠాలో కీలక సభ్యులైన ధనికల వీర శంకరయ్య అలియాస్ వీర శంకర్ అలాగే అర్ల చంద్ర యాదవ్ లను యు. సదాశివయ్య, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, ప్రొద్దుటూర్ 2 టౌన్ యు/జి పిఎస్ ప్రొద్దుటూరు టౌన్ నందు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ద్వారా ఆర్జించిన రూ. పది లక్షల 56 వేల నగదు, 3 సెల్ ఫోన్ లు, 1 బ్యాగ్ స్వాధీనం చేసుకోవడమైనది. విచారణలో బెంగుళూరునందు పీజీ నడుపుతున్న ధనికల వీర శంకరయ్య అలియాస్ వీర శంకర్ మరియు అర్ల చంద్ర యాదవ్ లు రాయల్ బుక్365. కామ్ .ఇన్ అను వెబ్ సైట్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ, సదరు వెబ్ సైట్ ద్వారా బెట్టింగ్ లావా దేవీలకొరకు బ్యాంక్ అకౌంట్లు అవసరం అయినందున తాము నిర్వహిస్తున్న అక్రమ బెట్టింగ్ వ్యవహారాన్ని ఈ కేసు నందు ఇంతకు ముందు అరెస్ట్ కాబడిన తమ అనుచరుల ద్వారా బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయించుకొని వారికి కమిషన్లు ఇస్తూ వారి ద్వారా విస్తృతముగా ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తేలినది. ప్రస్తుతానికి బ్యాంకుల ద్వారా తెలిసిన సమాచారం మేరకు పై బెట్టింగ్ కు సంబంధించిన అనుమానాస్పద లావా దేవిలు జరిపిన అన్నీ అకౌంట్లను ఫ్రీజ్ చేయమని ఆయా బ్యాంకులను కోరడమైనది. పై క్రికెట్ బెట్టింగ్ ముఠాల కార్యకలాపాలను గుర్తించి వారిని పట్టుకొని చట్టం ముందు నిలబెట్టుటలో ప్రతిభ కనపర్చిన యు. సదాశివయ్య, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, ప్రొద్దుటూర్ 2 టౌన్ యు/జి పిఎస్ అలాగే వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించి వారికి తగు రివార్డుల కొరకు సిఫార్సు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అరెస్టు కాబడిన వ్యక్తుల వివరాలు :1. ధనికల వీర శంకరయ్య అలియాస్ వీరశంకర్, లింగాపురం గ్రామం, ప్రొద్దుటూరు మండలం 2. అర్ల చంద్ర యాదవ్, నాయునిపల్లి గ్రామం, కాశీనాయన మండలం,కడప జిల్లా, ప్రస్తుతం మున్నేకోలాల్, మార్తహళ్ళి, బెంగళూరు సిటీ, కర్ణాటక రాష్ట్రం.

## సీఎఆర్ నిధులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు




**నవంబర్ 21 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** పామాయిల్ కంపెనీల సహకారంతో గిరిజనుల అభ్యున్నతికి కృషి బ్రహ్మదేవం వద్ద కంపెనీ ఆధ్వర్యంలో ఆస్పత్రి నిర్మాణానికి సన్నాహాలు ముత్తుకూరు మండలం వల్లూరు పంచాయతీ పరిధిలో పర్యటించిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎస్టీ కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి సమస్యలపై ఆరా తీసిన సోమిరెడ్డి వల్లూరు ఎస్టీ కాలనీలో 27 కుటుంబాలను కార్గిల్ కంపెనీ దత్తత తీసుకోవడం ఆనందదాయకం. మొదటి విడతలో వాటర్ ప్లాంటును ఏర్పాటు చేయడంతో పాటు కాలనీ లెవలింగ్, హెల్త్ సెంటర్ తదితర పనులను కార్గిల్ కంపెనీ చేస్తోంది. బుంగే కంపెనీ సెహగల్ ఫౌండేషన్ ద్వారా రైతులకు ఉపయోగపడేలా పలు సేవా కార్యక్రమాలు చేపట్టింది. వల్లూరు, కోడెలమిట్ట, మల్లూరు, ఈపూరుల్లో రైతు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రసాయన ఎరువులు తగ్గించి సూక్ష్మ పోషకాలను ఉపయోగించి వరి పంటలో దిగుబడి పెంచడంపై అవగాహన కల్పిస్తున్నారు. పీఓపీ(ప్యాకేజ్ ఆఫ్ ప్రాక్టీసెస్)లో భాగంగా 20 మందికి రూ.54 వేలు వెచ్చించి కిట్లు పంపిణీ చేశారు. టెక్నాలజీ డెమానుస్ట్రేషన్ లో భాగంగా 11 మందికి రూ.1.54 లక్షలు ఖర్చు చేశారు. ఒక్కో స్ప్రింక్లర్ రూ.24 వేలు వెచ్చించి ఏడుగురు రైతులకు ఏడు అందించారు. బ్రహ్మదేవం హైస్కూలులో రూ.35 లక్షలతో అదనపు గది, కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్నారు. బ్రహ్మదేవం పరిధిలో హాస్పిటల్ నిర్మాణానికి 1.80 సెంట్లు కేటాయిస్తున్నాం. కంపెనీ హాస్పిటల్ నిర్మించేందుకు ముందుకొచ్చింది. ప్రభుత్వ నిధులకు తోడు సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోరందుకుంటున్నాయి. ప్రధానంగా రైతులు, గిరిజనులు, దళితులు, నిరుపేదల శ్రేయస్సు కోసం కష్టపడుతున్నాం. మా శక్తి మేర సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నాం. అదానీ కృష్ణపట్నం పోర్టు, కంపెనీతో పాటు పామాయిల్ కంపెనీలు కూడా పూర్తి సహకారం అందిస్తున్నాయి.

## సాంకేతిక విద్యతో ఉపాధి అవకాశాలు మెండు

**ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ**





**పోడూరు, నవంబర్ 21,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** సాంకేతిక విద్యతో ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఆవరణలో కళాశాల స్నాతకోత్సవం వేడుకగా జరిగింది . ఈ సందర్భంగా 2023-25 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ గురువారం పంపిణీ చేశారు. భవిష్యత్తులో ఐటిఐలను సాంకేతిక పరంగా మరింత అభివృద్ధి చేసి విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తామని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా కళాశాలలో మగ్గం వర్క్ లో శిక్షణ పొందుతున్న మహిళలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఐ వి సత్యనారాయణ రాజు, ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, తహసిల్దార్ జి కనకరాజు, ఎంపీడీవో కృష్ణమోహన్ రామేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు నెక్కంటి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం



**నవంబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆజ్ఞ మేరకు నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి మంగళ వారం,శుక్రవారం, ఆదివారం రోజున శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి గుడి చుట్టూ ఊరేగింపుగా రథోత్సవంను దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి అన్నారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా శుక్రవారం ఉభయ దాతలైన పూజ శివయ్య యాదవ్ ధర్మపత్ని ఉమా వారి కుటుంబసభ్యుల భక్తులు మధ్య రథోత్సవంను నిర్వహించాము,ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమం లో పవన్ పూజారి, పూజారి మిథున్,సిబ్బంది గురుప్రసాద్, చిన్న సుబ్బారాయుడు,భక్తులు తది తరులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో శానిటేషన్ వర్కర్లకు రేడియం జాకెట్లు



**నవంబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మైదుకూరు మున్సిపాలిటీలో 61 మంది శానిటేషన్ వర్కర్లకు రేడియం జాకెట్ (డ్రెస్సు) అందజేసిన మున్సిపాలిటీ అధికారులు. నేడు శానిటేషన్ వర్కర్లు రేడియం జాకెట్లు ధరించి విధులకు హాజరు. గతంలో శానిటేషన్ వర్కర్లు సాధారణ డ్రస్సులో విధులకు హాజరు అయ్యేవారు. వారు మున్సిపాలిటీ వర్కర్ల లేక చెత్త ఏరుకునే మనుషుల అని ప్రజలు గుర్తించడం వీలు అయ్యేది కాదు. అదేవిధంగా డ్రెస్ ను ధరించడం ద్వారా ప్రజలు తమ సమస్యను వర్కర్ల ద్వారా అధికారులకు చేరవేసే అవకాశం ఉంటుంది. వర్కర్లు తెల్లవారుజామున విధులలో నిమగ్నం అయిన సందర్భంలో వాహనాలకు సాధారణ డ్రెస్ కనబడదు. రేడియం జాకెట్లు ధరించడం వల్ల వాహనదారులు గుర్తించడం జరుగుతుంది తద్వారా ప్రమాదాల బారినపడరు. మైదుకూరు మున్సిపాలిటీలోని శానిటేషన్ వర్కర్లు అందరికీ ఒకరికి రెండు జతల చొప్పున రేడియం జాకెట్లను అందించారు. రేడియం జాకెట్లను ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కి మున్సిపాలిటీ అధికారులకు శానిటేషన్ వర్కర్లు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆత్మవిశ్వాసం పెంపు,వ్యక్తిత్వ వికాసంపై ఎస్ కె.పి కళాశాల విద్యార్థులకు అవగాహన




గుంతకల్లు నవంబర్ 21 (ప్రజా జ్యోతి): స్థానిక ఎస్.కె.పి ప్రభుత్వ డిగ్రీ (స్వయం ప్రతిపత్తి) కళాశాల పీఎం-ఉషా నిధులతో నిర్వహి స్తున్న సాఫ్ట్ కంపోనెంట్ కార్యక్ర మాలలో భాగంగా "స్వీయ గౌరవం మరియు ఆత్మవిశ్వాస నిర్మాణం" పై అవగాహన కార్యక్రమం శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన రిటైర్డ్ స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ డి.గోవిందరాజులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపు, వ్యక్తిత్వ వికాసం, సానుకూల దృక్పథం, లక్ష్యాల సాధన కోసం అవసర మైన నైపుణ్యాల ప్రాధాన్యతపై ఆసక్తికరంగా వివరించారు. స్వీయ అభివృద్ధి కోసం ప్రతి రోజూ చిన్న చిన్న అలవాట్లు పెంపొందించుకోవాలని, క్రమ శిక్షణ మరియు పట్టుదల వ్యక్తి జీవితాన్ని మార్చగలవని ఆయన పేర్కొన్నారు. విద్యార్థు లు ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. లక్ష్మయ్య విద్యార్థులు సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ పీఎం- ఉష కోఆర్డినేటర్ ఏ. రవిశంకర్ శర్మ, డబ్ల్యూ ఈ సి కోఆర్డినేటర్ బి.వాణిశ్రీ, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ బి.జమీలా బీబీ, కార్యక్రమాన్ని సమన్వ యం చేశారు. విద్యార్థులు ఈ అవగాహన కార్యక్రమంలో చురుకుగా పాల్గొని,తమ అభిప్రాయాలను పంచుకు న్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్ ఏ అల్తాఫ్, ఎం నారాయణ,కే రాజశేఖర్, జహరుల్ల, డా.పావని, దేవి చైతన్య, వనజమ్మ, బి.శివప్రసా ద్, మరియు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నంద్యాల విజయ డైరీ పై తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేసిన మంత్రి నారా లోకేష్



**ఆళ్లగడ్డ నవంబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్** నంద్యాల విజయ డైరీ లో చైర్మన్ మరియు డైరెక్టర్లు చేస్తున్న అవినీతి అక్రమాలను శుక్రవారం నాడు విజయవాడలో మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి విజయ డైరీ అక్రమాలను ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలిపారు. మిల్క్ పాల ప్యాకెట్ పై ప్రజలపై భారం మోపి సంవత్సరానికి 7 కోట్లు పాల ప్యాకెట్లపై సంపాదిస్తున్నారని, గత కొద్దిరోజుల కిందట విజయ డైరీ ని స్థాపించిన ఎన్టీ రామారావు గారి శిలాఫలకాన్ని కాల్వలో పడేయడంతో మేము అక్కడికి వెళ్లి అధికారులతో కొట్లాడి మళ్లీ శిలాఫలకాన్ని అక్కడ పెట్టించడం జరిగిందని తెలియజేసారు. విజయ డైరీ కి సంబంధించి 35 ఎకరాల భూమి ఉందని ఆ భూమిని వైసిపి చైర్మన్ గత వైసిపి హయాంలో వారిపై ఆన్లైన్ చేపించుకోవడం జరిగిందని దాదాపు 350 కోట్ల రూపాయలు విలువచేసే భూమి, ఇప్పుడు ఈ భూమిని ప్రభుత్వానికి చేరేలాగా చర్యలు తీసుకోవాలని, గతంలో ఈ విషయంపై సీఎం గారి దృష్టికి కూడా తీసుకొని వెళ్లడం జరిగిందని ఆళ్లగడ్డ టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలియజేయడం జరిగింది.

## మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ నవంబర్ 21ప్రజా జ్యోతి న్యూస్** ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మరియు టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఆళ్లగడ్డ లోని శిల్పాలను ప్రమోట్ చేసేందుకు ప్లానింగ్ చేయడం జరిగింది . అలాగే ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన కాంపౌండ్ వాల్స్ మరియు విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల గురించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు రెప్రజెంటేషన్ ను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఇవ్వడం జరిగిందిద

## గ్రామ స్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యం

క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమంలో - మైదుకూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి శేషారెడ్డి






**దువ్వూరు, నవంబర్ 21( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల పరిధిలోని ఎంపీడీవో సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గుడిపాడు గ్రామంలో 'క్లీన్ గ్రీన్ విలేజ్' శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు గుడిపాడు గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మైదుకూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి శేషారెడ్డి విచ్చేసారు. స్థానిక అధికారులతో, ప్రజాప్రతినిధులతో కలిసి నియోజకవర్గ ప్రత్యేక అధికారి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ ప్రజల సహకారంతో నెరవేరుతుందని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు భాగస్వాములు కావాలని, చెత్తను రోడ్లపై, ఆరుబయట పడేయకుండా తడి, పొడి చెత్తను వేర్వేరుగా గ్రీన్ అంబాసిడర్లకు అందించి సహకరించాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డులు పొందేందుకు కృషి చేయాలన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నూరు శాతం పరిశుభ్రతే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం గుడిపాడు గ్రామంలోని ప్రధాన రహదారిలో మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవ రెడ్డి, ఎంపీడీఓ సుబ్బారెడ్డి, ట్రైని ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి, ఈఓపిఆర్డీ హరికృష్ణ, టీడీపీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి, గుడిపాడు సర్పంచ్ మాబు షరీఫ్, ఎంపీటీసీ గోపిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఏఎస్ఐ నాగభూషణం మరియు వివిధ శాఖల అధికారులు, శానిటేషన్ వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు, స్వయం సహాయక గ్రూపులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఎంప్లాయిస్ గ్రీవెన్స్ డే




**నవంబర్ 21 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** ను జిల్లా కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 22 మంది ఉద్యోగస్తులు వారి వారి సమస్యలకు సంబంధించిన అర్జీలను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మరియు జాయింట్ కలెక్టర్ ఎం. వెంకటేశ్వర్లుకు అందజేశారు. ప్రతి ఉద్యోగస్తునితో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వారితో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగస్తులు కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా నవీకరణ పారదర్శకంగా నిరంతరంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు.



**నవంబర్ 21 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) :** శుక్రవారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2002 నుంచి 2005 మధ్యలో నమోదైన ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ కూడా చేపట్టినట్లు చెప్పారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6 లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఫారం 6 లను సంపూర్ణంగా పూర్తిచేసే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు నూతన ఓటర్లకు అవగాహన కలిగించాలన్నారు. ఫారం 7, 8 పై ప్రత్యేక దృష్టి పెట్టి నమోదు చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం ప్రధాన లక్ష్యమన్న కలెక్టర్, ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా ఓటరు జాబితా నవీకరణ ప్రక్రియ చేపడుతున్నట్లు చెప్పారు. ఇందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. త్వరలోనే రాజకీయ పార్టీల ప్రతినిధులకు శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ విజయ్ కుమార్, టిడిపి - రసూల్, బిజెపి - శ్రీనివాస్, వై ఎస్ ఆర్ సి పి - వెంకట శేషయ్య, బీఎస్పీ - శ్రీరామ్, కాంగ్రెస్ - బాలసుధాకర్, తదితరులు హాజరయ్యారు.

## వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కు దరఖాస్తుల ఆహ్వానం

**2026 - 2027 సంవత్సరాలకు అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ**

**జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ హిమాన్షు శుక్ల**

**నెల్లూరు, నవంబర్ 21 :** జిల్లా స్థాయిలో పనిచేస్తున్న పాత్రికేయులకు రెండు సంవత్సరాల (2026 -2027) కాలపరిమితికి సమాచార, పౌర సంబంధాల శాఖ జారీ చేసే నూతన అక్రిడిటేషన్ లకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ హిమాన్షు శుక్ల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026-2027 రెండు సంవత్సరాలకు జారీ చేసే అక్రిడిటేషన్స్ కు నిబంధనల మేర అర్హత కలిగిన పాత్రికేయులు ఆన్ లైన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ ఏడాది నవంబర్ 30 నాటికి ముగుస్తున్నందున నూతన అక్రిడిటేషన్స్ జారీ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. స్థానిక పత్రికలు, పిరియడికల్స్ మరియు కేబుల్ ఛానల్స్ సంస్థల వివరాలు పోర్టల్ లో పొందుపరచిన అనంతరమే దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం జిల్లా నుండి ప్రచురితం అవుతున్న దినపత్రికలు, పీరియాడికల్స్ మరియు కేబుల్ ఛానల్స్ సంస్థలకు సంబంధించి వివరాలు పోర్టల్ లో పొందుపరచిన అనంతరమే దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం అవుతున్నందున, ఆయా దినపత్రికలు, పీరియాడికల్స్, కేబుల్ టీవీ యాజమాన్యాలు సంబంధిత పత్రాల డాక్యుమెంట్లను పెన్ డ్రైవ్ లో పొందుపరిచి మరియు ఒక సెట్ జిరాక్స్ కాపీలను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, కలెక్టరేట్ కాంపౌండ్, నెల్లూరు వారి కార్యాలయంలో అందజేయవలసినదిగా మీడియా సంస్థల యాజమాన్యాలను కోరడమైనది. అనంతరం మాత్రమే పాత్రికేయులు ఆన్ లైన్ వెబ్ సైట్ లో సూచించిన విధంగా సంబంధిత పూర్తి వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. స్థానిక మీడియా సంస్థలు ఈ క్రింద తెలియపరచిన డాక్యుమెంట్లు అందజేయవలెను 1. దినపత్రికలు /పత్రికలకు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్. 2. దినపత్రికలు/పత్రికలకు ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (మునుపటి రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్‌పేపర్స్ ఫర్ ఇండియా) ఎంప్యానెల్డ్ సర్టిఫికేట్. 3. సంస్థ యొక్క పాన్ కార్డ్ మరియు గత 2 సంవత్సరాల ఐటీ రిటర్న్లు (న్యూస్ ఏజెన్సీస్) యొక్క ఫోటో కాపీ. 4. కి సమర్పించిన వార్షిక రిటర్న్‌ల తాజా కాపీ ( దినపత్రికలు మరియు పీరియాడికల్స్ )5. ముద్రించిన మరియు అమ్ముడైన కాపీల ప్రచురణకర్త సర్టిఫికేట్ (దినపత్రికలు, పీరియాడికల్స్) 6. కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్ రెగ్యులేషన్ చట్టం 1995 కింద రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (కేబుల్ ఛానెల్‌ల కోసం)/. ఫైబర్‌నెట్ నుండి అధికార లేఖ. 7. షాపులు మరియు స్థాపనల చట్టం/ కంపెనీల చట్టం కింద రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (న్యూస్ ఏజెన్సీస్) పై డాక్యుమెంట్లను అందచేస్తూ, అర్హత కలిగిన జర్నలిస్టులు త్వరితగతిన దరఖాస్తు చేసుకోగలరని కోరడమైనది

## వార్డెన్లు భాధ్యతగా పనిచేయాలి..

**డి డి. కుషబు కొఠారి.**





**అనంతపురం. నవంబర్ 21(ప్రజాజ్యోతి ప్రతినిధి )** అన్ని డిపార్ట్మెంట్ ల వార్డెన్లు ఖచ్చితంగా పూర్తి భాద్యత గా పనిచేయాలని పదవ తరగతిలో విద్యార్థులందరు 100% ఉతిర్ణత సాధించాలని బి సి సంక్షేమ శాఖ జిల్లా అధికారి కొఠారి తెలిపారు. .అనంతపురము జిల్లా బీసీ స్టడీ సర్కిల్‌లో, బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి ఖుష్బూ కోఠారి ఆధ్వర్యంలో సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు మరియు వసతి గృహ సంక్షేమ అధికారులతో ( సమీక్షా సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో మాట్లాడిన డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి ఖుష్బూ కోఠారి , వసతి గృహాల నిర్వహణలో పారదర్శకత, బాధ్యత, మరియు సమర్థత అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని సంక్షేమ శాఖల అన్ని శాఖల సమన్వయపూర్వక నిర్వహణ కోసం రూపొందించిన ప్రత్యేక యాప్ హాట్స్ లో వసతి గృహాలకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని సూచించారు. అలాగే, యాప్‌లో అప్లోడ్ చేస్తున్న ఫోటోలు మరియు సమాచారం కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ - ద్వారా పరిశీలించబడతాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, అన్ని వసతి గృహ సంక్షేమ అధికారులు తమ విధులను పూర్తి బాధ్యతతో, నిజాయితీతో, నిబద్ధతతో నిర్వర్తించాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం, ఆహార నాణ్యత, హాస్టల్ మెయింటెనెన్స్, పారిశుధ్యం మరియు రికార్డు నిర్వహణ వంటి అంశాలలో నిర్లక్ష్యం చోటు చేసుకోరాదని ఆమె అన్నారు. అదనంగా, హాస్టళ్ల యొక్క పెర్ఫార్మన్స్ అప్రైసల్ వ్యవస్థపై స్పష్టమైన అవగాహన కల్పించారు. తరువాత, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నందున, మద్యాహ్న సమయంలో సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లు మరియు హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో కూడా ఇదే అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

## మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ




**నవంబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరు పట్టణంలోని అనిబిసెంట్ మిన్సిపల్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ వచ్చిన వాకర్స్ తో సంతకాల సేకరణ చేపట్టిన వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పలువురు మహిళా కౌన్సిలర్లు, నాయకులు, మహిళా విభాగం నాయకురాలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవజాత శిశు సంరక్షణ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం




**గుంతకల్లు నవంబర్ 21 (ప్రజా జ్యోతి):** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ప్రత్యేక నవజాత శిశువు సంరక్షణ సెంటర్‌ను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆర్డీవో శ్రీనివాసులు, ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార యాదవ్ ఇప్పుడే పుట్టిన పిల్లలకు తల్లి ఆరోగ్యంతోపాటు పసికందు ప్రాణాలు నిలబెట్టేందుకు ఈ నవజాత శిశు సంరక్షణ కోసం కేంద్రాలను ప్రారంభించామని, నవజాతి శిశు మరణాలు రేటు తగ్గించడానికి వైద్యులు కృషి చేయాలని వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు ,ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నా రు.

## శ్రీ అన్నపూర్ణేశ్వరి వృద్ధ శరణాలయం ప్రారంభం



**నవంబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మరియు చుట్టుప్రక్కల ప్రాంతాలలో వున్న వృద్ధ బ్రాహ్మణుల సౌకర్యార్థం అన్ని వసతులు, అత్యంత ప్రేమాప్యాయతలతో సనాతన సాంప్రదాయ ఆచార వ్యవహారాలతో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘం, ప్రొద్దుటూరు వారి సౌజన్యంతో శ్రీ అన్నపూర్ణేశ్వరి వృద్ధ శరణాలయం ను స్థానిక టీచర్స్ కాలనీ యందు బ్రాహ్మణ బంధువులందరి సమక్షంలో దండపాణి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత శ్రీ కామరాజు దండపాణి గారిచే ప్రారభింపబడిన యీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘం, ప్రొద్దుటూరు శాఖ అధ్యక్షుడు జీవకళ ధనుంజయశర్మ, కోశాధికారి తాటిపాటి రామగోపాలశర్మ, కార్యదర్శి మైదుకూరు సూర్యప్రకాష్, మధురభారతం శ్రీ హరి కిషోర్ శర్మ, అయ్యలరాజు సదాశివరావు, టి. బాలసూర్యారావు, నాగేశ్వరరావు, యమ్మనూరు రామచంద్రశర్మ, మైత్రేయ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బ్రహ్మంగారి మఠం లో ఘనంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ జన్మదిన వేడుకలు



**నవంబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ 61వ పుట్టినరోజు సందర్భంగా బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కూడలిలో శుక్రవారం మండల టిడిపి అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి సలహాలతో తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు కానాల మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ చేయడం జరిగింది. వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి గుడికెళ్లి ఎమ్మెల్యే పేరు మీద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు ఎస్ఆర్ శ్రీనివాసుల రెడ్డి, పూజ శివ యాదవ్, గంగరాజు, మేకల సుధాకర్, బోలా శ్రీను, చెవుల వెంకటేశ్వర్లు మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దువ్వూరులో ఘనంగా ఎమ్మెల్యే పుట్టా జన్మదిన వేడుకలు



**దువ్వూరు,నవంబర్ 21( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలి వద్ద శుక్రవారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు, పొలిమేర రవీంద్రారెడ్డి, కెసి కెనాల్ చైర్మన్ కోనేటి హరి, కమ్ముభాయ్ గారి హుస్సేన్ సా, అందె శ్రీను, పెంచికలపాటి వెంకటసుబ్బయ్య, తాహర్ హుస్సేన్, ఏకోపల్లె గౌస్, శెట్టి నాగరాజు మరియు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు..




**నవంబర్ 21 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) :**కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల పై పగబట్టినట్టు వున్నాడు. వ్యవసాయం అన్నా,రైతులు అన్నా అంటరానివారి లా చూస్తున్నారు. పత్తి,వేరు సెనగ,మొక్క జొన్న రైతులకు గిట్టుబాటు ధరలు లేకుండా నష్ట పోతున్నారు. వ్యవసాయం దండగ అని గతంలో చంద్రబాబు చెప్పాడు అదే విధంగా ఇప్పుడు వ్యవహరిస్తున్నాడు. రాష్ట్రం లో ఏ పంటకు గిట్టుబాటు ధర లభించే పరిస్థితులు లేవు. ఓ వైపు వర్షాలు,అప్పులు,గిట్టు బాటు ధరలు లేక ఆంధ్ర ప్రదేశ్ లో రైతులు తీవ్ర నష్టాల్లో ఉన్నారు. గత ప్రభుత్వం లో జగన్మోహన్ రెడ్డి రైతుల కోసం ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చాడు. గతం లో రైతు భరోసా పేరుతో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పథకం పేరు మార్చి అన్నదాత సుఖీభవ పేరుతో ఆకుపచ్చ కండువా వేడుకోవడం. రైతులకు జూన్ నెలలో నే అన్నదాత సుఖీభవ పేరుతో సంవత్సరానికి 20 వేలు చొప్పున రెండు సంవత్సరాలకు 40 వేలు ఇవ్వాలి కానీ 5 వేలు చొప్పున రెండేళ్లకు 10 వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. రైతులకు మిగిలిన డబ్బులు ఇవ్వాలి అనేది మా డిమాండ్. రాష్ట్రం లో అర్హులైన 7లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ ఎగ్గొటారు. గత ప్రభుత్వం లో భూమిలో అనుభవం ఉన్న రైతులకు అందరిక రైతు భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వం లో రైతుల కోసం రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనం నుండి ఎరువులు దాకా పంట కూడా కొనేవారు,కానీ రైతు భరోసా కేంద్రాలను నాశనం చేశారు. రైతులు దీన స్థితిలో ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తుఫాను నష్టాలు ను ప్రభుత్వం మొదట 54 వేల పైన ఎకరాలు నష్టం అని చెప్పి చివరికి 4 వేల ఎకరాలు తీసుకు వచ్చింది అంటే పరిస్థితి అర్థం అవుతుంది. నిబంధనలు తో రైతులకు కష్టాలు, దళారులకు ధారా దత్తం చేసే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుంది. అరటి కిలో రూపాయి టన్ను వేయి రూపాయలు అని ప్రభుత్వం అనుకూల పత్రికలోనే రాస్తున్నారు అంటే పరిస్తితి అర్థం అవుతుంది. వ్యవసాయ శాఖా మంత్రి తో సహా రాష్ట్రం లో ఏ మంత్రి పేరు కూడా ప్రజలకు గుర్తు రావడం లేదు. వేరుశనగ,శనగ రైతులు కూడా రాష్ట్రం లో తీవ్ర నష్టాల్లో ఉన్నారు. కూటమి ప్రభుత్వం కు అనుకూలంగా కొన్ని పత్రికలు ఫేక్ వార్తలు రాస్తుంటే రాష్ట్రం లో ఫేక్ ప్రభుత్వం నడుస్తుంది. గత ప్రభుత్వం లో రైతుల కోసం యాప్ ఏర్పాటు చేసి అన్నిసమస్యలు తీర్చారు ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ యాప్ ను కొనసాగించాలి. గత ప్రభుత్వంలో ఇచ్చిన విధంగా పంట నష్టాలు వస్తే ఆ సీజన్ ముగిసే లోపల పంట నష్టం చెల్లించాలి. రైతులు నకిలీ విత్తనాలు తో నష్ట పోతున్నారు,యూరియా దొరక్క రైతులు అల్లాడి పోతున్నారు, గిట్టుబాటు ధరలు లేకుండా అల్లాడి పోతున్నారు. వైసీపీ ప్రభుత్వం లో రైతులకు నేరుగా 1 లక్షా 84 వేల కోట్ల రూపాయలకు పైగా అందించాం,కూటమి ప్రభుత్వం 18 నెలల కాలం లో ఎంత సహాయం చేశారో ఆత్మ పరిశీలన చేసుకోవాలి. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రం లో ఎంతో మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు, ఇది రాజకీయ విమర్శ కాదు రైతులు పడుతున్న బాధలు మాత్రమే చెప్తున్నాం. చంద్రబాబు వరదలు వస్తె ప్రత్యేక విమానంలో షికారులు మాని క్షేత్ర స్థాయిలో రైతులును ఆదుకోవాలని వైసిపి పార్టీ డిమాండ్ చేస్తుంది. సిబిఐ కోర్టుకు వెళ్లేందుకు జగన్ హైదరాబాదు వెళ్లారు,అక్కడ జగన్ అభిమానులు భారీగా వెళ్లారు,ఆ విషయం మీద పచ్చ మీడియా నిన్నటి నుండి పెద్ద చర్చలు నడుపుతుంది. స్థానికంగా జగన్ పర్యటనలకు ఆంక్షలు పెడుతున్నారు,కానీ హైదరాబాద్ లో జగన్ అభిమానులు భారీగా వస్తే కూటమి నేతలకు కడుపుమంట ఎందుకు. చంద్రబాబును 100 జన్మలు ఎత్తినా జనాలు రారు,కానీ జగన్ చూస్తే అభిమానులు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారు. ఓ వైపు ముఖ్యంత్రి చంద్రబాబు నాయుడు,మరో వైపు పవన్ కళ్యాణ్,ఇంకో వైపు లోకేష్ ప్రత్యేక విమానాల్లో, హెలికాప్టర్ లో తిరుగుతూ ప్రభుత్వ సొమ్మును మంచినీళ్ళు లా ఖర్చు పెడుతున్నారు, పార్టీ వారి పై సోషల్ మీడియా లో పోస్టులు పెడుతున్నారని ప్రభుత్వం చేస్తున్న తప్పులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం గ్రాఫ్ పడిపోయింది,రాష్ట్రం లో పోలీసుల పనితీరు అట్టడుగుకు పడిపోయింది. అక్రమ కేసులతో ఇప్పటికే జోగి రమేష్,వల్లభనేని వంశీ తదితరులను అరెస్ట్ చేశారు. తెలుగుదేశం పార్టీ స్థాపించేటప్పుడు కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా పెడుతున్నారని చెప్పాడు కానీ చంద్రబాబు కాంగ్రెస్ పార్టీ తో జతకట్టి జగన్ పై అక్రమ కేసులు పెట్టించారు. చంద్రబాబు ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజలు ఆశీర్వాదాలు తో జగన్ 2029 మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారు.

# మత్స్యకారుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషి

సబ్సిడీపై పెద్దసంఖ్యలో పథకాలు

అవగాహన పెంచుకుని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలి

నేలటూరు జెట్టీని పూర్తి చేసే బాధ్యత నాది

నెల్లూరు టౌన్ హాల్ లో ప్రపంచ మత్స్య దినోత్సవం కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

శాసనమండలి సభ్యులు బీద రవిచంద్రయాదవ్, ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, ఏపీ ఆక్వా అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి, ఏపీ ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ డాక్టర్. జెడ్.శివప్రసాద్, ఆప్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు పోలిశెట్టి తదితరులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న సోమిరెడ్డి





**నవంబర్ 21 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి :** వైసీపీ హయాంలో నవరత్నాలు తప్ప మిగిలిన అన్ని అంశాలను విస్మరించారు. కీలకమైన శాఖలను, ప్రాజెక్టులను మూలనపడేశారు. మత్స్యకారుల సంక్షేమాన్ని సైతం విస్మరించారు. .కేంద్ర ప్రభుత్వ లింకేజీ పథకాలను కూడా మూలనపెట్టేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమం రెండింటిపై దృష్టి పెట్టి ముందుకు సాగుతున్నారు. పులికాట్ సరస్సు అభివృద్ధికి రూ.92 కోట్లు మంజూరు చేశారు. వేట విరామ భృతిని గత ప్రభుత్వం రూ.10 వేలు ఇస్తే, కూటమి ప్రభుత్వం రూ.20 వేలు చొప్పున అందిస్తోంది. ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే ఇచ్చే పరిహారాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. మత్స్యకారుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయి. వలలు, బోట్లు, చేపల రవాణా, విక్రయం, నిల్వ సౌకర్యాలు, చేపల ఉత్పత్తి, హేచరీలు తదితర అంశాల్లో భారీగా సబ్సిడీ అందిస్తున్నాయి. ఆయా కార్యక్రమాలు, పథకాలపై అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉంది. రూ1.20 కోట్ల విలువైన పెద్ద బోట్లను 40 శాతం, 60 శాతం సబ్సిడీపై అందిస్తున్నారు. రుణాల మంజూరును సరళతరం చేయడంతో పాటు అర్బన్ ప్రాపర్టీ చూపాలనే అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లి మత్స్యకారులకు అండగా నిలుస్తాం. గతంలో మత్స్యకారులు, ఆక్వా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆక్వా విద్యుత్ చార్జీలను యూనిట్ రూ.2కి చంద్రబాబు నాయుడు తగ్గించారు. వైసీపీ హయాంలో యూనిట్ రూ.1.50కి తగ్గిస్తున్నామని చెప్పి జోన్, నాన్ జోన్ పేరుతో రూ.5 నుంచి రూ.6 వరకు వసూలు చేస్తున్నారు. ముత్తుకూరు మండలం నేలటూరులో పిషింగ్ జెట్టీ నిర్మాణం జరుగుతోంది. అదానీ కృష్ణపట్నం పోర్టు రూ.17 కోట్లు ఖర్చు పెట్టి ఒక దశ పనులు పూర్తి చేసింది. మరో రూ.17 కోట్ల విలువైన పనులకు ఏపీ మారిటైం బోర్డు నిధులు మంజూరు చేయాల్సివుంది. త్వరలోనే మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యను జెట్టీ పరిశీలనకు తీసుకురాబోతున్నాం. నేలటూరు జెట్టీని పూర్తి చేసే బాధ్యత మాది. క్లైమేట్ రెసిడెంట్ కోస్టల్ ఫిషర్ మెన్ విలేజ్ పథకం కింద తోటపల్లి గూడూరు మండలం ఈదూరు పట్టపుపాళెంలో రూ.2 కోట్లతో భవనాలు, చేపల ప్రాసెసింగ్ ఏర్పాట్లు కల్పించబోతున్నారు. మత్స్యకారుల ప్రధాన సమస్యల పరిష్కారం కోసం జిల్లా ప్రజాప్రతినిధులందరం సీఎం దగ్గరకు వెళతాం...ఆయనకు వివరించి సమస్యలను పరిష్కరించుకుంటాం.

# అహోబిలంలో భద్రత బలోపేతం - సంయుక్త సమీక్ష కార్యక్రమం



**ఆళ్లగడ్డ నవంబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్** శుక్రవారం నాడు అహోబిలంలో ఆళ్ళగడ్డ డీఎస్పీ కె. ప్రమోద్ పర్యవేక్షణలో పోలీసు శాఖ, అటవీ శాఖ, అహోబిలం దేవాలయం నిర్వహణ సిబ్బంది కలిసి ఒక సమగ్ర భద్రతా సమావేశం నిర్వహించారు. భక్తుల భద్రత, దేవాలయ భద్రతను మరింత బలోపేతం చేయడం ఈ సమావేశం ప్రధాన లక్ష్యమని సమీక్షలో భాగంగా, అన్ని శాఖలు కలిసి ప్రస్తుతం అమల్లో ఉన్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, అహోబిలం పవిత్రక్షేత్రానికి వచ్చే వేలాది మంది భక్తులకు పూర్తి భద్రత కల్పించేందుకు పలు చర్యలను చర్చించారు. అహోబిలం పరిసరాలు మరియు దేవాలయ ప్రవేశ/నిష్క్రమణ ద్వారాలన్నీ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానమైన సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించబడతాయని, అహోబిలం ప్రాంతంలో అనుమానాస్పద కదలికలను గమనించేందుకు కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు పోలీసు సిబ్బందిని విధుల్లో పెట్టాలని నిర్ణయించారు. దేవాలయ దర్శనం ముందు భక్తులు తమ లగేజ్, మొబైల్ ఫోన్లు ఉంచుకునేందుకు ప్రత్యేక క్లాక్ రూమ్ ఏర్పాటు చేయబడుతుంది. అత్యవసర ఎవాక్యుయేషన్ ప్లాన్‌లను సమీక్షించారు. దేవాలయం లోపలి ముఖ్య ప్రదేశాల్లో ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఫస్ట్-ఎయిడ్ కిట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దేవాలయ స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న విలువైన ఆభరణాలు, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆభరణాలు అత్యాధునిక అలారం వ్యవస్థతో రక్షించబడతాయి. స్ట్రాంగ్ రూమ్‌ను తెరవడానికి ఏదైనా ప్రయత్నం జరిగిన వెంటనే సైరన్ మోగి, దేవాలయ మేనేజర్ మరియు పీఠాధిపతికి వెంటనే అలర్ట్ సందేశాలు పంపబడే విధంగా వ్యవస్థ అమలు చేయబడుతుందన్నారు. అగ్నిమాపక శాఖ, పోలీసు శాఖ, జంతు రక్షణ బృందం, దేవాలయ నిర్వహణ ఫోన్ నంబర్లను భక్తులకు కనిపించే ప్రధాన ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తారు. అహోబిల దేవాలయ భద్రతను మరింత బలోపేతం చేస్తూ భక్తుల రక్షణ మరియు దేవాలయ ఆస్తుల సంరక్షణ కోసం ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో దేవాలయం మేనేజర్ శ్రీ సుందర రాజన్, డిఎస్పీ కే ప్రమోద్, ఆళ్ళగడ్డ రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మర్తుజావలి, మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి రెండున్నర లక్షల ఆర్థిక సహాయాన్ని అందించిన జిల్లా ఎస్పీ



**నవంబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** రోడ్డు ప్రమాదంలో మరణించిన ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి రూ.2.5 లక్షల ఆర్థిక సాయం అందచేసిన జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపిఎస్. కుటుంబ యోగ క్షేమాలు విచారించిన జిల్లా ఎస్.పి అండగా ఉంటామని భరోసా. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ బి.నారాయణ ( ఏ ఆర్ హెచ్ సి 3238) కుటుంబానికి జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ రూ.2.5 లక్షల ఆర్థిక సాయాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం అందచేశారు. పోలీస్ సంక్షేమంలో భాగంగా పోలీసు వితరణ నిధి నుండి ఈ మొత్తాన్ని అందచేశారు. దివంగత ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ సతీమణి బి.రమాదేవి కి జిల్లా ఎస్.పి ఆర్థిక సాయం చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి దివంగత ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబ యోగక్షేమాలు విచారించారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఏ.ఓ కె.వి రమణ, డి.పి.ఓ బి సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ నాయక్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్ పాల్గొన్నారు.

## కారుణ్య నియామకం ద్వారా ముగ్గురికి ఉద్యోగావకాశాలు కల్పిస్తూ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఉత్తర్వులను అందించారు.



**నవంబర్ 21 నెల్లూరు జిల్లా ప్రతినిధి(ప్రజాజ్యోతి):** శుక్రవారం కలెక్టర్ వారి చాంబర్‌లో ముగ్గురు మహిళలకు నియామక ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ అందించారు. కే సంధ్య అను మహిళను విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ గ్రేడ్-2గా , కే సునీలను వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, , జి వనిత కు ఆఫీస్ సబార్డినేట్, ఆర్జెడి ఇంటర్మీడియట్ విద్య శాఖలో ఉద్యోగాలు కల్పిస్తూ నియామక ఉత్తర్వులు అందించారు. విధుల పట్ల అంకితభావంతో ఉద్యోగబాధ్యతలను నిర్వర్తించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ్ కుమార్, కలెక్టరేట్ ఏవో తుమ్మా విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నేడు గ్రామసభలు

**పోడూరు, నవంబర్ 21,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలంలోని మండల ప్రజా పరిషత్-పోడూరు -మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పదకము 2025 2026 ఆర్థిక సంవత్సరములో - గ్రామ పంచాయతీ ల నందు డిలీట్ చేసిన జాబ్ కార్డుల గురించి ప్రత్యేక గ్రామ సభలు జరుగునని ఎంపీడీఓ మంగా కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పోడూరు మండలములోని 16 గ్రామముల యందు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము నందు నమోదు అయిన ప్రతి ఒక్క వేతనదారునికి ఇకెవైసి చేయవలసినదిగా ఆదేశించారు. గ్రామము నందు ఇకెవైసీ చేయునపుడు వివిధ కారణములతో లేని వారిని తొలగించుట జరిగిందన్నారు . సదరు తోలగించిన జాబ్ కార్డు లపై అన్నీ గ్రామ పంచాయతీ లలో ది.22-11-2025 వ తేదీన శనివారం నాడు మండలములోని 16 గ్రామాల్లో ఉదయం 9 గం నుండి సా. 4గం వరకు గ్రామసభలు నిర్వహించి సదరు గ్రామ సభ నందు తోలగించిన వారి పేర్లను చదివి గ్రామ సభ తీర్మానము ఆమోదించవలసినదిగా పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ లు గ్రామములొ టాం టాం ద్వారా విస్తృత ప్రచారం చేసి గ్రామ సభలు సజావుగా జరుగుటకు చర్యలు తీసుకొనవలసినదిగా ఆమె సూచించారు.అందరు సంబంధిత గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ సభలలో పాల్గొనవలసినదిగా ఆదేశించారు.

## సంపూర్ణ ఆరోగ్యవంతంగా తీరుస్తాం

వైద్యాధికారి శ్రీనివాసరావు.




**బద్వేల్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్)** ఫీవర్ లేని సంపూర్ణ ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాలని, సురేంద్రనగర్ యుపిఎస్సి వైద్య అధికారి శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని సురేంద్ర నగర్, తిరువెంగళపురం శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, లెప్రసీ, లార్వా, ఫీవర్ ,ఇంటింటి సర్వే చేస్తున్నామన్నారు. రాగి మచ్చలు స్పర్శ లేనట్లయితే కుష్టి వ్యాధిగా గుర్తించాలన్నారు. ప్రథమ దశలోనే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చన్నారు. సబ్ యూనిట్ అధికారి టి నరసింహ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ప్రతి స్కూల్ ను విజిట్ చేసి ,శుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. దోమతెరలను వాడటం వలన దోమలను పూర్తిగా అరికట్టవచ్చు అన్నారు. పాఠశాలలో వంట రూములను పరిశీలించి, వారికి శుభ్రత పై అవగాహన కల్పిస్తూ, విద్యార్థులను నాణ్యమైన భోజనాలను అందించేటట్లు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్ఓ హర్షిత, ఏఎన్ఎం మహాలక్ష్మి, ఆశలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లక్ష్యం దృఢంగా ఉంటే ఏ అడ్డంకి అడ్డుకోలేను

కలెక్టర్ వినోద్‌కుమార్



**బాపట్ల నవంబర్ 21ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన విద్యార్థుల ముఖాముఖి సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి, వినోద్‌కుమార్. పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ నాయకత్వం, క్రమశిక్షణ, సమయస్ఫూర్తితో నిర్ణయాలు తీసుకోవడం విజయానికి మూలం అని విద్యార్థులను ఉద్దేశించి సందేశమిచ్చారు. విద్యార్థుల ముందుకు వచ్చి స్వీయ ప్రయాణాన్ని వివరించిన కలెక్టర్ వైద్యుడిగా పనిచేసినా ప్రజల మధ్య ఉండి సేవ చేయాలన్న తపనే నన్ను ఐఏఎస్ వైపు తిప్పింది. మొదటి ప్రయత్నంలోనే సాధించగలిగాను. క్లిష్ట పరిస్థితుల్లో తీసుకునే నిర్ణయాలు మన వ్యక్తిత్వాన్ని నిలబెడతాయి అని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో వైద్య ఉద్యోగానికి పోస్టింగ్ రావడం తన జీవనంలో అత్యంత బాధ కలిగించిన ఘట్టమని, అదే తనను సివిల్ సర్వీసుల వైపు మళ్లించిందని చెప్పారు. ప్రశ్నోత్తరంలో పలువురు విద్యార్థులు సందేహాలు వ్యక్తం చేయగా కలెక్టర్ వివరంగా సమాధానమిచ్చారు. విద్యార్థుల ప్రశ్నలు కలెక్టర్ సమాధానాలు క్రమశిక్షణ పాత్ర ఏమిటి? కలెక్టర్: జీవితానికి దిశా నిర్దేశం చేసే మూలస్తంభం క్రమశిక్షణ. ప్రణాళికతో ముందుకు వెళ్తే ఒక్క తప్పు కూడా అవరోధం కాలేదు. ఐఏఎస్ కావాలంటే ఎలా చదవాలి? రమ్య కలెక్టర్: దేశం, సమాజం గురించి అవగాహన ఉండాలి. కుటుంబ సభ్యులు, గురువుల సూచనలు చాలా ముఖ్యం. కనీసం 8 గంటల ఏకాగ్రతతో చదువుతో పాటు పత్రిక చదవడం, సబ్జెక్టులపై పట్టు ఉండాలి. ఐఏఎస్ పరీక్షలో కష్టమైన భాగం ఏది? వైష్ణవి కలెక్టర్: పోటీ తీవ్రంగా ఉంటుంది. మనసులో ఒక్క ఆలోచన 'సాధించాలి' అన్న దృఢ సంకల్పం ఉండాలి. ఐఏఎస్ ఎందుకు లక్ష్యం? లక్ష్మీ అపర్ణ కలెక్టర్: ప్రజలకు ప్రత్యక్షంగా సేవ చేయగల అత్యద్భుతమైన వేదిక ఐఏఎస్. ప్రజల మధ్య పనిచేయడం నాకు ఆనందం ఇచ్చింది. నాయకత్వం అంటే? కిరణ్ కలెక్టర్: విజయం బృందానికి దక్కేలా చూడాలిబీ అపజయానికి బాధ్యత నాయకుడిదే. ఈ ధోరణితోనే మంచి నాయకత్వం సాధ్యమవుతుంది. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసన్నారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 14 పాఠశాలల్లో ఏకోపాధ్యాయ బోధన. కుంటూ పడుతున్న ప్రాథమిక విద్య.






**రుద్రవరం నవంబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్** విద్యాభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంది. అయితే ఆచరణలో మాత్రము గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక విద్య నిరుపేదలకు అందడం లేదు. ఇందుకు తగ్గట్టుగాఅధికారులు విద్యాభివృద్ధికి కృషి చేయడం లేదు. ఉపాధ్యాయులు, గదుల కొరత కారణంగా విద్యాబోధన సక్రమంగా జరగడం లేదు. రుద్రవరం మండలంలో 54 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో ప్రాథమిక పాఠశాలలో 42, ఉన్నత పాఠశాల లు 12 ఉన్నాయి. ఇందులో 271 మంది ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు. ఇందులో 14 పాఠశాలల లో ఏకో ఉపాధ్యాయ బోధన సాగుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారము ప్రతి పాఠశాలలో 20 మంది పైబడి విద్యార్థులకు ఇద్దరూ ఉపాధ్యాయులు బోధన చేయాల్సి ఉండగా ఒక్క ఉపాధ్యాయుడు బోధన చేస్తూ ఉండడంతో విద్యార్థులకు బోధన ఇబ్బందికరంగా మారింది. ఎల్లా వత్తుల స్పెషల్ చిన్న కంబలూరు స్పెషల్, చిన్న కంబలూరు ఉర్దూ ,పెద్ద కంబలూరు స్పెషల్ ,బి నాగిరెడ్డి పల్లె ,ఆర్ నాగులవరం, ఆర్ కొత్తపల్లి, నల్లవాగుపల్లి, నక్కలదిన్నె ,ఎర్రగుడిదిన్నె, ముత్తలూరు స్పెషల్, మందలూరు ,మందలూరు స్పెషల్ తిప్పారెడ్డిపల్లి, గ్రామాల్లో ఏకో ఉపాధ్యాయ బోధన సాగుతుంది. ఈ పాఠశాలల్లో ఒక్కో పాఠశాలలో 20 మంది పైగా విద్యార్థులు పాఠశాలకు వస్తున్నారు. ఈ పాఠశాలలకు అధికారులు ఉపాధ్యాయులను నియమించకపోవడంతో ప్రాథమిక విద్య కుంటుపడుతోంది. మండలంలో మోడల్ ప్రైమరీ పాఠశాలలు 15 ఉన్నాయి. ఇందులో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న ఒక్కో పాఠశాలలో 3 నుంచి 4 గురు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలల నుంచి ఏకో ఉపాధ్యాయ పాఠశాలలకు వర్క్ అడ్జస్ట్మెంట్ నిబంధన ప్రకారము ఉపాధ్యాయులను నియమించి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పాఠశాలలో ప్రాథమిక విద్య కుంటూ పడకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అవకాశం ఉన్న ప్రతి ఇంటిపై సోలార్ ప్యానల్స్ ఉండాలి

: పీఎం సూర్య ఘర్ పథకం పై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించండి

: ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం, నవంబర్ 21 (ప్రజాజ్యోతి ప్రతినిధి):–** అవకాశం ఉన్న ప్రతి ఇంటి మీద పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కనిపించాలని మెప్మా అధికారులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో మెప్మా అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రధానంగా పీఎం సూర్య ఘర్, స్ట్రీట్ ఫుడ్స్, తృప్తి క్యాంటీన్ల ఏర్పాటుపై చర్చించారు. ఇప్పటి వరకు ఎంత మంది పీఎం సూర్య ఘర్ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు, ఎంత మంది యూనిట్స్ ఏర్పాటు చేసుకున్నారన్నది ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో ప్రతి గృహ వినియోగదారునికి ఈ పథకంపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా దీనిపై అందిస్తున్న సబ్సిడీలు, ఎస్సీ, ఎస్టీలకు ఉన్న రాయితీల గురించి తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై సోలార్ ద్వారా గృహానికి అవసరమైన విద్యుత్ ను ఉత్పత్తి చేసుకోవచ్చున్నారు. దీని వలన విద్యుత్ బిల్లులు పూర్తిగా తగ్గుతాయన్నారు. అదనపు వాట్ ల సామార్థ్యంతో ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ ప్రభుత్వానికి విక్రయించవచ్చన్నారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరోవైపు మహిళా పారిశ్రామికవేత్తలకు స్వయం ఉపాధి కల్పించడానికి తృప్తి క్యాంటీన్లను ప్రభుత్వం తీసుకొస్తోందన్నారు. డ్వాక్రా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు మెప్మా, ఇతర సంస్థలు పెట్టుబడి, కంటైనర్లు, యంత్రాలు వంటి అవసరాలకు సహాయం చేయనున్నట్టు చెప్పారు. అనంతపురం నగరంలో ఈ క్యాంటీన్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికల గురించి చర్చించారు. వీధి వ్యాపారులకు ఆధునిక, సాంకేతికతతో కూడిన అంగళ్లను



ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం తీసుకొచ్చిన స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్ పథకం కింద లబ్ధిదారులను ఎంత మందిని ఎంపిక చేశారన్నది తెలుసుకున్నారు. పథకం యొక్క ప్రయోజాలను వారికి వివరించి.. లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు...

# హెవిహో (మ్యాక్స్ వెల్ బయోసైన్సెస్ అమెరికా వారి అనుబంధ సంస్థ) తో ఏపికార్ల్ ఒప్పందం

**నవంబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** జిల్లా లో విదేశీ పెట్టుబడి దారులను ఆకర్షించేందుకు మ్యాక్స్ వెల్ బయోసైన్సెస్ అమెరికా వారి అనుబంధ సంస్థ హెవిహో,ఏపీ కార్ల్ వారితో ఒప్పందం చేసుకున్నట్లు జిల్లా కలెక్టరు శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు మ్యాక్స్ వెల్ బయోసైన్సెస్ అమెరికా వారి అనుబంధ సంస్థ హెవిహో ప్రతినిధి డా.చేతన్ టమహంకర్ తో పులివెందుల నియోజకవర్గంలోని ఏపీ కార్ల్ తరపున చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ శ్రీనివాస ప్రసాద్ జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో ఎంవోయూ ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

**ఒప్పందం ముఖ్యాంశాలు:**

ప్రాథమికంగా రానున్న ఆరు మాసాలలో రూ.30 కోట్ల పెట్టుబడితో రిసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. తద్వారా దాదాపు 50 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయన్నారు.దశల వారీగా మరో 4 సంవత్సరాలలో రూ. 2 వేల కోట్ల పెట్టుబడితో మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. ఇప్పటికే ఈ మ్యాక్స్ వెల్ బయోసైన్సెస్ సంస్థ అమెరికా రక్షణ సంస్థ తోటి ఏడు ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇటువంటి సంస్థ మన దేశంలో మొదటిసారిగా ఇక్కడ పెట్టుబడి పెడుతోందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు డా.శ్రీధర్ చెరుకూరి సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతూ..ప్రభుత్వ పరంగా కావల్సినటువంటి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పులివెందుల–బెంగళూరు అంతర్జాతీయవిమానాశ్రయానికి దగ్గరగా ఉండడంతో పాటు జాతీయ రహదారులు అభివృద్ధి చెంది ఉండడంతో తక్కువ ప్రయాణ సమయం తీసుకోవడం వలన విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు ఎక్కువ అవకాశాలు కలవన్నారు. ఈ ఒప్పంద పత్రం కార్యరూపం దాల్చడానికి ఏపి రెరా మాజీ చైర్మన్ రామనాథ్ వెలమాటి, మినిస్ట్రీ ఎంఎస్ఎంఇ టెక్నికల్ అడ్వైజర్ శంకర్ ప్రసాద్, అగ్రికల్చర్, పశు సంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్ మరియు జిల్లా కలెక్టరు చెరుకూరి



శ్రీధర్ సంయుక్త కృషి వలన ఈ ఒప్పంద పత్రం కార్యరూపం దాల్చినదని ఏపి కార్ల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. ఈ ఎంఓయూ కార్యక్రమంలో ఏపి కార్ల్ శాస్రవేత్త డా.శివ ప్రసాద్, అడ్మిన్ లక్ష్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులు కొట్టి రామం కు వైద్య ఖర్చులకు పరకాల ట్రస్ట్ రూ.10వేలు ఆర్థిక సాయం




**పోడూరు,నవంబర్ 21,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలం వేడంగి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కొట్టి రామం ఇటీవల ఇంటి వద్ద ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. ఈవిషయం తెలుసుకున్న పోడూరు మండలం కవిటంలోని పరకాల ట్రస్ట్ చైర్మన్ పరకాల సూర్య మోహనరావు కొట్టి రామం కు శుక్రవారం అందజేశారు. రామం పూర్తిగా కోలుకోలేనందున నేరుగా అతని బ్యాంక్ ఖాతాకు జమ చేసినట్లు ఆయన తెలిపారు. పరకాల ట్రస్ట్ అందిస్తున్న. వైద్య సేవలు, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు పాఠశాల అభివృద్ధి కి క్రీడా పరికరాలు ఇస్తున్న పరకాల ట్రస్ట్ తనకు ఆర్థిక సాయం అందించడం పట్ల కొట్టి రామం కుటుంబ సభ్యులు పరకాల ట్రస్ట్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులకు మినుములు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవీ



**గోనెగండ్ల నవంబర్ 21(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో 100% సబ్సిడీపై "మినుములు" విత్తన పంపిణీ చేసిన ఎమ్మెల్యే బి వి నాగేశ్వర్ రెడ్డి. అధిక వర్షాలకు పంట దెబ్బతిన్న రైతులకు, 100% సబ్సిడీతో మొత్తం 1400 కిలోల విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 7 వేల రూపాయలు రెండవ విడత కింద రైతుల ఖాతాల్లోకి జమ చేసినందుకు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, తాసిల్దార్, పీఏసీఎస్ అధ్యక్షులు, మార్కెట్ యార్డు చైర్మన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కెనాల్ లో చెత్తను తొలగింపు



**గుంతకల్లు నవంబర్ 21 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమునూరు జయరాం మరియు ఆయన సోదరుడు టిడిపి గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి ఆదేశాలు మేరకు పట్టణంలోని 4 వార్డులో గల ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల దగ్గర ఉన్న గుంతకల్లు నుంచి గుత్తి ప్రవహించు కాలువ ఎస్కేపి కళాశాల వద్ద ఉన్న బ్రిడ్జి కి చెత్త అడ్డుపడింది ఈ చెత్తను శుక్రవారం నాలుగో వార్డు టిడిపి ఇన్చార్జి ఎన్. రవికుమార్ మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బందితో దగ్గరుండి తొలగించారు.

## ప్రపంచ మత్స్య దినోత్సవ .


మన చెరువు మన చేప, చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే బీవి



**గోనెగండ్ల నవంబర్ 21 (ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలో గాజులదిన్నె గ్రామంలో మత్స్య సహకార సంఘ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వర రెడ్డి చేప (విత్తనాలు) పిల్లలను గాజులదిన్నె ప్రాజెక్టు లో వదిలి మత్స్యకారులకు ఉపాధిని కల్పించామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బివి మాట్లాడుతూ మత్స్య రైతుల ఉత్పత్తిదారుల సంఘంకు( ఎఫ్ ఎఫ్ బి ఓ) కొత్త కార్యాలయం నిర్మాణం కోసం 2.5 లక్షల రూపాయలు ప్రభుత్వ నిధులు మంజూరు చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ డీడీ, ఏ ఈ, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్, ఫిషరీస్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు సభ్యులు, మత్స్యకారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో పొట్టేల్లు మృతి

**శిరివెళ్ల నవంబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్** గాయపడ్డ గొర్రెలకు వైద్య సేవలు డాక్టర్ దస్తగిరి మండల కేంద్రంలోని దేగల పేటలో రాత్రి గొర్రెల మందపై కుక్కలు దాడి చేసినట్లు పశు వైద్యాధికారి దస్తగిరి తెలిపారు కుక్కల దాడిలో ఆరు పొట్టేలు మృతి చెందగా మరో ఆరు అస్వస్థతకు గురైనట్లు పేర్కొన్నారు గాయపడ్డ గొర్రెలకు వైద్య సేవలు అందించి యాంటీబయోటిక్ పెయిన్ కిల్లర్స్ మరియు రేబిస్ వ్యాక్సిన్ సైతం ఇచ్చామని తెలిపారు గొర్రెల యజమాని అన్వర్ భాష తమ జీవాలకు ఇన్సూరెన్స్ చేసుకోకపోవడం వల్ల బీమా సౌకర్యం వర్తించడం లేదని ఈ సందర్భంగా పశు వైద్యాధికారి దస్తగిరి స్పష్టం చేశారు.





# ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు

**వరికుంటపాడు నవంబర్ 21 (ప్రజాజ్యోతి ప్రతినిధి)కె. సంతోష్** అధికారులు గ్రామాలలో ఉన్నటువంటి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు సూచించారు. వరికుంటపాడు మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ను, మండల క్లస్టర్ ఇంచార్జ్ పోకా మహేశ్వరరావును, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్ ను, శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సచివాలయంలోని అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేకూరేలా చూడాలన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి రైతుకు వారి ఖాతాలో రెండో విడత నగదు జమ చేయడం జరిగిందన్నారు. ఎవరికైనా నగదు జామ కాని వారి వివరాలను సేకరించి వారికి నగదు జమ అయ్యేలా చూడాలని సూచించారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు ను, జడ్పిటిసి రావిళ్ల నాగేంద్ర ను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, యూనిట్ ఇన్చార్జి నాదెండ్ల రాజా,టిడిపి మండల ఉపాధ్యక్షులు మందిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు తాతపూడి లాబాన్, క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు చేవూరు సుకుమార్, దమ్ము పెద్దయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు వెంగళరావు, మధుసూదన్ రావు, దమ్ము మల్లికార్జున, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలోని 12 గ్రామపంచాయతీలో నేడు ఉపాధి హామీ పథకం అంశం పట్ల గ్రామసభ

**కంబదూరు: నవంబర్ 21 (ప్రజా జ్యోతి) రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలం లోని 12 గ్రామ పంచాయతీ లలో నేడు శనివారం ఉదయం 10 గంటలకు ఉపాధి హామీ పథకం అంశం పట్ల గ్రామ సభ నిర్వహించాలని ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శి లకు , ఉపాధి హామీ సిబ్బంది కి స్థానిక ఎంపిడిఓ సూర్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు . ఈ విషయాన్ని మండల ప్రజలు, ఉపాధి హామీ శ్రామికులు గమనించి, గ్రామ సభకు హాజరై, సందేహాలను నివృత్తి చేసుకోగలరని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## గండికోటలో జరిగిన హ్యూమన్ రైట్స్ నేషనల్ కాన్ఫరెన్స్లో పాల్గొన్న ప్రొద్దుటూరు ప్రతినిధులు




**నవంబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి , కడప స్టాఫ్ రిపోర్టర్** హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నేడు జమ్మలమడుగు నియోజకవర్గం గండికోట హరిత రిసార్ట్ లో జరిగిన నేషనల్ కాన్ఫరెన్స్ లో ప్రొద్దుటూరు నియోజకవర్గం ఎడ్యుకేషనల్ సెల్ చైర్మన్ డాక్టర్ ఆరికొండ ప్రతాప్ కుమార్ అలాగే ప్రొద్దుటూరు మండల ఎస్సీ సెల్ చైర్మన్ చెవుల భాస్కర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ సేవలందించినటువంటి పలువురికి అన్ని రంగాల్లో నుంచి ఎన్నిక చేసి జాతీయ అవార్డులతో సత్కరించడం జరిగినది. ఈ కాన్ఫరెన్స్లో డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సంబంధించి జరగబోయే సమావేశాన్ని గురించి చర్చించడం జరిగింది . ఇంకా మానవ హక్కులకు ఎక్కడైతే భంగం వాటిల్లుచున్నదో అక్కడ మానవ హక్కుల పరిరక్షణ సంఘం ముందుంటుందని నేషనల్ చైర్మన్ తాల్లూరి ప్రసన్నకుమార్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కడప అన్నమయ్య జిల్లాల ఉమ్మడి చైర్మన్ డాక్టర్ డేవిడ్ కళ్యాణ్ రాజ్ అలాగే రాయలసీమ వర్కింగ్ కమిటీ చైర్మన్ నేసే జాన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## సప్తాహ మహోత్సవాలకు సహాయం అందించిన ముదునూరి



**కాకినాడ జిల్లా నవంబర్ 21 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత కాశీ విశ్వేర స్వామి వారి సన్నిధిలో చతుర్ధ సప్తాహ మహోత్సవాలకు మొదటి రోజు ఖర్చు 8000 రూపాయలు విరాళాలు కమిటీ వారికి అందజేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు ,బొల్లు నాగేశ్వరరావు ,జువ్వల దొరబాబు , పోకనాటి వెంకటేశ్వరరావు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బాపట్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై కమిషనర్ దట్ట తనిఖీలు



**బాపట్ల నవంబర్ 21 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** బాపట్ల పురపాలక పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని అమలుచేసేందుకు కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం సూర్యలంక రోడ్, జీబీసీ రోడ్, రథం బజార్ ప్రాంతాల్లో ప్రత్యేక దళాలు విస్తృత తనిఖీలు నిర్వహించాయి. శానిటరీ ఇన్స్పెక్టర్లు కరుణ, సయ్యద్ నజీర్ బృందంతో కలిసి 10 కిలోల నిషేధిత ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఉల్లంఘన చేసిన దుకాణాలపై కఠిన చర్యలు, భారీ జరిమానాలు, అవసరమైతే లైసెన్స్ రద్దు వరకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణ హిత ఉత్పత్తులను వాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఈనెల 23న బర్డ్స్ హై స్కూల్ నందు జనరల్ బాడీ సమావేశ కార్యక్రమం




**చాగలమర్రి నవంబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ అపుస్మా ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ అనగా ఆదివారం ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు చాగలమరి మండలం ముత్యాలపాడు గ్రామంలో బర్డ్స్ హై స్కూల్ లో జిల్లా జనరల్ బాడీ సమావేశం అనగా నంద్యాల జిల్లా ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ సమావేశం జిల్లా ప్రెసిడెంట్ అధ్యక్షతన నిర్వహిస్తున్నామని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా తెలిపారు. ఈ సమావేశాన్ని అపుస్మా జిల్లా పెద్దలు , అపుస్మా జిల్లా ప్రెసిడెంట్ కార్యదర్శి కోశాధికారి కమిటీ సభ్యులు మరియు నియోజకవర్గం మరియు మండలం ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్ మరియు కమిటీ సభ్యులు మరియు అపుస్మ కేంద్ర కమిటీ వైస్ ప్రెసిడెంట్ మరియు కమిటీ సభ్యులు మరియు జిల్లాలోని అపుస్మ సభ్యులందరూ సహాయ సహకార సూచనలు అందించి సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ తరపున సవినయంగా కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి వేదికగా మరియు ఆతిథ్యము ఇస్తున్న బర్డ్స్ హై స్కూల్ కరస్పాండెంట్ పాల్ రాజారావు కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ చాగలమర్రి మహర్షి హై స్కూల్ మహబూబ్ బాషా , చాగలమర్రి చైతన్య భారతి హై స్కూల్ కరస్పాండెంట్ మల్లికార్జున ముత్యాలపాడు బర్డ్స్ హై స్కూల్ కరస్పాండెంట్ వి పాల్ రాజారావు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు సవ్యంగా చేస్తారా లేక పనులు ఆపేస్తారా..



**(ప్రజా జ్యోతి):నవంబర్ 21** రోడ్డు అధికారులు, కాంట్రాక్టరు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు..ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు దుత్తలూరు కావలి జాతీయ రహదారి పనుల పర్యవేక్షణ సందర్భంగా, అధికారుల నిర్లక్ష్యంపై మరియు కాంట్రాక్టర్ల అవ్యవస్థపైన తీవ్రంగా మండిపడ్డారు.గురువారం కలిగిరి మండలంలో జరిగిన “గ్రామ కమిటీల కార్యక్రమం” అనంతరం, ఎమ్మెల్యే గారు స్వయంగా నేషనల్ హైవే రోడ్డుపనులను పరిశీలించారు. వివిధ ప్రాంతాల్లో రోడ్డువెడల్పులో భారీ వ్యత్యాసాలు ఉన్నాయని గుర్తించి, వెంటనే అధికారుల సమక్షంలో కొలతలు తీసిపించుకున్నారు. “ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల ప్రకారం ఒకే విధంగా రోడ్డు నిర్మించాలి. కానీ మీరు ఒక్కోచోట ఒక్కో వెడల్పు ఎలా వేస్తున్నారనీ అధికారులను కాంట్రాక్టర్ ను ప్రశ్నించారు “82 అడుగులు ఉండాల్సిన రోడ్డు ఎందుకు ప్రతి చోట ఒకేలా లేదనీ అధికారులను అడిగారు” “మీ ఇష్టప్రకారం రోడ్డు వేస్తే, రేపు ప్రమాదాలకు ఎవరు బాధ్యత”అని “నిబంధనలు పాటించలేకపోతే పనులు ఆపేసి వెళ్లిపోవచ్చు!”అని ఘాటుగా స్పందించారు. ఎమ్మెల్యే గారు ముఖ్యంగా కలిగిరి పట్టణంలో రోడ్డు వెడల్పు అక్కడ 50 అడుగులు, అక్కడ 60, అక్కడ 45 అడుగులు ఉండటం పట్ల తీవ్రమైన అభ్యంతరం తెలిపారు. రెవెన్యూ అధికారులు ప్రజలకు జారీ చేసిన నోటీసులురోడ్డువెడల్పు స్పష్టంగా ఒకవైపు 50 అడుగులు అయితే రహదారి అధికారులు మాత్రం తమ ఇష్టప్రకారం నిర్మాణం కొనసాగిస్తున్నారన్న ఆరోపణలపై ప్రశ్నలు వేశారు. ప్రజలు కూడా ఎమ్మెల్యే గారికి అండగా మాట్లాడుతూ... ఈ పరిశీలన సమయంలో గ్రామ ప్రజలు కూడా అధికారులుకాంట్రాక్టర్లపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, “సరైన కొలతలతో రోడ్డు వేయాలి, మీ ఇష్టం ప్రకారం పనులు చేస్తే ఒప్పుకోము” అని భగ్గుమన్నారు. దీనిపై అధికారులు, ప్రాజెక్ట్ డిఇ నాగిరెడ్డి స్పందిస్తూ ,పరిస్థితుల ప్రకారం కొన్ని చోట్ల వెడల్పులో సర్దుబాటు చేశామన్నారు. అయితే ప్రజలు, నాయకులు ఈ సమాధానాన్ని అసంతృప్తితో ఖండించారు. “పద్ధతులు పాటించి, నిబంధనల ప్రకారం రోడ్డు వేయండి. లేనిపక్షంలో పనులు ఆపి వెళ్లిపోవడం మేలవుతుంది అని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు స్పష్టం చేశారు.”

## స్థానిక ఎంపీడీవో సూర్యనారాయణ ఆధ్వర్యంలో పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమం





**కంబదూరు: నవంబర్ 21 (ప్రజా జ్యోతి) రిపోర్టర్ ఖాన్,** స్వచ్ఛంద్రా బి ఆరోగ్యాంధ్ర అనే నినాదంతో రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతి నెల , ప్రతి మూడవ శనివారం చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా కంబదూరు గ్రామ పంచాయతీ కేంద్రం నందు పచ్చదనం బి పరిశుభ్రత కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో సూర్యనారాయణ పర్యవేక్షణ లో శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వం లక్ష్యం మేరకు ప్రతి ఉద్యోగి, ప్రతి పారిశుధ్య కార్మికుడు సమన్వయం తో , ప్రజల భాగస్వామ్యం తో పని చేద్దామని ఆయన ఈ సందర్భంగా అన్నారు. వారానికొకసారి ప్రతి ఒక్కరూ తమ ఇళ్లను పరిశుభ్ర పరుచుకుని , ప్రబలుతున్న సీజనల్ వ్యాధులను నివారించి ,ఆరోగ్య సంపదను కాపాడుకోవలసిన బాధ్యత మనందరిదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి లీలావతి భాయి, పంచాయతీ కార్యదర్శిలు తదితర సిబ్బంది పాల్గొన్నారు .

## ‘మీ డబ్బు... మీ హక్కు’ పై అవగాహన:

జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురము, నవంబర్21:(ప్రజాజ్యోతి ప్రతినిధి)** అనంతపురము జిల్లాలో క్లెయిమ్ చేసుకోని సొమ్ము బ్యాంకుల్లో నిలిచిపోయిన వారికి ఈ సొమ్మును సరైన డిపాజిటర్లకు లేదా వారి చట్టపరమైన వారసులకు తిరిగి అందించే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం మీ డబ్బు... మీ హక్కు అనే విస్తృత అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ తెలిపారు. ఈ మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నరేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 4.87 లక్షల క్లెయిమ్ కాని ఖాతాలు ఉన్నాయని తెలిపారు. వీటిలో నిల్వ ఉన్న మొత్తం విలువ సుమారు రూ.107.65 కోట్లు అన్నారు. వీటిలో వ్యక్తిగత డిపాజిటర్ల ఖాతాలు రూ.86.74 కోట్లు, సంస్థాగత ఖాతాలు రూ.8.80 కోట్లు, ప్రభుత్వ ఖాతాలు రూ.12.1 కోట్లు ఉన్నాయన్నారు. క్లెయిమ్ కాని ఈ డిపాజిట్లను తిరిగి పొందేందుకు ప్రజలకు బ్యాంకులు సులభమైన మార్గాలను అందుబాటులో ఉంచాయన్నారు. క్లాక్ టవర్ సర్కిల్ వద్ద వున్న కెనరా బ్యాంకు నందు జరిగిన సమావేశానికి కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు, కెనరా బ్యాంకు అనంతపురము మెయిన్ బ్రాంచ్ డిఎం హేమంత్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ శ్రీహరి, అన్ని బ్యాంకు కోఆర్డినేటర్లు, ఇన్సురెన్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పక పాటించాలి

-ఎస్సై లక్ష్మీకాంతం



**కాకినాడ జిల్లా నవంబర్ 21( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** వాహనదారులు ప్రభుత్వ నియమాలు తప్పక పాటించాలని ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం అన్నారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు.వాహనాల సంబంధించిన రికార్డులు పరిశీలించారు.రికార్డులు సరిగా లేని పలు వాహనదారులకు ఫైన్ విధించారు.ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంతం మాట్లాడుతూ వాహనదారులు వాహన పత్రాలతో పాటు లైసెన్సు తప్పక కలిగి ఉండాలని అన్నారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని,ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## మంత్రి టిజి భరత్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సత్యప్రభ



**కాకినాడ జిల్లా నవంబర్ 21 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఆహార ప్రాసెసింగ్ శాఖా మంత్రి టి జి భరత్ ని మంగళగిరి ఏపీఐఐసీ చాంబర్‌లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ పారిశ్రామికాభివృద్ధి వేగవంతం కోసం అవసరమైన చర్యలపై ఇద్దరు నేతలు విస్తృతంగా చర్చించారు. మహిళలు మరియు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన పరిశ్రమలను ఆకర్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సత్యప్రభ మంత్రిని కోరారు.ఎమ్మెల్యే ప్రతిపాదనలకు మంత్రి టిజి భరత్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తెలిపారు.

# ఘనంగా ముగిసిన పాలకొల్లు శాఖా గ్రంథాలయ వారోత్సవాలు..




**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 21:** స్థానిక మారుతి థియేటర్ వద్ద గల శాఖా గ్రంథాలయంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ సభకు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వంగా నరసింహారావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా పాల్గొన్న తహసిల్దార్ యడ్ల దుర్గాకిషోర్ మాట్లాడుతూ తాను చదువుకుంటున్న సమయంలో ఇప్పుడున్న ఇంటర్నెట్, గూగుల్ తదితర అవకాశాలు లేవని, కేవలం గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు చదువుకునే వారమని తద్వారా ప్రభుత్వ ఉద్యోగిగా స్థిరపడడం జరిగిందని తెలిపారు. గూగుల్ లో కేవలం కొన్ని అంశాలకు మాత్రమే అవకాశాలుంటాయని పూర్తిస్థాయిలో పోటీ ప్రపంచంలో రాణించాలంటే పుస్తక పఠనమే సరైన పద్ధతి అని తహసిల్దార్ కొన్ని ఉదాహరణలతో వివరించారు. గత వారం రోజులుగా గ్రంథాలయలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలను ప్రత్యేకంగా అభినందిస్తూ క్విజ్ పోటీలకు సంబంధించిన 12 మంది విజేతలకు తమ సౌజన్యంతో ఖరీదైన ఇంగ్లీష్ తెలుగు నిఘంటువులను అందజేశారు. గ్రంథాలయ అభివృద్ధికి తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని వెల్లడించారు. ఎంఈఓ గుమ్మళ్ల వీరాస్వామి మాట్లాడుతూ మన జ్ఞానాన్ని పెంపొందించడానికి గ్రంథాలయాలు బాగా ఉపయోగపడతాయని ఇటీవల జరిగిన మెగా డీఎస్సీలో స్థానిక హ్యాట్రిక్ ఎమ్మెల్యే, రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చైర్మన్ గా వ్యవహరిస్తున్న ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కోచింగ్ లో సుమారు 50 మంది విద్యార్థులుగా నిలిచారని, పాలకొల్లు శాఖ గ్రంథాలయంలో చదివిన ఆరుగురు ఉపాధ్యాయులుగా నిలవడం జరిగిందని తెలిపారు అభివృద్ధి కమిటీ చైర్మన్ వంగా నరసింహారావు మాట్లాడుతూ మన సమాజంలో జరుగుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి పాత్రికేయుల కృషి మరువలేనిదన్నారు, గత వారం రోజులుగా తాము నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి చేరవేసిన వివిధ పత్రికల యాజమాన్యానికి పాత్రికేయులకు మీడియాకు ప ధన్యవాదాలు తెలియజేశారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కన్వీనర్, లైబ్రేరియన్ వర్ధనపు శాంతకుమారి పర్యవేక్షణలో నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో డిఆర్ యుసిసి సభ్యులు, బిజెపి సీనియర్ నాయకులు జక్కంపూడి కుమార్, పట్టణ అధ్యక్షులు కొల్లి కొండ ప్రసాద్, జనసేన పార్టీ జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ తులా రామలింగేశ్వరరావు గ్రంథాలయ కమిటీ సభ్యులు పోలిశెట్టి గోపాలకృష్ణ గోఖలే, మాడభూషి కృష్ణ ప్రసాద్ కమిటీ వైస్ చైర్మన్ పీతల వెంకట ఆనంద్ కుమార్, కార్యదర్శి కెవివి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి జి.సీతారాం, బైలా శ్రీధర్, సరిదే మాధవి, మజ్జి సన్యాసినాయుడు, పిఆర్ఓ ఎమ్. ఎన్. వి సాంబశివరావు, సభ్యులు తోలేటి రామచంద్రరావు, చందాని లక్ష్మీనారాయణ, విఎస్ఎన్ మూర్తి, శ్రీనివాస్, ఆవాల పెద్దిరాజులు విద్యార్థులకు, మహిళలకు బహుమతులు అందచేశారు. అతిధులను కన్వీనర్ శాంతకుమారి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమానికి ముందుగా ప్రముఖ గాయకులు మహాదశ సత్యవర్ధన్ ఆలపించిన మధుర గీతాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

## కడప నగరపాలక కమిషనర్ పర్యటన



**ప్రజాజ్యోతి నవంబర్ 21 కడప :** నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి నిన్న ఉదయం పర్యటనలో భాగంగా నార్త్, వెస్ట్ జోన్లను సందర్శించారు. పర్యటనలో భాగంగా ఆయన నగర పరిశుభ్రత, చెత్త సేకరణ విధానం, కాలువల నిర్వహణ అంశాలను సమీక్షించారు.మొదటగా నార్త్ జోన్‌లోని చెన్నూర్ బస్టాండ్ పరిసరాలను సందర్శించిన కమిషనర్, స్థానిక ప్రజలతో పాటు వార్డ్ వర్కర్లను కలుసుకుని చెత్త సేకరణ, కాలువల శుభ్రతపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి రోజు చెత్తను నిరంతరంగా సేకరించడం, కాలువలను నిర్ణీత వ్యవధిలో శుభ్రం చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.తదుపరి కాగితాల పెంట ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన, ప్రధాన రహదారులను తక్షణం శుభ్రం చేయాలని, కాలువల్లో పేరుకున్న చెత్తను తొలగించి నీటి ప్రవాహం సజావుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆ తరువాత కమిషనర్, జిల్లా పరిషత్ కార్యాలయం సమీపంలోని అన్నా క్యాంటీన్‌ను కూడా సందర్శించారు. అక్కడ అందజేస్తున్న భోజన నాణ్యత, పరిశుభ్రత అంశాలను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు

## కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించిన వైద్యాధికారి ముఖేష్.




**శిరివెళ్ల నవంబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్** అందుబాటులో లేమని దుర్భసలాడడం తగదు. మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్యాధికారి డాక్టర్ ముకేశ్ కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు.నవంబర్ 17 నుండి 30వ తేదీ వరకు జరుగుతున్న కుష్టు వ్యాధి నిర్ధారణ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి పరీక్షిస్తున్నామని వైద్యాధికారి ముకేశ్ తెలిపారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, మందమయిన జిడ్డు చర్మం, బత్తాయి తొక్క లాంటి గడ్డలు, కనుబొమ్మలు రాలిపోవడం, చెవి తమ్మెళ్లు మందంగా రావడం కళ్ళు మూసుకుపోవడం వంటి లక్షణాలు ఉంటే తప్పకుండా చూపించుకోవాలని సూచించారు. కుష్టు వ్యాధికి ఉచిత ఎం డి టి మందులు అందిస్తున్నామని కుష్టు రహిత ఆంధ్రప్రదేశ్ కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.విధులకు సమయానికి హాజరుకాలేదని, అందుబాటులో లేమని దుర్భసలాడడం తగదని ప్రచారం చేయడం తగదని డాక్టర్ ముకేశ్ తెలిపారు. విధులకు హాజరైన, హాజరు కానట్టు కొందరు వ్యక్తులు మనోభావాలను దెబ్బతీసే విధంగా చేస్తున్నారని విధులకు సమయానికి హాజరు కాకపోతే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి...



**ఆళ్లగడ్డ నవంబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని కోర్టు ఆవరణలో డిసెంబర్ 13న జరగనున్న మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా జడ్జి అమ్మన్న రాజా, సీనియర్ సివిల్ జడ్జి శైలజ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కోర్టు కార్యాలయంలో న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెగా లోక్ అదాలత్ లో సివిల్ క్రిమినల్ కేసులను రాజీమార్గాల ద్వారా పరిష్కరించేందుకు కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శివరామిరెడ్డి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శివ ప్రసాద్, న్యాయ వాదులు పాల్గొన్నారు.

## పిర్యాదుల పరిష్కారానికి ఎమ్మెల్యే ముందడుగు



**బాపట్ల నవంబర్ 21 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** బాపట్ల మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలోని సీవీఏపీ యూనిట్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు నిర్వహించారు. ప్రజలు నేరుగా తమ సమస్యలను వివరించగా, ఒక్కో పిర్యాదుపై ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులకు కాల్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు రోడ్లు కాల్వలు, తాగునీరు, రేషన్, వెల్ఫేర్ పథకాల సమస్యలు, వ్యక్తిగత వినతులు, లే అవుట్ మరియు ఇళ్ల సమస్యలు వంటి పలు అంశాలు విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రశ్నలకు ఎమ్మెల్యే నేరుగా స్పందించడం ప్రజల్లో నమ్మకాన్ని పెంచింది. ప్రతి సమస్యకూ సమయం లోపల పరిష్కారం రావాలి. అధికారుల బాధ్యత అనేది ప్రజల నమ్మకానికి నిలబెట్టేలా ఉండాలి అని ఎమ్మెల్యే స్పష్టంగా చెప్పారు. ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నియమితంగా కొనసాగిస్తామని తెలిపారు.


## పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణ కార్యక్రమం




**శిరివెళ్ల నవంబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్లమండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో గ్రీన్ అంబాసిడర్లుగా విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులకు ఎంపీడీవో సి.శివ మల్లేశ్వరప్ప శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షెడ్డు వద్ద వారికి తడి చెత్త పొడి చెత్త వర్మి కంపోస్టు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ఆయా గ్రామాల శానిటేషన్ వర్కర్లు 32 మంది హాజరైనట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి శ్రీనివాసుల శర్మ గ్రామీణ నీటి సరఫరా గ్రామపంచాయతీ సచివాలయ తదితర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సాంకేతిక లోపంతో నిలిచిన విశాఖ ఎక్స్ ప్రెస్

- పొందూరు ,జి సిగడాం మధ్య నిలిపోయిన రైలు
- గంటల తరబడి నిలిచిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులు
- మరమ్మత్తులు చేసిన విశాఖపట్నం టెక్నికల్ సిబ్బంది





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**భువనేశ్వర్ నుండి సికింద్రాబాద్ వెళ్తున్న విశాఖ ఎక్స్ ప్రెస్ శుక్రవారం నాడు పొందూరు ,జి సిగడాం మధ్య సాంకేతిక లోపంతో నిలిచిపోయింది. బ్రేకులు పట్టేయడంతో అప్రమత్తమైన ట్రైన్ డ్రైవర్ రైలు ను నిలుపుదల చేశారు. సుమారు నాలుగు గంటలకు పైగా నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో ఈ విషయం తెలియడంతో అప్రమత్తమైన వాల్తేరు డివిజన్ సిబ్బంది ఘటనా స్థలానికి టెక్నికల్ సిబ్బందిని పంపించారు. టెక్నికల్ సిబ్బంది రైలును పరిశీలించి మరమ్మత్తులు చేపట్టారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## గుత్తి మార్కెట్ యార్డ్ లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూర్ జయరాం



**గుత్తి నవంబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో మార్కెట్ యార్డులో శుక్రవారం మార్కెట్ ఛైర్మన్ జక్కలచెరువు ప్రతాప్ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గుమ్మనూర్ జయరాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు, మరియు అనంతపురం జెఎడి ఉమామహేశ్వరి అమ్మ వాళ్లు మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటాకు రూ. ఎనిమిది వేల నూటా పది రూపాయలు ధరతో పత్తి కొనుగోలు చేస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు వచ్చే వారం నుండి కొనుగోళ్లు ప్రారంభమవుతాయని అధికారులు మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్ తెలిపారు. అనంతపురం అసిస్టెంట్ డైరెక్టర్ మార్కెటింగ్ రాఘవేంద్ర కుమార్, అనంతపురం జెఎడి ఉమామహేశ్వరి అమ్మ, ఏడిఏ వెంకట్రాముడు, ఏవో ముస్తకమ్మద్, ఆర్టీవో శ్రీనివాసులు,తాసిల్దార్ పుణ్యవతి, పెద్దవడుగూరు ఏవో ముని కృష్ణ, పామిడి ఏవో విజయ్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్, ఆస్పత్రి కమిటీ సభ్యుడు చికెన్ శీన, టిడిపి యువ నాయకుడు రాజా, శ్రీపురం సర్పంచ్ రామలింగమయ్య, ఎంపీటీసీ జింకల రామాంజనేయులు, టిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

## పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం



**తాళ్లపూడి, నవంబర్21, హేలాపురి న్యూస్ ప్రతినిధి** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి డి. ఎస్. సి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామాలపై పచ్చదనం పరిశుభ్రత ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఎస్ వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని సూపర్ శానిటేషన్ లో భాగంగా గ్రామంలోఉన్న చెత్త కుప్పలను గుర్తించి వాటిని తొలగించడం జరిగినది అలాగే గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి డోర్ టు డోర్ తిరిగి మహిళలకు తడి చెత్త మరియు పొడి చెత్త ఎలా వేరుచేసి గ్రీన్ అంబాసిడర్స్ కి ఇవ్వాలో అవగాహన కల్పించామన్నారు అలాగే సంపద కేంద్రం దగ్గర గ్రీన్ అంబాసిడర్స్ కి, గ్రీన్ గార్డ్స్ కి విధుల్లో ఉన్నప్పుడు ఏమేమి ధరించి గార్బేజ్ కలెక్షన్ చేయాలో గ్రీన్ అంబాసిడర్స్ కి వివరించామన్నారు ఈ కార్యక్రమంలోఈఓపిఆర్డి వీరన్న , ఎం ఆర్ సి రవి ప్రకాష్ ,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు , గ్రీన్ అంబాసిడర్స్, గ్రీన్ గార్డ్స్, పాల్గొన్నారు

## ఉమామహేశ్వర ఆలయం వద్ద భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం

- సుమారు 7000 పైగా తరలివచ్చిన భక్తులు





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోగల గేదెలవానిపేట , మెట్టెక్కివలస జంక్షన్ వద్ద వెలసి ఉన్న శ్రీ ఉమామహేశ్వర ఆలయ ప్రాంగణంలో కార్తీక మాసం ముగింపు సందర్భంగా వైభవంగా పూజలు నిర్వహించారు. భక్తులు చివరి రోజు కావడంతో అధిక సంఖ్యలో తరలివచ్చి ఆలయ ప్రాంగణం చేరుకున్నారు. ఓం నమః శివాయ అనే శివ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. మార్గశిర అమావాస్య మరుసటి రోజు పోలి పాడ్యమి సందర్భంగా ప్రతి సంవత్సరం జరిగినట్లుగా ఈ సంవత్సరం కూడా శుక్రవారం నాడు ఆలయ అర్చకులు , మాల ధారణ గురుస్వామి అయినా బంకుపల్లి దుర్గా శ్రీనివాస్ శర్మ , తన తండ్రిగారైన బంకుపల్లి శ్రీరామ్ మూర్తి శర్మ, ఆధ్వర్యంలో సుమారుగా 6000 నుంచి 7000 వరకు భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

## మరో తుఫాన్.. తెలుగు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు



**విజయవాడ:(నవంబర్ 21, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఉపరితల ఆవర్తన ప్రభావంతో రేపు ఆగ్నేయ బంగాళాఖాతం లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ సోమవారం నాటికి దక్షిణ బంగాళాఖాతంలోని మధ్య ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశముందని వెల్లడించింది.ఆతదుపరి 48 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా ప్రయాణిస్తూ నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడేందుకు అవకాశం ఉందంది. ఈనెల 27-29 వరకు (గురు, శుక్ర, శని వారాల్లో) కోస్తా,రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది......వరికోతల నేపథ్యంలో రైతులు ముందుగానే వ్యవసాయ పనుల్లో తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. పండిన ధాన్యాన్ని జాగ్రత్త పరుచుకోవాలంది. ప్రజలు సమాచారం,అత్యవసర సహాయం కోసం ఏపీఎస్డీఎంఏ లోని కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112,1070, 18004250101 సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది. అటు ఇవాళ ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిలాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని తెలిపింది.అలాగే అటు తెలంగాణలో కూడా ఈ నెల 23 నుంచి 25 వరకు వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.ఇవాళ, రేపు పొడి వాతావరణం నెలకొంటుందని, రాబోయే 2 రోజుల్లో పలు చోట్ల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 -3 డిగ్రీలు తక్కువగా ఉంటాయని వెల్లడించింది.

# ఎమ్మెల్యే కూన రవి చొరవ తో సర్వే నెంబర్ 163 సమస్యకు మోక్షం

- గతంలో రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్న స్థానికులు
- గత వైసిపి ప్రభుత్వం చేయలేని పనిని చేసి చూపిన కూటమి సర్కార్
- నేటి నుండి సర్వే నెంబర్ 163 లో అందుబాటులో రిజిస్ట్రేషన్లు
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మీ ,టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో సర్వే నెంబర్ 163 కు సంబంధించి నేటి నుండి రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చునని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ ,టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు ,మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ,టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ తెలిపారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం నాడు విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సర్వే నెంబర్ 163 కు సంబంధించి రిజిస్ట్రేషన్లు చేసుకునే సమయంలో అది ప్రభుత్వం కు సంబంధించిన భూమిగా కనపడటం తో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయేవన్నారు. వాస్తవానికి ఆ భూమి ప్రభుత్వ హయంలో లేకపోయినప్పటికీ రిజిస్ట్రేషన్లు చేసుకునే సమయంలో ఆటంకం ఏర్పడేదని తెలిపారు. ఈ సమస్యను గత వైసిపి ప్రభుత్వం కూడా పరిష్కరించలేకపోయిందన్నారు. దీంతో యజమానులకు ఇబ్బందులు తప్పలేదన్నారు. దీంతో ఈ విషయాన్ని ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. ఈ విషయానికి ఆయన సాకులంగా స్పందించారని ,ఎమ్మెల్యే చొరవ తో ఈ సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించిందన్నారు. రెండు సంవత్సరాల నిరంతర కృషితో ఎమ్మెల్యే రవికుమార్ ఈ సమస్యకు పరిష్కారం కల్పించారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని చెప్పడానికి ఇది ఒక నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , కాలేపు శ్రీనివాస రావు , దండా రవి , దండా మురళీ ,కె శ్రీనివాస్ రావు ,ఆనెపు పాపారావు , పి రామకృష్ణ ,కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీసీ చర్చి లో స్టాండింగ్ కమిటీ ఎన్నికలు..









**కర్నూలు ప్రతినిధి నవంబర్ 21 ( ప్రజాజ్యోతి న్యూస్ )** కోల్స్ సెంటీనియల్ బాప్టిస్టు చర్చ్ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈఎన్నికలు పోలీసుల బందోబస్తు నడుమ జరిగాయి. రెండు ప్యానళ్ల మద్య జరిగిన ఈఎన్నికల్లో పావురం గుర్తు ప్యానల్ ఘన విజయం సాధించింది. మొత్తం 795 ఓట్లు ఉండగా 681 ఓట్లు పోల్ అయ్యాయి. గురువారం అర్ధరాత్రి చర్చ్ అధ్యక్షుడు అబ్రహం లింకన్ ఎన్నికల ఫలితాలు ప్రకటించి నూతన కమిటీ సభ్యులను అభినందించారు. అధ్యక్షుడుగా సోలమెన్,కార్యదర్శి గా అనిల్ నాథ్,ట్రెజరర్ గా చార్లెస్, ప్రాపర్టీ కమిటీ చైర్మన్ గా థామస్, సండె స్కూల్ సుపరింటెండెంట్ సీసీవైఎఫ్ డైరెక్టర్ గా స్వర్ణలత, సుచిత్ర, స్టాండింగ్ కమిటీ మెంబర్ కిరణ్ కుమార్ ఎన్నిక అయ్యారు.

# కంప్యూటర్ వ్యవస్థలు మానవ మేధస్సు, విద్యను సులభతరంగా అర్థం చేసుకోవడం








**కర్నూలు ప్రతినిధి నవంబర్ 21 ( ప్రజా జ్యోతి న్యూస్ )**కంప్యూటర్ వ్యవస్థలు మానవ మేధస్సును అనుకరించి, భాషను అర్థం చేసుకోవడం, డేటాను విశ్లేషించడం, నమూనాలను గుర్తించడం తో పాటు సమస్యలను పరిష్కరించేందుకు కృత్రిమ మేధస్సు ఎంతో ఉపయోగ పడుతుందని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని బి.తాండ్రపాడు సమీపంలోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐ పవర్ఐడ్ మల్టీ మీడియా టీచింగ్ 2 రోజుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేలూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మల్టీమీడియా విభాగ అధ్యక్షులు ఎం.రాజా హాజరయ్యారు. ఫిజిక్స్ అధ్యాపకుడు డాక్టర్ లింగ స్వామి, హెచ్ బి ఎస్ విభాగ అధ్యక్షుడు డాక్టర్ కెవిఎస్ గోపాలకృష్ణ, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాలానుగుణంగా మారుతున్న విద్య బోధన అంశాలను కాలానుగుణంగా మారుతున్న విద్య బోధన అంశాలను అధ్యాపకులు విద్యార్థులకు సులభంతరంగా అర్థమయ్యేందుకు ఏఐ సాంకేతికత ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. అటువంటి సాంకేతికత పరి జ్ఞానాన్ని తమ కళాశాల అధ్యాపక బృందానికి రోజులపాటు శిక్షణ ఇప్పించడం హర్షించదగ్గ విషయం అన్నారు. విద్యార్థి అనివార్య కారణాలవల్ల కళాశాలకు రాని రోజు సంబంధించిన పాఠ్యాంశాలు కోల్పోయే ప్రమాదం ఉందని.. అలాంటి వారి కోసం ప్రత్యేకంగా రూపొందించిన వీడియోలను అంతర్జాలం లో అందుబాటులో ఉంచినట్లయితే వాటిని సోదించి.. వాటిపై అవగాహన, సులభతరంగా అర్థం చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఏఐ సాంకేతికతతో కూడిన విద్యను అందిస్తున్న కళాశాలలో విద్యార్థుల చేరికలు పెంచేందుకు ఇదొక సదావకాశంగా ఉంటుందని వారు స్పష్టం చేశారు.

# పోలి పాడ్యమి సందర్భంగా కిటకిటలాడిన దేవాలయాలు







- ఉమా రామలింగేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు
- దీప దానాలు , స్వయంపాక దానాలు సమర్పించిన భక్తులు

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**కార్తీకమాసం ముగింపుతో పోలి పాడ్యమి సందర్భంగా పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయం కిటకిటలాడింది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆలయ ప్రాంగణం చేరుకున్నారు. భక్తులు తాకిడితో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికతతో వెల్లివిరిసింది. భక్తులు వేకువజామున నిద్రలేచి నదీ స్నానాలు ఆచరించి ,కొలనులో దీపాలు వదిలి ఆలయ ప్రాంగణం చేరుకున్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ఉమారామలింగేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి శేఖర్ శర్మ స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులు పోలి పాడ్యమి సందర్భంగా దీప దానాలు , సాలిగ్రామ దానాలు , స్వయం పాక దానాలు సమర్పించారు.

## ప్రజల వద్దకే ప్రభుత్వ వైద్యం





**శిరివెళ్ల నవంబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్లమండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల ప్రజల వద్దకే ప్రభుత్వ వైద్యం అందుబాటులో వస్తున్నదని ఆయా గ్రామాల ప్రజలు ఈ ఉచిత ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఆంజనేయులు పిలుపునిచ్చారు. అలాగే వీరారెడ్డి పల్లె గ్రామంలో గల పంచాయతీ ఆఫీస్ లో శుక్రవారం డాక్టర్ ఆంజనేయులు మరియు డాక్టర్ ముఖేష్ 104 సేవలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగులకు బీపీ షుగర్ జలుబు గుండె జబ్బుల పై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం చెన్నమ్మ, ఆశ వర్కర్లు ఆదిలక్ష్మి, కుమారి, హసీనా, మహాలక్ష్మి. పాల్గొన్నారు. యొక్క 104 సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు.

## వివేకా హత్య కేసు వివాదం మధ్య సీఐ శంకరయ్యకు షాక్ డిపార్ట్‌మెంట్ చర్యలు

**కర్నూలు రేంజ్ డీఐజీ ఆదేశాలతో సర్వీస్ నుంచి డిస్మిస్**



**నవంబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వివేకానంద రెడ్డి హత్య కేసు చుట్టూ మరోసారి వేడెక్కిన రాజకీయ వివాదం నడుమ, పులివెందుల మాజీ సీఐ జె. శంకరయ్యకు సేవా విరమణకు ముందు భారీ ఎదురుదెబ్బ తగిలింది. కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఇచ్చిన ఆదేశాల మేరకు, కర్నూలు జిల్లా వీఆర్‌లో ఉన్న సీఐ శంకరయ్యను పోలీస్ శాఖ నుంచి డిస్మిస్ చేస్తూ కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం రాత్రి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

**క్రమశిక్షణ చర్యల భాగంగా డిస్మిస్**

ఎస్పీ విక్రాంత్ పాటిల్ వెల్లడించిన మేరకు డీఐజీ ఆదేశాల ప్రకారం, క్రమశిక్షణా చర్యల నిమిత్తం సీఐ జె. శంకరయ్యను సర్వీస్ నుంచి తొలగించడంపై నిర్ణయం తీసుకున్నారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయి అని పేర్కొన్నారు.ఈ చర్య, గత కొన్ని రోజులుగా వేడెక్కుతున్న వివేకా హత్య కేసు చర్చల మధ్య మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబుకు నోటీసులు పంపిన ఘటన తర్వాతే హడావుడి ఇటీవలే శంకరయ్య సీఎం చంద్రబాబుకు లీగల్ నోటీసులు పంపిన విషయం పెద్ద వివాదానికి దారితీసింది.ఆ నోటీసుల్లో..అసెంబ్లీలో తనపై చేసిన వ్యాఖ్యలతో ప్రతిష్ట దెబ్బతిందని,రూ. 1.45 కోట్ల పరువు నష్టం పరిహారం చెల్లించ వలసిందిగా,బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.ఈ చర్యతో ఆయన పేరుమీద మళ్లీ రాజకీయ ఆరోపణలు వెల్లువెత్తాయి. సీబీఐ చార్జిషీట్‌లో శంకరయ్య పేరుపై ఆరోపణలు వివేకా హత్య అనంతరం సాక్ష్యాల తుడిచివేత, వాంగ్మూలాల మార్పు, ప్రభుత్వ ఒత్తిళ్లుఇవన్నీ సీబీఐ చార్జిషీట్‌లో ప్రస్తావించబడిన నేపథ్యంలో శంకరయ్య పాత్రపై ఇప్పటికే అనేక ప్రశ్నలు లేవనెత్తబడ్డాయి. రాజకీయ నాయకుల విమర్శల నేపథ్యం అసెంబ్లీలో ఎమ్మెల్యేలు కూడా తీవ్ర స్థాయిలో స్పందించారు. సీఐ శంకరయ్య చర్యల వెనుక “హంతకుల ఒత్తిడి, రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయంటూ” ఆరోపణలు వెలువడగా, “పోలీస్ వ్యవస్థ ప్రతిష్ఠ దెబ్బతిన్నందుకే అతనిపై డిస్మిస్ నిర్ణయం తీసుకోవడం సమంజసం” అని పలువురు నాయకులు స్పందించారు. పోలీసు శాఖ దృష్టిలో ం ‘సర్వీస్ విలువలకు విరుద్ధ ప్రవర్తన’ డిస్మిస్ ఉత్తర్వుల్లో శంకరయ్య ప్రవర్తన, డిపార్ట్‌మెంట్ నిబంధనల ఉల్లంఘనలు, క్రమశిక్షణకు భంగం కలిగించే అంశాలనే ప్రధానంగా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. వివేకా హత్య కేసుతో అనుబంధిత అన్ని వివాదాలు మరోసారి ఉధృతమైన సమయంలో, సీఐ జె. శంకరయ్యను సర్వీస్ నుంచి డిస్మిస్ చేయడం పెద్ద పరిణామంగా మారింది.ఈ నిర్ణయం రాజకీయ రంగంపై, కేసు దర్యాప్తు దిశపై, తదుపరి చర్యలపై సుదీర్ఘ ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కర్నూలు పోలీస్ డిపార్ట్‌మెంట్ తీసుకున్న ఈ చర్యతో మొత్తం వ్యవహారం కొత్త మలుపు తిరిగిందని చెప్పవచ్చు.

## ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి:

**ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్.**

**హెల్మెట్ ధరించకపోతే జరిమానా తప్పదు.**





**కర్నూలు ప్రతినిధి నవంబరు 21 ( ప్రజాజ్యోతి న్యూస్ )** జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులకు రోజా పువ్వు ఇచ్చి అభినందించిన, కర్నూలు ట్రాఫిక్ సిఐ.ప్రమాదాలు నివారించేందుకే ఈ కార్యక్రమం.జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ గారి సూచనల మేరకు కర్నూలు పట్టణంలో ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ తెలిపారు. శుక్రవారం ఉదయం రాజ్ విహార్, సి. క్యాంపు పలు చోట్ల వాహనాల తనిఖీలు నిర్వహించారు.రికార్డులు లేని వాటికి జరిమానాలు విధించారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సీఐ సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వ్యక్తులను ఆపి, అరగంటపాటు సమయం ఇచ్చి హెల్మెట్ లు తెచ్చుకున్న తర్వాతే రోజా పూవ్వు ఇచ్చి పంపించారు. హెల్మెట్ ధరించని 50 మంది లో ఒక్కొక్కరి పై రూ. 1035 జరిమనాలు విధించారు.అతి వేగం,తలకు హెల్మెట్ ధరించకపోవడం వలననే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ గారు తెలిపారు



# నయనతారకు మాత్రమే ఎలా సాధ్యం!

హీరోయిన్ గా కెరీర్ మొదలుపెట్టి 22 సంవత్సరాల తర్వాత కూడా చేతి నిండా సినిమాలు అది కూడా కథానాయికగానే అంటే ఆశ్చర్యం కాదు షాక్ కలిగించే విషయం. నయనతార ఎందుకు లేడీ సూపర్ స్టార్ అయ్యిందో అర్థం చేసుకోవాలంటే తన డిమాండ్ చూస్తే సరి. ప్రస్తుతం తన నుంచి రాబోతున్నవి ఒకటి రెండు కాదు ఏకంగా తొమ్మిది చిత్రాలున్నాయి. ఇంకా కొత్తవి సైన్ చేయడానికి కాల్ షీట్లు లేక వెయిటింగ్ లో పెట్టింది. ఇటీవలే బాలకృష్ణ, దర్శకుడు గోపిచంద్ మలినేని కాంబోలో తెరకెక్కబోయే పీరియాడిక్ యాక్షన్ గ్రాండియర్ లో తననే తీసుకున్న సంగతి తెలిసిందే. నాలుగోసారి బాలయ్యతో జట్టు కట్టడం పట్ల ఫ్యాన్స్ హ్యాపీగా ఉన్నారు. చిరంజీవితో చేసిన మన శంకరవరప్రసాద్ గారు జనవరి సంక్రాంతికి విడుదల కానుంది. యష్ టాక్సిక్ ఇప్పటికే సగ భాగం షూటింగ్ పూర్తి చేసుకుని మార్చి రిలీజ్ కు సిద్ధమవుతోంది. వంద కోట్ల బడ్జెట్ తో సుందర్ సి తీస్తున్న మూకుతి అమ్మన్ 2 (అమ్మోరు తల్లి సీక్వెల్) ని కేవలం తన పేరు మీదే బిజినెస్ చేస్తున్నారు. సగం ఓటిటి హక్కుల ద్వారానే రికవర్ అయిపోతుందట. ఇవి కాకుండా డియర్ స్టూడెంట్స్ – పాట్రియాట్ అనే మలయాళం మూవీస్ తో పాటు మన్నన్ గట్టి సిన్స్ 1960, హాయ్, రక్కయి అనే తమిళ సినిమాలు నిర్మాణ దశలో ఉన్నాయ్. ఇవన్నీ 2026లోనే థియేటర్ ప్రేక్షకులను పలకరిస్తాయి. ఒకపక్క శ్రీలీల, రష్మిక మందన్న లాంటి యంగ్ హీరోయిన్స్ దూసుకుపోతున్న టైంలోనూ నయనతార ఇంత డిమాండ్ లో ఉండటం విశేషం.

# మహాలక్ష్మిగా అలరిస్తా..

రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన సినిమా 'ఆంధ్ర కింగ్ తాలూకా'. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న దీనికి మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. ఉపేంద్ర ఆన్–స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 27న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే మీడియాతో ముచ్చటించింది. 'కాంత' సినిమాలోని నా పర్ఫార్మెన్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా అనిపించింది. ప్రేక్షకులు నటిగా నాలో ఉన్న పొటెన్షియల్ చూశారు. చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చారు. ఇది ఆరంభం మాత్రమే. ఇందులో నేను మహాలక్ష్మి క్యారెక్టర్‌లో కనిపిస్తాను. తను కాలేజ్ గోయింగ్ గర్ల్. హీరో సాగర్‌తో ప్రేమలో ఉంటుంది. కథలో నా క్యారెక్టర్ చాలా ఇంపార్టెంట్. ఈ క్యారెక్టర్ ఆడియన్స్ గుర్తుపెట్టుకునేలా ఉంటుంది. అభిమానం అనేది డివైన్ ఎమోషన్. నేను నార్త్ నుంచి సౌత్‌కి వచ్చినప్పుడు ఇక్కడ అభిమానుల అభిమానం చూసిన తర్వాత ఒక స్టార్‌ని ఎంత గొప్పగా ఆరాధిస్తారో, ప్రేమిస్తారో ప్రత్యక్షంగా చూశాను. అది నిజంగా చాలా గొప్ప ఎమోషన్. ఎలాంటి రిలేషన్ లేకుండా, పరిచయం లేకుండా ఒక వ్యక్తిని అంతలా ఎలా అభిమానిస్తారు అనిపించేది. దర్శకుడు ఈ కథ చెప్పిన తర్వాత ఆ ప్రశ్నకు సమాధానం దొరికింది. ఉపేంద్రతో ఒక కాంబినేషన్ సీన్ ఉంది. ఇందులో ప్రేమ కథ చాలా స్వచ్ఛంగా ఉండబోతుంది. 'నువ్వుంటే చాలు, చిన్ని గుండెలో' పాటలు.. ప్రేమలో ఉన్న గొప్ప ఎమోషన్‌ని చూపించాయి. రామ్‌తో నటించడం అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్.





# మీరు చీకట్లోనే బతకండి

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శిల్పాశెట్టి భర్త రాజ్ కుంద్రా దంపతులపై రూ. 60 కోట్ల మోసం కేసు నమోదైన విషయం తెలిసిందే. దీపక్ కోఠారీ అనే వ్యాపారవేత్త ఫిర్యాదు మేరకు జూహు పోలీస్ స్టేషన్‌లో వారిపై కేసు రిజిస్టర్ చేశారు. ఈనేపథ్యంలో.. శిల్పాశెట్టి సోషల్ మీడియాకు కాస్త దూరంగా ఉంటూ.. అధ్యాత్మి పాదయాత్రలో పాల్గొంది. దీంతో శిల్పాశెట్టిపై ఎన్నో విమర్శలు వచ్చాయి. 'కేసులు ఉన్నోళ్లు ఇప్పుడు పాదయాత్రలు చేసి ఇమేజ్ క్లీన్ చేసుకుంటున్నారా?' అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే ఈ దంపతులను ఏకీపారేస్తున్నారు. గత కొద్ది కాలంగా ఈ సంఘటనపై పలు వార్తలు వస్తుండటంతో.. నెటిజన్లు విమర్శలు చేయడం మొదలెట్టారు. ఈక్రమంలో.. తాజాగా, ఈ విషయంపై శిల్పాశెట్టి భర్త రాజ్ కుంద్రా స్పందించి స్ట్రాంగ్‌గా ఇచ్చిపడేశారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా ఓ పోస్ట్ పెట్టారు. "చీకట్లోనే బతకాలనుకునేవాళ్లు ఎప్పటికీ ఆరోపణలు చేస్తూనే ఉంటారు. ట్రోల్ చేస్తూ జీవితం గడపాలనుకునేవాళ్లు ఒకరోజు తెలుసుకుంటారు. ఆరోపణలు అంటే సత్యం కాదు. సనాతన ధర్మానికి నిలబడటం మీకు ఇబ్బంది కలిగిస్తే సమస్య మీలోనే ఉంది. చట్టం తన పని చేస్తుంది. స్క్రీన్‌షాట్‌లు తీసుకుని పోస్ట్‌లు పెట్టుకుంటూ జీవితం గడపండి" అని రాసుకొచ్చాడు. దీంతో ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. తప్పులు చేయడం ఎందుకు.. మాటలు పడటం ఎందుకు మళ్లీ జనాలను తిట్టడం ఎందుకని అంటున్నారు. అలాగే చేసే తప్పులన్నీ చేస్తూ సమర్థించుకోవడం ఒకటని మండిపడుతున్నారు.


# ఆ రోజే రెబల్ సాంగ్ రిలీజ్..

డార్లింగ్ ప్రభాస్ వరుస సినిమాలు చేస్తున్నాడు. హను రాఘవపూడితో 'ఫౌజీ', సందీప్‌రెడ్డి వంగాతో 'స్పిరిట్', నాగ్ అశ్విన్‌తో 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్, ప్రశాంత్ నీల్‌తో 'సలార్ 2', మారుతితో 'ది రాజాసాబ్' సినిమాలు చేసుకుంటూ పోతున్నాడు. వీటిలో ది రాజాసాబ్ ఈ ఏడాది డిసెంబర్‌లో రిలీజవుతుందని మొదట్లో ప్రకటించారు. కానీ, పలు కారణాల రీత్యా దాన్ని వాయిదా వేశారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 9న విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ది రాజాసాబ్ నుంచి ఇప్పటివరకు టీజర్, ట్రైలర్ మాత్రమే చూశారు. ఇప్పుడు ఫస్ట్ సాంగ్ రాబోతుందని అప్‌డేట్ వదిలారు. నవంబర్ 23న రెబల్ సాంగ్ రిలీజ్ కానుందని సోషల్ మీడియాలో వెల్లడించారు

**విజిల్ కొట్టించేలా..**

ఈ పాట మీతో విజిల్ కొట్టించేలా ఉంటుందంటూ ప్రభాస్ పోస్టర్ కూడా షేర్ చేశారు. అందులో ప్రభాస్ ఫుల్ ఎనర్జీతో అదిరిపోయే స్టెప్పులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. దీంతో ఈ పాట కోసం అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ది రాజా సాబ్ మూవీ విషయానికి వస్తే ఇందులో నిధి అగర్వాల్, మాళవికా మోహన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నాడు.





# క్లైమాక్స్ చూసి షాక్ అవుతారు

అఖిల్ రాజ్, తేజస్విని జంటగా నటించిన సినిమా 'రాజు వెడ్స్ రాంబాయి'. ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మించారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని నేడు (శుక్రవారం) వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ నిర్వహించిన ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, 'హీరో అఖిల్ బాగా నటించాడు, తేజస్వినీ మన పొరుగు అమ్మాయి అనేంత సహజంగా ఉంది. డైరెక్టర్ సాయిలును చూసినప్పుడు అతనిలో నిజాయితీ కనిపించింది. ఈ మూవీ ట్రైలర్ చూస్తుంటే ప్రతి షాట్ కొత్తగా అనిపించింది. నేను చాలా దారుణాలు విన్నాను. కానీ వీళ్లు వచ్చి సినిమా క్లైమాక్స్ గురించి చెప్పినప్పుడు షాక్ అయ్యాను. నాలాగే ప్రేక్షకులూ షాక్ అవుతారు' అని తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com